జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

ఆదిలాబాద్, హైదరాబాద్ | శుక్రవారం 04 జూలై 2025 | సంపుటి: 18 | సంచిక: 118 | పేజీలు: 12 | వెల: రూ.5 | RNI No : TELTEL/2008/24799

విశ్వావసు నామ సంవత్సరం , ఆషాడ మాసము , ఉత్తరాయణము , గ్రీష్మ రుతువు , సూర్యోదయం : 05:56 AM , సూర్యాస్తమయం : 06:51 PM. దిన ఆనందాది యోగము : ముసల యోగము, ఫలితము: దుఃఖదాయకమైనది.

Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD, WARANGAL http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

## సూక్ష్మ, చిన్న వ్యాపారులకు రుణాలు మరింత సులువు

### ముందస్తు చెల్లింపు జరిమానాలకు ఆర్‌బిఐ బ్రేక్

ముంబై,జులై 3(ప్రజాజ్యోతి): రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సూక్ష్మ, చిన్న వ్యాపారులకు రుణాలు

మిగతా1 2లో..

## ఫార్ములా కేసులో ఎసిబి విచారణ

### హాజరైన అరవింద్ కుమార్

హైదరాబాద్,జూలై3(ప్రజాజ్యోతి): ఫార్ములా ఈ కార్ రేస్ కేసులో ఏ2గా ఉన్న ఐఏఎస్ అధికారి అరవింద్ కుమార్ గురువారం ఏసీబీ ఎదుట

మిగతా 2లో..



## ప్రధాని మోడీకి ఘనా అత్యున్నత పురస్కారం

- రాబోయే ఐదేళ్లలో భారత్-ఘనాల మధ్య రెట్టింపు వాణిజ్యం
- ఘనంగా స్వాగతించిన ఘనా అధ్యక్షుడు
- భారతదేశంలో 2,500 కంటే ఎక్కువ రాజకీయ పార్టీలు
- ఆశ్చర్యపోయిన పార్లమెంట్ సభ్యులు

న్యూఢిల్లీ,జులై 3(ప్రజాజ్యోతి): భరాత ప్రధానికి ఘనమైన స్వాగతం, సత్కారం లభించాయి. ఘనా అత్యున్నత పురస్కారం కూడా ప్రదానం చేసింది. రాబోయే ఐదేళ్లలో భారత్- ఘనా దేశాలు వాణిజ్యాన్ని రెట్టింపు చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నాయని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. ఘనాకు భారతదేశం కేవలం భాగస్వామి మాత్రమే కాదని.. ఇరుదేశాలు కలిసి జోడీగా అభివృద్ధి పథంలో ముందుకు సాగుతున్నాయని తెలిపారు. భారత కంపెనీలు ఘనాలో దాదాపు 900 ప్రాజెక్టులలో రెండు

మిగతా 12 లో..

## అసంతృప్త ఎమ్మెల్యేలతో ఖర్గే భేటీ

### మంత్రి పదవులు రానందుకు చింతవద్దని హితవు



హైదరాబాద్,జూలై3(ప్రజాజ్యోతి): రేవంత్ రెడ్డి కేబినెట్‌లో చోటు దక్కని అసంతృప్త ఎమ్మెల్యేలను ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే బుజ్జగించే పనిలో నిమగ్నమయ్యారు. గురువారం రాత్రి తాజ్ కృష్ణా హోటల్‌లో ఖర్గేను ఎమ్మెల్యేలు ప్రేమసాగర్ రావు, మల్‌రెడ్డి రంగారెడ్డి, బాలు నాయక్ తదితరులు విడివిడిగా కలిశారు. ఈ సందర్భంగా తాము మంత్రి పదవులపై ఆశలు పెట్టుకున్నామని పార్టీ అధినేత ఖర్గేకు వివరించారు. ఈ సందర్భంగా వారితో కీలక వ్యాఖ్యలు చేసినట్లు

మిగతా 2 లో..

## పెట్టుబడుల ఆకర్షణలో ముందున్న తెలంగాణ

- అభివృద్ధికి కేంద్రంగా హైదరాబాద్ నగరం
- దేశానికి ఫ్యూచర్ సిటీని అందించబోతున్నాం
- ప్రపంచ నగరాలతోనే తమ పోటీ ఉంటుంది
- డిసెంబర్ 9న విజన్ డాక్యుమెంట్ ఆవిష్కరణ
- తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి
- మలబార్ గోల్డ్ తయారీ యూనిట్ ప్రారంభం



రంగారెడ్డి,జులై 3(ప్రజాజ్యోతి): హైదరాబాద్‌ను ప్రపంచ పెట్టుబడుల కేంద్రంగా తీర్చిదిద్దేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రయత్నిస్తోందని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. గురువారం మహేశ్వరంలో మలబార్ జెమ్స్ అండ్ జ్యువెలరీ తయారీ యూనిట్‌ను ఆయన ప్రారంభించారు. అనంతరం సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. మహేశ్వరంలో మలబార్ తయారీ యూనిట్ ఏర్పాటు చేయడం సంతోషంగా ఉందన్నారు.డిసెంబర్ 9వ తేదీన తెలంగాణ రైజింగ్-2047 విజన్ డాక్యుమెంట్‌ను ఆవిష్కరించ బోతున్నట్లు ఈ సందర్భంగా ముఖ్యమంత్రి ప్రకటించారు. రాబోయే వందేళ్ల అవసరాలను దృష్టిలో ఉంచుకుని ఈ విజన్ డాక్యుమెంట్‌ను రూపొందిస్తున్నామన్నారు. మహేశ్వరంలో ఫోర్త్ సిటీ భారత్ ఫ్యూచర్ సిటీని నిర్మించబోతున్నామని పేర్కొన్నారు. ప్రభుత్వాలు మారినా మన పారిశ్రామిక పాలసీలు మార్చలేదని గుర్తు చేశారు. పెట్టుబడులకు మెరుగైన అవకాశాలు కల్పిస్తూ ముందుకు

మిగతా 2 లో..

## గ్రూప్-1లో అవకతవకలపై పిటిషన్లు

### ఎలాంటి అవకతవకలు లేవన్న టీజీపీఎస్సీ విచారణ నేటికి వాయిదా వేసిన హైకోర్టు

హైదరాబాద్,జులై 3(ప్రజాజ్యోతి): తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ గ్రూప్-1 పిటిషన్లపై విచారణను హైకోర్టు శుక్రవారానికి వాయిదా వేసింది. తెలుగు మీడియం అభ్యర్థులకు సరైన మార్కులు వేయలేదని పలువురు దాఖలు చేసిన పిటిషన్‌పై ఉన్నత న్యాయస్థానం విచారణ జరిపింది. ఈ సందర్భంగా టీజీపీఎస్సీ తరపున సీనియర్ న్యాయవాది ఎస్.నిరంజన్‌రెడ్డి వాదనలు వినిపించారు. పరీక్ష రాసిన అభ్యర్థుల సంఖ్య విషయంలో ఎలాంటి తేడా లేదన్నారు. నామినల్ రోల్స్, అభ్యర్థుల

మిగతా 12 లో..

## నేను ముందునుంచీ ప్రజల మనిషినే

- సమస్యల పరిష్కారంకోసం నాదగ్గరకు వస్తారు
- నాబిడ్డ రాజజకీయం గురించి ఆమె అభీష్టానికే వదిలేశాం
- పేదలు, బిసిల పక్షాన నిలబడి కొట్లాడుతున్నా
- కాంగ్రెస్ పదికాలాలపాటు నిలబడాలన్నదే కోరిక
- మీనాక్షి ముందుకు కొండా దంపతులు

హైదరాబాద్,జూలై3(ప్రజాజ్యోతి): తాను వెనుకబడిన వర్గాల ప్రతినిధినని కాంగ్రెస్ నేత కొండా మురళి అన్నారు. నేను పేదల మనిషిని, అందుకే ప్రజలు సమస్యల కోసం నాదగ్గరకు వస్తారని అన్నారు. తన సతీమణి, మంత్రి

మిగతా 12 లో..



## వృధా గోదావరి జలాల వినియోగమే లక్ష్యం

- తెలంగాణలో ప్రాజెక్టులను ఎన్నడూ వ్యతిరేకించలేదు
- దేవాదులతో ఎత్తిపోతలకు నేనే శ్రీకారం చుట్టా
- 200 టిఎంసిల వృధా జలాలో బనకచర్లకు ప్లాన్
- వృధా జలాలను వాడుకుంటే తెలుగు రాష్ట్రాలకు మేలు
- జగన్ కుత్సిత రాజకీయాలతో కలుషితం చేస్తున్నారు
- సింగయ్య మృతిలో కనీస మానవత్వం ప్రకటించని నేత
- మామిడి రైతులకు అన్ని విధాలుగా అండగా ఉంటాం
- ఆహారపు అలవాట్లకు అనుగుణంగా పంటల విధానం
- కుప్పంలో మీడియా సమావేశంలో చంద్రబాబు



కుప్పం,జూలై3(ప్రజాజ్యోతి): తెలంగాణలో గోదావరి ప్రాజెక్టులకు తాను ఎప్పుడూ వ్యతిరేకం కాదని సిఎం చంద్రబాబు నాయుడు అన్నారు. తాను ఉమ్మడి ఎపి సిఎంగా ఉ ండగానే దేవాదుల ఎత్తిపోతలను ప్రారంభించానని గుర్తు చేశారు. గోదావరిలో ఏటా 2వేల క్యూసెక్కులకు పైగానే వృధ్ధాగా సముద్రంలో కలుస్తోంది. వీటిని ఎవరు వాడుకున్నా మంచిదేనని, అందుకే వృదానీటి ద్వారా బనకచర్లకు పూనుకున్నా మని అన్నారు. ఇందులో ఎవరు కూడా విమర్శలకు పోవాల్సిన అవసరం లేదన్నారు. కుప్పం పర్యటనలో ఉన్న బాబు గురువారం మీడియాతో మాట్లాడారు. బనకచర్ల ప్రాజెక్ట్‌తో ఎవరికీ నష్టం లేదని స్పష్టం చేశారు. సముద్రంలోకి పోయే నీటిని వాడుకుంటే

మిగతా 2 లో..

## అనారోగ్యంతో బాధపడుతున్న కెసిఆర్

### చికిత్స కోసం యశోదాలో చేరిక

హైదరాబాద్,జులై 3(ప్రజాజ్యోతి): బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ అనారోగ్యంతో బాధపడుతున్నారు. దీంతో గురువారం ఆయన సోమాజిగూడలోని యశోదా ఆసుపత్రిలో చేరారు. ఈ సందర్భంగా కేసీఆర్‌కు డాక్టర్లు వైద్య పరీక్షలు నిర్వహించారు. గత కొద్ది రోజులుగా కెసిఆర్

మిగతా 12 లో..

## అంగన్‌వాడీ హెల్పర్లకు శుభవార్త

### టీచర్ ప్రమోషన్ల గిరిష్ట వయోపరిమితి పెంపు

హైదరాబాద్,జులై 3(ప్రజాజ్యోతి): అంగన్వాడీ హెల్పర్లకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం శుభవార్త చెప్పింది. అంగన్వాడి టీచర్లుగా ప్రమోషన్ పొందే హెల్పర్ల గరిష్ట వయోపరిమితిని పెంచుతూ కీలక నిర్ణయం తీసుకుంది. తాజా నిర్ణయం వల్ల 45 ఏళ్లు దాటిన

మిగతా 12 లో..

## బీసీ రిజర్వేషన్ల కోసం ఢిల్లీకి అఖిలపక్షం

- ప్రధాని మోడీతో అఖిలపక్షం కోసం బీజేపీ రావాలి
- రిజర్వేషన్ల కోసం కాంగ్రెస్ బీసీ నేతలు ఒత్తిడి తేవాలి
- 17న రైల్ రోకోకు అన్ని పార్టీలు ముందుకు రావాలి
- మీడియా సమావేశంలో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత డిమాండ్



హైదరాబాద్,జూలై3(ప్రజాజ్యోతి): బీసీ రిజర్వేషన్ల సాధన కోసం ఢిల్లీకి అఖిలపక్షంను తీసుకుని వెళ్లాలని బిఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత మరోమారు డిమాండ్ చేశారు. దీనిపై తేల్చకుండా స్థానిక ఎన్నికలను నిర్వహించ రాదని అన్నారు. బీసీ రిజర్వేషన్లు లేకుండా స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించకూడదని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత అన్నారు. ప్రధాని వద్దకు అఖిలపక్షాన్ని తీసుకెళ్తానన్న సీఎం ఇంకా తీసుకెళ్లలేదని విమర్శించారు. జూలై 8 లోపు రాష్ట్ర ప్రభుత్వం అఖిలపక్షాన్ని ఢిల్లీకి తీసుకెళ్లాలని డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా ఆమె మీడియాతో మాట్లాడుతూ.. బిసి రిజర్వేషన్లు లేకుండా స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించడానికి వీలు లేదని విమర్శించారు. రైల్ రోకోకు

మిగతా 12 లో..



## బాలి సమీపంలో సముద్రంలో ఫెర్రీ మునక

### 43 మంది గల్లంతయినట్లు వెల్లడి

న్యూఢిల్లీ,జూలై3(ప్రజాజ్యోతి): ఇండోనేసియాలోని బాలి సమీపంలో ఫెర్రీ సముద్రంలో మునిగిపోయింది. ఈ ఘటనలో ఇద్దరు మతి చెందగా.. 43 మంది గల్లంతయ్యారు. 20 మందిని సహాయక సిబ్బంది రక్షించారు. ప్రమాద సమయంలో అందులో 65 మంది ఉ న్నట్లు గుర్తించారు. 22 వాహనాలు, 14 ట్రక్కులను అది మోసుకెళ్తున్నట్లు తెలిసింది. తూర్పు జావాలోని కెటాపాంగ్ పోర్టు నుంచి బయలుదేరిన అరగంటకే ఈ ప్రమాదం జరిగింది. 50 కిలోమీటర్ల దూరంలోని గిలిమనుక్ పోర్టుకు వెళ్తుండగా ఈ ఘటన చోటు చేసుకుంది. గల్లంతైన వారి ఆచూకీ కోసం సహాయక సిబ్బంది గాలిస్తున్నారు. పూర్తి సమాచారం తెలియాల్సి ఉంది.

# సంపాదకీయం

## పరిశ్రమల్లో ఎమర్జెన్సీ సేఫ్టీ ఆడిట్ జరగాలి

పారిశ్రామిక వాడల్లో ప్రమాదాలు కలవరపెడుతున్నాయి. ఇది ఒక్క పాశమైలారం గురించే కాదు... దేశమంతా ఇదే దుస్థితి నెలకొంది. ప్రధానంగా ప్రమాదం జరిగినప్పుడు హడావిడి చేస్తున్న ప్రభుత్వం, అధికారులు వ్యవహారం సద్దుమణిగాక పట్టించుకోవడం లేదు. ఎందుకంటే ప్రమాదాల్లో ఎంతమంది మరణించారో కూడా లెక్కలు తెలియడం లేదు. సరికదా తెలుసుకునే ప్రయత్నాలు చేయడం లేదు. ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్, అధునాతన సాంకేతిక పరిజ్ఞానం గురించి నిత్యం వల్లెవేసే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఇప్పటికైనా భారీ పరిశ్రమలన్నింటిలో రెగ్యులర్‌గా సేఫ్టీ ఆడిట్ చేయించాలి. పని పరిస్థితులను మెరుగుపరచాలి. పారిశ్రామిక ప్రమాదాలు తరచూ జరిగే పారిశ్రామిక వాడలు ఉన్న ప్రాంతాల్లో వంద పడకల బర్న్ వార్డులతో కూడిన ఆసుపత్రులు నిర్మించాలి. ప్రతి నెలా అన్ని పరిశ్రమల్లోనూ తనిఖీలు నిర్వహించి, భద్రతా ప్రమాణాలు పాటించేలా చర్యలు చేపట్టాలి. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వీటిని అనుసరించేలా ఒత్తిడి తేవాలి. ఇప్పటికే పాశమైలారంనకు సంబంధించి అనేకమంది బాధితులు ఆస్పత్రి ముందు వచ్చి రోదిస్తున్నా..స్పందించడం లేదు. మావారు ఏమయ్యారన్న ప్రశ్నలకు సమాశానం రావడం లేదు. ప్రమాదం జరిగిన సోమవారం నాడు పరిశ్రమలోకి ఎంతమంది వెళ్లారనడానికి సరైన లెక్కలు లేవు. దీనికి కూడా కారణం ఉంది. మనుషులతో పాటు, రికార్డులు కూడా బుగ్గికావడమే ఇందుకు నిదర్శనం. తెలంగాణ చరిత్రలోనే అతి పెద్ద పారిశ్రామిక ప్రమాదంగా సంగారెడ్డి జిల్లా పాశమైలారం పారిశ్రామిక వాడలోని సిగాచీ ఇండస్ట్రీస్ లిమిటెడ్ దుర్ఘటన నిలిచిపోయింది. ఇప్పటికి 40 మంది కార్మికులు మరణించగా, మరో 37 మంది తీవ్రంగా గాయపడినట్టు గుర్తించారు. ఆ సమయంలో విధుల్లో ఉన్న 147 మందిలో మిగిలిన వారి కోసం రెండు రోజులుగా గాలింపు కొనసాగుతూనే ఉంది. కొందరి గుర్తింపు భారంగా మారింది. డిఎన్ఎ టెస్టులు కూడా కష్టంగానే మారాయి. బూడిదకుప్పల నుంచి డిఎన్ఎ టెస్టు చేయడం సాధ్యం కావడం లేదని సమాచారం. ఇకపోతే ఉద్యోగానికి వెళ్లిన వారెంతమంది అన్నది ప్రాథమికంగా తేల్చాలి. అప్పుడే ఎంతమంది చనిపోయారన్నది తెలుస్తుంది. ఎందుకంటే నవ్వుతూ ఉద్యోగానికి వెళ్లిన కార్మికులు బూడిద కుప్పలుగా మారారు. డిఎన్ఎ ఆధారంగా వారి అవశేషాలను గుర్తించాల్సిన దుస్థితి కనిపిస్తోంది. ఎందుకంటే తమవారు ఏరీ అని అడిగే వారి కుటుంబాలకు సమాధానం చెప్పుకోలేని దుస్థితిలో ప్రభుత్వం, అధికారులు, సంస్థ ప్రతినిధులు ఉన్నారు. కార్మికుల భద్రతను గాలికి వదిలేసిన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిర్వాకమే హైదరాబాద్ శివారు ఔషధ పరిశ్రమలో చోటు చేసుకున్న భారీ విస్ఫోటనంగా చెప్పుకోవాలి. హైదరాబాద్ శివారులోని పరిశ్రమల్లోనే గత రెండు మూడు నెలల్లో నాలుగైదు ప్రమాదాలు జరిగాయి. ఆంధ్రప్రదేశ్ కూడా అందుకు మినహాయింపు ఏమీ కాదు. విశాఖలో 2020 నాటి ఎల్‌జి పాలిమర్స్ ప్రమాదం 12 మంది కార్మికులను బలిగొంటే, చుట్టుపక్కల ప్రాంతాలన్నింటినీ విషతుల్యంగా మార్చి, వందలమందిని ఆసుపత్రుల పాలు చేసింది. ఆ తరువాత అచ్యుతాపురం సెజ్‌లో 2022 జూన్, ఆగస్టులో 500 మందికిపైగా మహిళలు తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. ఆ ప్రమాదంపై నివేదిక అమలు మాట అటుంచి వెలుగుచూసిన పాపానే పోలేదు. గత ఏడాది అచ్యుతాపురం సెజ్ ఎసెన్షియా ఫార్మాలోనే 17 మంది మరణించగా, 38 మంది గాయపడ్డారు. ఈ ఏడాది ఆరు నెలల్లోనే అనకాపల్లి జిల్లాలో జరిగిన 11 ప్రమాదాల్లో ఐదుగురు మరణించగా, ఎనిమిదిమంది తీవ్ర గాయాలతో మంచంపట్టారు. పరవాడ ఫార్మాసిటీలో గత ఏడాది విషవాయువుల లీకేజిసహా పలు ప్రమాదాల్లో 10 మంది మరణించగా, 40 మంది తీవ్రంగా గాయపడ్డారు. ప్రాణాలకు తెగించి ప్రాణాంతక పరిశ్రమల్లో పనిచేస్తున్న కార్మికుల పక్షాన నిలవకుండా, లాభం కోసం భద్రతను గాలికొదిలేసి ప్రాణాలను బలిగొంటున్న పరిశ్రమల అధిపతుల పక్షాన కేంద్ర, రాష్ట్ర పాలకులు నిలవడం మరింత విషాదం. దేశవ్యాప్తంగా పారిశ్రామిక ప్రమాదాల్లో రోజూ కనీసం ముగ్గురు కార్మికులు మరణిస్తున్నారు. తనిఖీలను తగ్గించి, స్వీయ ధ్రువీకరణలను అనుమతించడం ద్వారా భద్రతాపరమైన నియంత్రణలను బలహీనపరచడమే భారీ ప్రమాదాలకు కారణమన్న అంతర్జాతీయ కార్మిక సంస్థ హెచ్చరికలను ఇప్పటికైనా గుర్తించి, కఠిన చర్యలకు ఉపక్రమించాలి. యాజమాన్యాలు అత్యాశతో రసాయన, ఔషధ పరిశ్రమలుసహా వివిధ పరిశ్రమల్లో అత్యంత కీలకమైన స్థానాల్లో అతి తక్కువ వేతనాలకు పనిచేసే తగిన నైపుణ్యం, విద్యార్హత లేని వారిని, ఇతర రాష్ట్రాల వారిని కాంట్రాక్ట్, డైలీవేజ్ ప్రాతిపదికన నియమిస్తున్నాయి. కాలం చెల్లిన రియాక్టర్లు, యంత్రాలను వినియోగించడం తోపాటు వాటికి దగ్గరగా వెల్డింగ్, షోల్డరింగ్ చేయడం, యంత్రాలు, వాల్వులపై పర్యవేక్షణ లేకపోవడం, సిబ్బందికి భద్రతాపరమైన పరికరాలు, తగిన శిక్షణ ఇవ్వకపోవడం, భద్రతా తనిఖీలు జరగకపోవడం పలు రసాయనాలను దగ్గరగా నిల్వచేయడం తదితర కారణాల వల్ల తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయని పలు నివేదికలు ఘోషిస్తు న్నాయి. కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడ్‌లుగా మార్చేసి, తమకు జరిగిన అన్యాయాన్ని,యాజమాన్యా ల దుర్మార్గాన్ని ప్రశ్నించలేని స్థితికి కార్మికులను నెట్టేసిన తీరు పాలకుల నిరంకుశ విధానాలకు నిదర్శనం గా చూడాలి. కార్పొరేట్లకు కొమ్ముకాయడం మాని, సేఫ్టీ వర్క్ లాంటి కార్మిక అనుకూల నినాదాలను తీసుకోవడం తక్షణ అవసరం. కార్మికుల సంక్షేమం ద్వారానే సంస్థలు బలపడాలి తప్ప, కార్మికులను పొట్టన పెట్టుకుని ముందుకు సాగాలన్న విధానాలకు పాతరేయాలి. ముందుగా తెలంగాణ, ఎపిల్లో ఉన్న పారిశ్రామిక వాడల్లో ఎమర్జెన్సీ సేఫ్టీ ఆడిటింగ్ చేపట్టాలి. ఆయా పరిశ్రమల్లో నాణ్యతాపరమైన, భద్రతాపరమైన ఏర్పాట్లు ఉన్నాయా లేదా అన్నది విశ్లేషించాలి. అప్పుడే ప్రమాదాలకు అడ్డుకట్ట వేయగలం.

# వృథా గోదావరి జలాల వినియోగమే లక్ష్యం

మొదటిపేజీ తరువాయి..

రెండు రాష్ట్రాలు బాగుపడతాయని చెప్పుకొచ్చారు. తెలంగాణ ప్రాజెక్ట్‌లని తానెప్పుడూ వ్యతిరేకించలేదని స్పష్టత ఇచ్చారు. నీటి సమస్య పరిష్కారమైతే తెలుగువారు బాగుపడతారని ఉద్ఘాటించారు. వృథాగా సముద్రంలోకి పోయే వాటిలో 200 టీఎంసీలు వాడుకుంటే తెలుగు ప్రజలు బాగుపడతారు. నీటి సమస్య



పరిష్కారమవుతుంది. ఇదే విషయాన్ని పదే పదే చెబుతున్నా.. ఎవరికీ నష్టం లేదు. తెలంగాణలో గోదావరిపై నిర్మించిన ప్రాజెక్టులను ఎప్పుడూ నేను వ్యతిరేకించలేదు. వ్యతిరేకించను కూడా అని అన్నారు. వైసీపీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డిపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మరోమారు తీవ్ర వమిర్శలు గుప్పించారు. సింగయ్య భార్యను పిలిపించి బెదిరించి రాజకీయం చేస్తారా అని ప్రశ్నించారు. కారు కింద పడిన వ్యక్తిని ఆస్పత్రికి తరలించే ఓపిక కూడా లేదా అని ప్రశ్నించారు. కనీస బాధ్యత, సామాజిక స్పృహ లేకుండా ప్రవర్తిస్తారా అని నిలదీశారు. కారు కింద పడిన వ్యక్తిని కుక్కపిల్ల మాదిరిగా పక్కన పడేస్తారా అని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏమీ చేయలేని వాళ్లే శవ రాజకీయాలు చేస్తుంటారని ధ్వజమెత్తారు. నీతిమాలిన వాళ్లు, రౌడీలు రాజకీయాల్లో ఉన్నారని సీఎం చంద్రబాబు విమర్శించారు. చిల్లిగవ్వ కూడా ఖర్చు చేయని వాళ్లు తమ ప్రభుత్వం గురించి మాట్లాడు తున్నారని మండిపడ్డారు. దోచుకోవడమే తప్ప ఇవ్వడం తెలియని వాళ్లతో రాజకీయాలు చేయాల్సి వస్తోందని ఆందోళన వ్యక్తం చేశారు. పేదలను మీరు ఆదుకోకపోగా.. పనిచేస్తున్న తమ ప్రభుత్వంపై విమర్శలు చేస్తారా అని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. తప్పుడు పనులు తాత్కాలికం.. చేసిన పనులే శాశ్వతమని సీఎం చంద్రబాబు వ్యాఖ్యానించారు. తానెప్పుడూ తప్పుడు ప్రచారాలతో రాజకీయాలు చేయలేదని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. మామిడి రైతులకు తాము చేసినంత సాయం గతంలో ఎవరైనా ఇచ్చారా అని సీఎం చంద్రబాబు ప్రశ్నించారు. శవ రాజకీయాలు చేసే వారు మామిడి రైతులపై ప్రేమ కురిపిస్తున్నారని అన్నారు. రైతుల ఇబ్బందులను తాము పరిష్కరిస్తామని.. రైతులకూ తమపై నమ్మకం ఉందని ఉద్ఘాటించారు. మామిడి రైతుల గురించి.. వ్యవసాయం, హార్టీకల్చర్ గురించి ఏ మాత్రం పట్టించుకోని వారు ఇప్పుడు మాట్లాడతారా, మైక్రో సబ్సిడీలిచ్చారా అని ప్రశ్నించారు. హంద్రీనీవా పనులను తామే చేపడుతున్నామని స్పష్టం చేశారు. ఈ ఏడాదిలోనే రూ.3980 కోట్లు ఖర్చు పెడుతున్నా మని సీఎం చంద్రబాబు ప్రకటించారు. ఆధునిక పద్ధతుల ద్వారా వ్యవసాయంలో లాభాలు వస్తాయని తెలిపారు. ఫుడ్ ప్రాసెసింగ్ ఇంటర్నేషనల్ మార్కెటింగ్‌పై చర్చిస్తున్నామని అన్నారు. మారిన ఆహారపు అలవాట్లకు అనుగుణంగా పంటల సాగు చేయాలని సూచించారు. ప్రపంచంలో ఆహారపు అలవాట్లు మారాయని సీఎం చంద్రబాబు చెప్పుకొచ్చారు. ఏ పంట వేస్తే లాభదాయకమో కూడా ఆలోచిస్తున్నామని అన్నారు. తమిళనాడులో లేని ఫుడ్ ప్రాసెసింగ్ ఏపీలో ఉందని ఉద్ఘాటించారు. సుపరిపాలనలో తొలిఅడుగులో భాగంగా ఇంటింటికీ వెళ్తున్నామని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. రాయలసీమలో ఒకేసారి రూ.3,950 కోట్లు హంద్రీనీవాకు డబ్బులిచ్చాం. మైక్రో ఇరిగేషన్‌కు 90శాతం సబ్సిడీ ఇస్తున్నాం. పంటలకు ప్రాధాన్యత ఇస్తూ గిట్టుబాటు వచ్చేలా చేస్తున్నాం. రైతుకు ఎక్కువ ఆదాయం రావాలని వాణిజ్య పంటలకు వెళ్లాం. అయితే, వాణిజ్య పంటల్లో ఒక్కోసారి తక్కువ రేట్లు కూడా వస్తాయి. అనేక ఇబ్బందులను అధిగమించి ముందుకెళ్తున్నాం. రైతులను అన్ని విధాలా ఆదుకునే ప్రభుత్వం మాది. గత ప్రభుత్వం ఒక్క బిడ్డకే అమ్మఒడి ఇచ్చింది. ఎంత మంది పిల్లలు ఉన్నా మేము తల్లికి వందనం ఇస్తున్నాం' అని సీఎం తెలిపారు. రైతులను అన్ని విధాలా ఆదుకునే ప్రభుత్వం తమది అని సీఎం చంద్రబాబు అన్నారు. ఈ ఏడాది ఎన్నడూ లేనంతగా దిగుబడి వచ్చిందని పేర్కొన్నారు. వ్యవసాయంలో లాభాలు పెరుగుతాయి. పంటలకు ప్రాధాన్యత ఇస్తూ గిట్టుబాటు వచ్చేలా మేం చేస్తున్నాం. రైతుకు ఎక్కువ ఆదాయం రావాలని వాణిజ్య పంటలకు కూడా వెళ్లాం. ఒక్కోసారి తక్కువ రేట్లు కూడా వస్తాయి. అనేక ఇబ్బందులను అధిగమించి ముందుకెళ్తున్నాం' అని సీఎం చంద్రబాబు అన్నారు.

# ఫార్ములా కేసులో ఎసిబి విచారణ

మొదటిపేజీ తరువాయి..

హాజరయ్యారు. ఈ కేసుకు సంబంధించి మూడోసారి ఏసీబీ విచారణకు వచ్చారు . ఫార్ములా ఈ కార్ రేస్ కేసులో నిధుల బదలాయింపులో అరవింద్ కుమార్ కీలక పాత్ర పోషించారని ఏసీబీ గుర్తించింది. హెచ్ఎండీఏ డైరెక్టర్‌గా పని చేస్తూ నిధులను మళ్లించినట్టుగా ఆరోపణలు ఉన్నాయి. కేబినెట్ అనుమతి లేకుండా నిధులను బదిలాయించినందుకు ఏసీబీ కేసు నమోదు చేసింది. ఈ కేసులో మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌ను కూడా ఇప్పటికే రెండుసార్లు ఏసీబీ అధికారులు విచారించారు. జూన్ 16న కేటీఆర్ ఇచ్చిన స్టేట్‌మెంట్ ఆధారంగానే అరవింద్ కుమార్‌ను ఏసీబీ ప్రశ్నిస్తోంది. ఎఫ్ఈవో కంపెనీకి దాదాపు రూ.45 కోట్లు 71 లక్షల నగదును బదిలీ చేశారు. వాటికి సంబంధించే మూడోసారి అరవింద్ కుమార్‌ను విచారణకు పిలిచి ఏసీబీ స్టేట్‌మెంట్‌ను రికార్డు చేసింది. ప్రధానంగా క ఏబినేట్ అనుమతి లేకుండా నిధుల బదలాయింపుపై ప్రశ్నించినట్లు సమాచారం.

హైదరాబాద్‌లో 2023లో నిర్వహించిన ఫార్ములా-ఈ రేస్ కోసం విదేశీ సంస్థకు నిబంధనలకు విరుద్ధంగా సొమ్ము చెల్లించడం వల్ల ప్రభుత్వానికి రూ.54.88 కోట్ల మేర నష్టం వాటిల్లిందని ఏసీబీ కేసు నమోదు చేసింది. రేస్ నుంచి ఫార్ములా-ఈ ఆపరేషన్స్ తప్పుకొన్న అనంతరమూ నిధులు ఎందుకు విడుదల

చేయాల్సి వచ్చిందనే కోణంలో ఆరా తీసింది. ఎన్నికల నియమావళి అమలులో ఉన్నా ఆర్థికశాఖ నుంచి అనుమతి తీసుకోకపోవడం.. మంత్రివర్గం ఆమోదం పొందకపోవడం.. తదుపరి



మూడేళ్లపాటు రేస్‌ల నిర్వహణకు రూ.600 కోట్ల మేర చెల్లించేందుకు ఒప్పందం కుదుర్చుకోవడాన్ని అంతర్గత విచారణలో ప్రభుత్వం తప్పుపట్టింది. ఆర్థికశాఖ నుంచి అనుమతి తీసుకోకుండానే రూ.54.88 కోట్ల మేర చెల్లించడాన్ని తీవ్ర నేరంగా పరిగణించింది. దీనిపై ప్రస్తుతం ఏసీబీ దర్యాప్తు చేస్తోంది. అయితే పురపాలక శాఖ మంత్రి హోదాలో కేటీఆర్ ఆదేశించడంతోనే తాము నిధులు విడుదల చేసినట్లు అప్పట్లో హెచ్ఎండీఏ కమిషనర్‌గా కొనసాగిన అర్వింద్‌కుమార్ ఇదివరకే ప్రభుత్వానికి లిఖితపూర్వక వాంగ్మూలం ఇవ్వడంతోపాటు ఏసీబీ విచారణలోనూ అంగీకరించారు.

# అసంతృప్త ఎమ్మెల్యేలతో ఖర్గే భేటీ

మొదటిపేజీ తరువాయి..

తెలుస్తుంది. ఆ క్రమంలో తొలుత ప్రేమ సాగర్ రావు.. ఖర్గేతో సమావేశమయ్యారు. కేబినెట్‌లో ఆయనకు చోటు కల్పించలేమంటూ ప్రేమ సాగర్ రావుకు ఖర్గే స్పష్టం చేశారు. అయితే చీఫ్ వీప్ హోదా కల్పిస్తామని పేర్కొన్నారు. ఈ ఆఫర్‌ను ఆయన తిరస్కరించారు. అనంతరం అక్కడి నుంచి ప్రేమ సాగర్ రావు అలిగి వెళ్లిపోయారు. దీంతో ఆయనను బుజ్జగించేందుకు డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క రంగంలోకి దిగారు. మరోవైపు రెడ్ల సామాజిక వర్గానికి మంత్రివర్గంలో స్థానం ఉండక పోవచ్చని పలువురు ఎమ్మెల్యేలకు ఖర్గే స్పష్టం చేసినట్లు తెలుస్తుంది. దీంతో మల్ రెడ్డి రంగారెడ్డి, పరిగి రామ్మోహన్ రావులు అసంతృప్తిగా బయటకి వెళ్లిపోయారు. అలాగే మంత్రివర్గంలో సీనియర్లకు అవకాశం కల్పించాలని ఖర్గేను సుదర్శన్ రెడ్డి కోరారు. దీంతో ఆయనకు సైతం ఖర్గే సమాధానం ఇచ్చినట్లు సమాచారం. ఇంకోవైపు బంజారాలకు మంత్రివర్గంలో అవకాశం కల్పించమని ఎమ్మెల్యే బాలు నాయక్ కోరారు. దీనిపై ఖర్గే స్పందిస్తూ.. కష్టపడితే అవకాశాలు ఉంటాయని బాలు నాయక్‌తో ఖర్గే తెలిపారు. ఇక తనకు ముందస్తు కార్యక్రమం కారణంగా.. ఈ సమావేశానికి రాలేక పోతున్నట్లు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పార్టీ సీనియర్లకు తెలిపారు. అయితే తనకు ఫోన్ కాల్ రాలేదని ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి వెల్లడించారు.

ఇక ఖర్గేతో భేటీ అనంతరం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి విలేకర్లతో మాట్లాడుతూ.. ఖర్గే తమకు సమయం ఇచ్చి.. మాట్లాడారన్నారు. ఒక్కొక్కరిని విడివిడిగా మాట్లాడారని చెప్పారు. తాము చెప్పిన మాటలు ఖర్గే శ్రద్ధగా విన్నారని తెలిపారు. ఉమ్మడి 10 జిల్లాకు ఒక మంత్రి పదవి ఇవ్వాలని డిమాండ్ చేశామన్నారు. ఇచ్చిన జిల్లాకే మంత్రులు ఇస్తే బాగోదని తాము సూచన చేశామన్నారు. రాష్ట్ర జనాభాలో 45 శాతం జనాభా ఉన్న హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాలకు మంత్రి పదవి ఇవ్వలేదని గుర్తు చేశామన్నారు. సగం స్టేట్‌కి ఒక్క మంత్రి పదవి కూడా ఇవ్వలేదని పరిస్థితిని ఖర్గేకు వివరించామన్నారు.

# సూక్ష్మ, చిన్న వ్యాపారులకు రుణాలు మరింత సులువు

మొదటిపేజీ తరువాయి..

అందుబాటులో ఉండేలా కీలక నిర్ణయం తీసుకుంది. ఈ క్రమంలో జనవరి 1, 2026 నుంచి కొత్తగా ఇచ్చే లేదా పునరుద్ధరించే ఫ్లోటింగ్ రేట్ రుణాలపై బ్యాంకులు, నాన్-బ్యాంకింగ్ ఫైనాన్షియల్ కంపెనీలు ముందస్తు చెల్లింపు జరిమానాలు విధించకూడదని ఆర్‌బీఐ తెలిపింది. ఈ నిర్ణయం ఎంఎస్ఇలకు ఆర్థిక సౌలభ్యాన్ని, స్వేచ్ఛను అందించడంలో కీలక పాత్ర పోషిస్తాయి. ఈ నిర్ణయాన్ని ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ మైక్రో అండ్ స్మాల్ / మీడియం ఎంటర్‌ప్రైజెస్ స్వాగతించింది. ఈ విధానం గతంలో రిటైల్ రుణాలపై ముందస్తు చెల్లింపు జరిమానాలను నిషేధించిన ఆర్‌బీఐ ఆదేశానికి అనుగుణంగా ఉంది. రుణ గ్రహీతల హక్కులను కాపాడడం, రుణ మార్కెట్‌లో ఆర్థిక చేరికను ప్రోత్సహించడం పట్ల ఆర్‌బీఐ తన నిబద్ధతను మరోసారి గుర్తు చేసింది. ఈ నిర్ణయం ఓ÷ూఇలకు మరింత సౌలభ్యం, ఆర్థిక స్వేచ్ఛను అందిస్తుందని, దీనివల్ల వ్యాపారులు తమ ఆర్థిక అవసరాలకు అనుగుణంగా మెరుగైన రుణ ఆప్షన్లను ఎంచుకుంటారని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. ఆర్‌బీఐ తన నోటిఫికేషన్‌లో సూక్ష్మ, చిన్న వ్యాపారాలకు సౌకర్యవంతమైన రుణ సౌలభ్యం చాలా ముఖ్యమని పేర్కొంది. బ్యాంకులు, ఔఃఈఅలు అనుసరిస్తున్న పద్ధతులను తమ పర్యవేక్షణ సమీక్షల్లో గుర్తించినట్లు తెలిపింది. ప్రధానంగా ముందస్తు చెల్లింపు జరిమానాలు రుణగ్రహీతలకు అసౌకర్యాన్ని కలిగించడమే కాక, ఒప్పంద వివాదాలకు కూడా దారితీస్తున్నాయని వెల్లడించింది. కొన్ని బ్యాంకులు, ఔఃఈఅలు రుణ ఒప్పందాల్లో పరిమితి కలిగించే నిబంధనలు చేర్చి, రుణ గ్రహీతలకు తక్కువ వడ్డీ రేట్లు లేదా మెరుగైన సేవల కోసం ఇతర రుణదాతల వైపు మళ్లకుండా అడ్డుకుంటున్నాయని ఆర్‌బీఐ బుధవారం రాత్రి జారీ చేసిన నోటిఫికేషన్‌లో తెలిపింది. ఇలాంటి పద్ధతులు రుణ గ్రహీతల ఎంపిక స్వేచ్ఛను, మార్కెట్‌లో ఆరోగ్యకరమైన పోటీని దెబ్బతీస్తాయని హెచ్చరించింది. ఈ ఆంక్షల నుంచి కొన్ని రకాల రుణదాతలకు మినహాయింపు ఇచ్చారు. స్మాల్ ÷నాన్స్ బ్యాంకులు, రీజినల్ రూరల్ బ్యాంకులు, టైర్3 ప్రైమరీ (అర్బన్) కో ఆపరేటివ్ బ్యాంకులు, రాష్ట్ర, కేంద్ర కో-ఆపరేటివ్ బ్యాంకులు, మిడిల్ లేయర్ ఔఃఈఅలు ఉన్నాయి. దీంతోపాటు ఇప్పటికే రూ.50 లక్షల వరకు రుణాలపై ముందస్తు చెల్లింపు జరిమానాలు విధించకుండా నిషేధించబడ్డాయి. క్యాష్ క్రెడిట్ లేదా ఓవర్ డ్రాఫ్ట్ సౌకర్యాల విషయంలో రుణ గ్రహీత ఒప్పందంలో నిర్దేశిరచిన వ్యవధిలో సౌకర్యాన్ని పునరుద్ధరించ కూడదని బ్యాంకుకు ముందస్తు సమాచారం ఇస్తే, సౌకర్యం గడువు తేదీన రద్దు అయితే, ముందస్తు చెల్లింపు జరిమానాలు వర్తించవని నోటిఫికేషన్ స్పష్టం చేసింది.

# పెట్టుబడుల ఆకర్షణలో ముందున్న తెలంగాణ

మొదటిపేజీ తరువాయి..

వెళుతున్నామని వివరించారు. పెట్టుబడులను ఆకర్షించడమే కాదు.. వారికి లాభాలు చేకూరేలా రాష్ట్ర ప్రభుత్వం సహకరిస్తుందని పేర్కొన్నారు. తెలంగాణ ప్రభుత్వంపై నమ్మకం ఉంచి యూనిట్ ఏర్పాటు చేసిన మలబార్ గ్రూప్‌నకు ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి అభినందనలు తెలిపారు. అభివృద్ధిలో తెలంగాణ, తమిళనాడు, కేరళ పోటీపడుతున్నాయని చెప్పారు.మహేశ్వరంలో ఇండస్ట్రియల్ పార్కు, 'మలబార్ జెమ్స్ అండ్ జ్యువెలరీ' తయారీ యూనిట్‌ను మంత్రి శ్రీధర్‌బాబుతో కలిసి సీఎం రేవంత్‌రెడ్డి ప్రారంభించారు. 'పెట్టుబడులను ఆకర్షించడంలో తెలంగాణ ముందుంది. హైదరాబాద్‌కు దేశంలో మరే నగరంతోనూ పోటీ లేదు.. ప్రపంచ నగరాలతోనే పోటీ. రానున్న వందేళ్లను దృష్టిలో పెట్టుకుని విజన్-2047 ప్రణాళికను రూపొందించుకున్నాం. నగర అభివృద్ధి కోసం దేశ, విదేశాలకు చెందిన కన్‌స్టలెంట్స్ పనిచేస్తున్నాయి. పెట్టుబడిదారులకు రక్షణ కల్పించి వారి వ్యాపారం లాభాల్లో సాగేలా సహకరిస్తున్నాంఅని సీఎం తెలిపారు.

అంతకుముందు మంత్రి శ్రీధర్‌బాబు మాట్లాడుతూ తెలంగాణలో తయారీ రంగం అభివృద్ధి ఎక్కువగా ఉందని.. 9 శాతానికి పైగా వృద్ధి సాధిస్తోందని చెప్పారు. గ్రీన్ ఇండస్ట్రియల్, నూతన ఎంఎస్ఎంఈ పాలసీ-2025ను ప్రభుత్వం ఆమోదించిందని తెలిపారు. రాష్ట్రంలో కొత్త పరిశ్రమల ఏర్పాటుకు 4,200 దరఖాస్తులు వచ్చాయన్నారు. 15 రోజుల్లోనే 98 శాతం దరఖాస్తులను పరిష్కరిస్తున్నామని చెప్పారు. సింగిల్ విండో విధానంలో పారదర్శకంగా, వేగంగా అనుమతులు ఇస్తున్నామన్నారు.




తెలంగాణ ప్రభుత్వం
రెవిన్యూ (భూసేకరణ) శాఖ
ప్రాథమిక ప్రకటన
ఫారం -VI
(చూడుము రూల్ 19 యొక్క సబ్ రూల్-1 మరియు చట్టం నెం. 30/2013 లోని సెక్షన్ 11(1) ప్రకటన

ఇ1/1860/2022 తేది: 25/06/2025
ఫైల్ నెం.డి/731/2022 తేది: 11.06.2025

తెలంగాణ ప్రభుత్వం / జిల్లా కలెక్టర్, నల్గొండ గారి ఆదేశానుసారం నల్లగొండ జిల్లా, చిట్యాల మండలం, సుంకేనపల్లి గ్రామంలో విస్తీర్ణం ఎ. 5.10 గుంటల భూమి ప్రజా ప్రయోజనార్థం వైడనింగ్ ఆఫ్ పిల్లాయపల్లి కాలువ నీటి పారుదలకు కాలువల నిర్మాణం కొరకు భూమి అవసరం ఉన్నదని భావించినందున, భూసేకరణ పునరు పాధి, పునరావాస కల్పనకు పారదర్శకత మరియు హేతుబద్ధమైన పరిహారాన్ని పొందే హక్కు తెలంగాణ చట్టం, 2013 లోని సెక్షన్ 11(1) ననుసరించి ప్రకటన జారీ చేయనైనది.

తెలంగాణ ప్రభుత్వం వారు G.O.Ms No.108, తేది: 31.10.2017ను జారీ చేసినారు. అట్టి మెమో నందు సెక్షన్ 10ఎ, చట్టం 2013 క్రింద అధ్యాయము -I & II ద్వారా ఈ ప్రాజెక్ట్ నుండి మినహాయించబడినది.

కావున ఈ ప్రాజెక్ట్ క్రింద నల్లగొండ జిల్లా, చిట్యాల మండలం, సుంకేనపల్లి గ్రామంలో భూమి విస్తీర్ణం ఎ.5.10 గుంటల భూమి ఈ క్రింద చూపిన విధముగా భూసేకరణ నిమిత్తం ప్రకటన జారీ చేయనైనది.

షెడ్యూల్
గ్రామం: సుంకేనపల్లి మండలం: చిట్యాల జిల్లా: నల్లగొండ

| క్రమ సంఖ్య | సర్వే నెం. | భూమి విధం | భూమి రకం | భూసేకరణలో పోవు విస్తీర్ణం ఎ.గుం. | భూమిపై ఆసక్తి (హక్కు) గల వ్యక్తి పేరు మరియు తండ్రి పేరు | చెట్లు, నిర్మాణాలు మరియు మిగతా వివరములు |
|---|---|---|---|---|---|---|
| 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 |
| 1 | 101 | పట్టా | ఖుష్కి | 0.23½ | పద్మశ్రీ టౌన్‌షిప్ ప్రై.లిమిటెడ్ | ప్లాట్స్ |
| | | | | 0.06½ | కోసనం @ దేవిరెడ్డి రమ్యారెడ్డి తండ్రి భారత్ కుమార్ రెడ్డి | ఒక బోర్ |
| | | | | ఇంతకుముందే ఎ. 0.14½ గుంటలు ఇరిగేషన్ ప్రాజెక్టుకు ఇవ్వనైనది | | |
| 2 | 102 | పట్టా | ఖుష్కి | 0.21 | పద్మశ్రీ టౌన్‌షిప్ ప్రై.లిమిటెడ్ | ప్లాట్స్ |
| 3 | 104 | పట్టా | ఖుష్కి | 0.30 | పద్మశ్రీ టౌన్‌షిప్ ప్రై.లిమిటెడ్ | ప్లాట్స్ |
| | | | | 0.02¼ | రోడ్ | - |
| 4 | 105 | పట్టా | ఖుష్కి | 1.14 | ఐల్గూరి మల్లేశ్ తండ్రి నర్సింహా | - |
| | | | | | ఐలూరి వెంకటేశం తండ్రి నర్సింహా | - |
| | | | | | ఐల్గూరి సత్తమ్మ/ఐచ్చయ్య | - |
| 5 | 124 | సర్కారీ | ఖుష్కి | 1.07½ | ఉప్పునూతల మల్లయ్య రాజయ్య తండ్రి యల్లయ్య | - |
| | | | | | ఉప్పునూతల రాజయ్య రాజయ్య తండ్రి యల్లయ్య | - |
| 6 | 125 | పట్టా | ఖుష్కి | 0.19½ | రత్నా హౌసింగ్ ప్రై.లిమిటెడ్ | - |
| | | పట్టా | ఖుష్కి | 0.05¾ | తలరి పూజ భర్త పోచయ్య | Finishing net and 15 Stones |
| | మొత్తము విస్తీర్ణము | | | ఎ.5.10గుం. | | |

అట్టి నోటిఫికేషన్ భూసేకరణ, భూ నిర్వాసితుల పునరావాస కల్పనకు పారదర్శకత మరియు హేతుబద్ధమైన పరిహారాన్ని పొందే హక్కు తెలంగాణ (సవరణ) చట్టం, 2016 (చట్టం నెం. 21/2017) ద్వారా సవరించబడిన, కేంద్ర భూసేకరణ చట్టం, 2013 (చట్టం నెం.30/2013) సెక్షన్ 11(1) మరియు 10ఎ మినహాయింపు ననుసరించి సంబంధిత భూ యజమానులకు సరియైన భూ నష్టపరిహారం చెల్లించుటకు నోటిఫికేషన్ జారీచేయనైనది.

భూమి యొక్క ప్లాను మరియు వివరములు జిల్లా కలెక్టర్, నల్లగొండ భూసేకరణ అధికారి మరియు రెవెన్యూ డివిజనల్ అధికారి, నల్లగొండ మరియు తహశీల్దార్, చిట్యాల గారి కార్యాలయంలో ఉంచనైనది. సంబంధిత వ్యక్తులు ఏదైనా కార్యాలయము పని దినములలో మరియు పని వేళలలో తనిఖీ చేసుకోవచ్చును. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం/జిల్లా కలెక్టర్, నల్లగొండ గారు రెవెన్యూ డివిజనల్ అధికారి, నల్లగొండ గారిని మరియు వారి సిబ్బందిని ఇట్టి భూసేకరణకు సంబంధించి సెక్షన్ 12 ప్రకారం పైన చూపిన భూములలో ఏదైనా ప్రదేశములో ప్రవేశించి సర్వే, భూమి కొలతలు తీసుకొనుటకు మరియు ఇత్యాది పనులు చేపట్టడానికి అనుమతించనైనది.

సెక్షన్ 11(4) ప్రకారం భూసేకరణ కొరకు ప్రతిపాదించబడిన భూమి విషయంలో జిల్లా కలెక్టర్, నల్లగొండ గారి ముందస్తు అనుమతి లేకుండా, ప్రకటన జారీచేసిన తేదీ నుండి ఆ ప్రకటనలో ఉదహరింపబడిన భూములకు సంబంధించి ఎటువంటి కొనుగోలు, అమ్మకం, తనఖా మొదలగు చర్యలు చేపట్టరాదు.

భూసేకరణ విషయంలో సంబంధిత భూ యజమానులు ఏదైన అభ్యంతరము ఉన్న యెడల మరియు నష్ట పరిహారము సంప్రదింపుల ద్వారా పరిష్కారం కొరకు చట్టంలోని సెక్షన్ 15 ప్రకారం జిల్లా కలెక్టర్, నల్గొండ గారికి లిఖిత పూర్వకముగా ప్రకటన జారీ చేసిన 60 (అరవై) దినముల లోపల తెలియజేయవలసి ఉన్నది.

సం/- భూసేకరణ అధికారి & రెవెన్యూ మండలాధికారి, నల్లగొండ
సం/- అదనపు కలెక్టర్ (రెవెన్యూ), నల్లగొండ
సం/- జిల్లా కలెక్టర్ నల్లగొండ

DIPR RO.No.347/LA/PP/Advt/Pub/2025-26

# విద్యార్థులకు నాణ్యమైన ఆహారాన్ని అందించాలి

**జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే**





**కొమరం భీం జిల్లా ప్రతినిధి జులై 03 ప్రజాజ్యోతి :** ప్రభుత్వ పాఠశాలలు వసతి గృహాలలో విద్యనభ్యసిస్తున్న విద్యార్థులకు మెనూ ప్రకారం సకాలంలో పోషక విలువలు కలిగిన ఆహారాన్ని అందించాలని కొమరం భీం జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే అన్నారు జిల్లాలోని ఆసిఫాబాద్ మండలం బాబాపూర్ గ్రామంలో గల తెలంగాణ మైనారిటీ బాలికల గురుకుల పాఠశాల కళాశాలను జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి నదీమ్ అహ్మద్ తో కలిసి సందర్శించి వంటశాల, నిత్యవసర సరుకుల నాణ్యత, బియ్యం నిల్వలు, వండిన ఆహారాన్ని పాఠశాల పరిసరాలను పరిశీలించారు సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులకు నాణ్యమైన ఆహారాన్ని అందించాలని వంట సరుకులను క్రమ పద్ధతిలో అమర్చుకొని వంటలు వినియోగించాలని తెలిపారు. ప్రతిరోజు మెనూ ప్రకారం విద్యార్థినులకు పోషకాహారం అందించాలని విద్యార్థినిలు ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు. గురుకుల పాఠశాల భవనం మూత్రశాలలు, సౌచాలయాలు, పాఠశాల ఆవరణ పరిశుభ్రంగా ఉండే విధంగా పారిశుద్ధ్య నిర్వహణ చేపట్టాలని, విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడంతోపాటు వారికి అర్థమయ్యే రీతిలో విద్యాబోధన చేయాలని తెలిపారు. తరగతిలో వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. అనంతరం ఉపాధ్యాయులు, అధికారులు విద్యార్థులతో కలిసి వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటారు. పాఠశాల ఆవరణలోని ఖాళీ స్థలాలలో పండ్ల మొక్కలు పూల మొక్కలు నాటి సంరక్షించాలని, వంటలో అవసరం అయ్యే కూరగాయల కొరకు బెండకాయ, వంకాయ, బీరకాయ టమాటో ఇతర మొక్కలు నాటాలని తెలిపారు కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ ఉపాధ్యాయులు సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రజలకు నాణ్యమైన సేవలే లక్ష్యం - కలెక్టర్ అభిలాష అభినవ్




**నిర్మల్ జిల్లా ప్రతినిధి, జులై 3, (ప్రజాజ్యోతి) :** ప్రజలకు విద్య, వైద్యం, వ్యవసాయ రంగాల్లో నాణ్యమైన సేవలు అందించేందుకు పటిష్ట చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. లక్ష్మణచందా మండలంలో గురువారం జిల్లా కలెక్టర్ ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ ఆసుపత్రి, పాఠశాలలు, అంగన్వాడీలు, ఎరువుల దుకాణాలను పరిశీలించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేసిన కలెక్టర్, రోగులకు మెరుగైన వైద్యం అందించేందుకు అన్ని అవసరమైన సదుపాయాలు, మందులు అందుబాటులో ఉండాలన్నారు. పారిశుద్ధ్యం మెరుగుపరిచి, రిజిస్టర్లు సక్రమంగా నిర్వహించాలని వైద్యులకు సూచించారు. అనంతరం జెడ్పీ హైస్కూల్‌ను సందర్శించి, తరగతుల పరిస్థితి, మిడ్డే మీల్, ఉపాధ్యాయుల హాజరు, విద్యార్థుల విద్యా స్థాయి అంశాలపై వివరాలు తెలుసుకున్నారు. విద్యార్థులతో ఇంగ్లీష్, గణిత పాఠాలు చేయించి వారిని ప్రోత్సహించారు. వనమహోత్సవంలో భాగంగా పాఠశాల ఆవరణలో అధికారులతో కలిసి కలెక్టర్ మొక్కలు నాటారు. వన మహోత్సవంలో విద్యార్థుల భాగస్వామ్యం పెంచాలన్నారు. అంగన్వాడీలలో చిన్నారులకు పోషకాహారం, బొమ్మల పుస్తకాలు అందుబాటులో ఉండాలన్నారు. శిథిలావస్థకు చేరిన పాఠశాల భవనాలను తొలగించాల్సిన అవసరం ఉందన్నారు. తర్వాత గ్రోమోర్ ఎరువుల దుకాణంలో నిల్వలు, రిజిస్టర్లు, విక్రయ వివరాలను తనిఖీ చేసిన కలెక్టర్, రైతులకు నకిలీ విత్తనాలు, మందులు విక్రయించకూ డదని ఆదేశించారు. జిల్లాలో ఖరీఫ్ సీజన్‌కు సంబంధించి జులై నెలకు అవసరమైన 9000 మెట్రిక్ టన్నుల యూరియా గాను ఇప్పటివరకు 8800 మెట్రిక్ టన్నులు అందుబాటులో ఉన్నాయని కలెక్టర్ తెలిపారు. రైతులకు ఎరువులు సమయానికి అందేలా మండల వ్యవసాయ అధికారుల పర్యవేక్షణలో పంపిణీ కొనసాగుతోం దన్నారు. ఎవరైనా అధిక ధరలకు ఎరువులు విక్రయిస్తే, సంబంధిత షాపులపై చర్యలు తీసుకోవడంతోపాటు ఎంఆర్‌పి ధరలకు విక్రయించకుంటే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అధికారులు ఎరువుల సరఫరాపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ఈ తనిఖీల్లో జిల్లా విద్యాధికారి రామారావు, జిల్లా వైద్యాధికారి రాజేందర్, జిల్లా వ్యవసాయాధికారి అంజి ప్రసాద్, మండల ప్రత్యేక అధికారి అంబాజీ, తహసిల్దార్ సరిత, ఎంపీడీవో రాధా రాథోడ్, ఎంఈఓ అశోక్ వర్మ, సంబంధిత శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# పలు పంచాయతీల్లో పర్యటించిన మండల ప్రత్యేక అధికారి జీవరత్నం

**- ప్లాస్టిక్ వాడకం నిషేధం, మొక్కలు, పారిశుద్ధ్యంపై సూచనలు**






**ఖానాపూర్ జూలై 3 (ప్రజాజ్యోతి) :** నిర్మల్ జిల్లా అధికారి ఖానాపూర్ మండల ప్రత్యేక అధికారి జీవరత్నం గురువారం మండలంలోని వివిధ గ్రామపంచాయతీలను సందర్శించారు ఈ సందర్భంగా గోడలపంపు ఎల్లాపూర్ సుర్జాపూర్ మస్కాపూర్ పంచాయతీలతో పాటు ఆయా పాఠశాలను సైతం పరిశీలించి పారిశుద్ధం తో పాటు మస్కాపూర్ లో గల కస్తూరిబా గాంధీ బాలికల హై స్కూల్ జూనియర్ కళాశాల ఆవరణలో ఎంపీడీవో సునీత ఎంపీ ఓ రత్నాకర్ రావు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దొనికని దయానంద్ కళాశాల ప్రిన్సిపాల్ కార్యదర్శి కల్పన బాధనకుర్తి జిపి కార్యదర్శి సురేందర్ తదితరులు పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆయా గ్రామ పంచాయతీలోని రికార్డులను పరిసరాలను వైకుంఠధామాలను సందర్శించి పలు సూచనలు చేశారు కాలుష్యం కలిగిస్తున్న ప్లాస్టిక్ వాడకాన్ని పూర్తిగా నిషేధించాలని స్థానికులతో పాటు అధికారులంతా తీర్మానం చేశారు. వర్షాకాలన్ని దృష్టిలో ఉంచుకొని ప్రజల అప్రమత్తంగా మెలిగి రోగాల బారిన పడకుండా ఉండాలని ఎలాంటి వ్యాధి లక్షణాలు కలిగిన ప్రాథమిక చికిత్సగా అందుబాటులో గల ఆరోగ్య కార్యకర్తలు ఆశ వర్కర్లను సంప్రదించాలన్నారు ఏమైనా సమస్యలు సందేహాలు ఉన్నట్లయితే ఖానాపూర్ ఎంపీడీవో సునీత ఎంపీ ఓ రత్నాకర్ రావులకు తెలియజేయాలని ప్రత్యేక అధికారి జీవరత్నం తెలిపారు.

# ఘనంగా ప్రారంభమైన శ్రీశ్రీశ్రీ ముత్యాల పోచమ్మ ఉత్సవం




**అధిక సంఖ్యలో గంగపుత్ర మహిళల గంగ నీళ్ల ఊరేగింపు అమ్మవారికి అభిషేకం**

**ఖానాపూర్ జూలై 3(ప్రజాజ్యోతి) :** ఖానాపూర్ పట్టణంలోని శ్రీరామ్ నగర్ లో గల శ్రీశ్రీశ్రీ ముత్యాల పోచమ్మ వార్షికోత్సవం ఘనంగా స్థానిక గంగపుత్రుల సంఘం ఆధ్వర్యంలో గురువారం ప్రారంభమైంది ఈ సందర్భంగా అమ్మవారిని అభిషేక స్నానాలు చేయడానికి గంగపుత్ర మహిళలు అత్యధిక సంఖ్యలో భక్తిశ్రద్ధలతో గోదావరిలో నీటిని తీసుకొని ఊరేగింపుగా అమ్మవారి మందిరం ముందర నీళ్ళ బిందెలను ఉంచారు మల్లేశం పంతులు ఆధ్వర్యంలో ప్రత్యేక గణపతి గౌరీ పూజ పుణ్యా వచనం కార్యక్రమం తో పాటు మహిళలు తీసుకొచ్చిన గంగ నీటితో అభిషేకం చేసి అమ్మవారిని అత్యంత సుందరంగా అలంకరించి నైవేద్యాన్ని సమర్పించారు ప్రత్యేక పూజలు గంగపుత్ర సంఘం అధ్యక్షులు పరిమి సురేష్ తాజా మాజీ 5వ వార్డు కౌన్సిలర్ విజయలక్ష్మి దంపతులచేజప హోమాలు నిర్వహించారు సాయంత్రం గంగాపుత్ర వీధి నుంచి బోనాలను ఎత్తుకొని మహిళా పురుష భేదం లేకుండా ఊరేగింపుగా గొల్లెలతో పోత రాజులతో వేములవాడ శివశక్తులతో ఆలయానికి విచ్చేశారు గురువారం రాత్రి 9 గంటలకు బావపూరు కళాకారులచే పోచమ్మ కథలు తో పాటు వివిధ కార్యక్రమాలు చేపడతామన్నారు తదుపరి నాలుగో తేదీ శుక్రవారం ఉదయం అమ్మవారికి చలి బోనాల అర్పించి బలి కార్యక్రమం ఉంటుందని తెలిపారు ఈ కార్యక్రమంలో మెంగు భీమన్న భీమరాజు పరిమి రమేష్ లాలు విలాస్ సురేష్ మధు గంగాధర్ గణేష్ తో పాటు భక్తులు అత్యధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి తీర్థప్రసాదాలు స్వీకరించి కృపకు పాత్రులు అయ్యారు.

# విద్యార్థులకు ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన



**నిర్మల్ జిల్లా ప్రతినిధి, జులై 3, (ప్రజాజ్యోతి) :** బాలశక్తి కార్యక్రమం కింద గురువారం సారంగాపూర్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జిల్లా లీడ్ బ్యాంక్ మేనేజర్ రామ్ గోపాల్ ఆధ్వర్యంలో విద్యార్థుల కోసం ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎల్డిఎం మాట్లాడుతూ, విద్యార్థులు పాఠశాల స్థాయిలోనే ఆర్థిక వ్యవస్థపై అవగాహన పెంచుకోవాలని సూచించారు. బ్యాంకింగ్ వ్యవస్థ, సైబర్ నేరాల పట్ల జాగ్రత్తలు, పొదుపు అలవాట్లు వంటి అంశాలు ఆర్థిక అక్షరాస్యతలో భాగమని వివరించారు. బ్యాంకుల్లో వాడే వివిధ ఫారముల వాడుక, రుణాల ప్రక్రియ, సివిల్ స్కోర్ ప్రాముఖ్యత, విద్య, వాహనం, గృహ రుణాల అవసరాల గురించి విద్యార్థులకు వివరించారు. చిన్న వయస్సులో నుంచే చిన్నచిన్న పొదుపులను అలవాటు చేసుకొని భవిష్యత్తును ఆర్థికంగా నిర్మించుకోవాలని అన్నారు.

సాంకేతిక యుగంలో ఆర్థిక నేరాల పెరుగుదల దృష్ట్యా అందరూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు విజయ, మిషన్ సాథి స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు సబిత, మౌనిక, ఉపాధ్యాయులు రామేశ్ గౌడ్, రాజేశ్, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరా సౌర గిరిజల వికాస పథకాన్ని సమర్థవంతంగా అమలు చేయండి

**కలెక్టర్ అభిలాష అభినవ్**




**నిర్మల్ జిల్లా ప్రతినిధి, జులై 3, (ప్రజాజ్యోతి) :** జిల్లాలో ఇందిరా సౌర గిరిజల వికాస పథకంను విజయవంతంగా, పారదర్శకంగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం సాయంత్రం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి కుష్బూ గుప్తా, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, పథకం కింద గిరిజనులు సాగు చేసుకుంటున్న పోడు భూములకు ఉచితంగా బోర్లు తవ్వించి, సోలార్ పంప్ సెట్లు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. దీని ద్వారా గిరిజన రైతులకు సాగునీటి సౌకర్యం లభించడంతో పాటు వ్యవసాయం అభివృద్ధి చెందుతుందని, వారి ఆర్థిక స్థితిగతులు మెరుగుపడతాయని చెప్పారు. గిరిజన గ్రామాల్లో వ్యవసాయ అవసరాల కోసం నీటి వనరుల అభివృద్ధికి ఈ పథకం ఎంతగానో తోడ్పడుతుందని, ప్రతి హాబిటేషన్‌కు తగిన మౌలిక సదుపాయాలు కల్పించేందుకు సంబంధిత శాఖలు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. పథకం అమలులో భాగంగా, మండల స్థాయిలో ఎంపీడీవో అధ్వర్యంలో 9 మంది సభ్యులతో కమిటీలు ఏర్పాటు చేయాలని, అలాగే నియమ నిబంధనలపై అధికారులు పూర్తి అవగాహన కలిగి ఉండేందుకు శిక్షణా కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. ఐటిడిఏ పీవో కుష్బూ గుప్తా మాట్లాడుతూ, లబ్ధిదారుల ఎంపికను పారదర్శకంగా నిర్వహించాలని, కమిటీలు అర్హులను గుర్తించి వారికి తగిన పరికరాలు అందజేయాలన్నారు. సాగునీటి సదుపాయం కలిగిన రైతులు వాణిజ్య పంటలు, కూరగాయలు, ఆయిల్ పామ్ వంటి పంటలను సాగుచేసేలా ప్రోత్సహించాలన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్, డీఎఫ్ఓ నాగిని భాను, జడ్పి సీఈఓ గోవింద్, జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారి అంబాజీ, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి అంజిప్రసాద్, జిల్లా పంచాయతీ అధికారి శ్రీనివాస్, ఉద్యాన వన శాఖ అధికారి రమణ, ఎంపీడివో లు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఆర్ఎల్‌సి శ్రీధర్‌ను ఆసిఫాబాద్ జిల్లా నుండి తప్పించాలి

**- జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు**



**జైనూర్ జులై 03 (ప్రజా జ్యోతి) :** కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా నూతనంగా వచ్చిన మైనార్టీ గురుకులనికి నియమించబడిన ఆర్ ఎల్ సి శ్రీధర్ ను ఆసిఫాబాద్ జిల్లా నుండి తప్పించాలని మైనారిటీ నాయకులు కోరారు. ఈ మేరకు గురువారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే , మైనార్టీ సంక్షేమ శాఖ జిల్లా అధికారి నదీమ్ అహేమద్ లను వేరు వేరు గా వినతి పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నూతనంగా నియమిచబడిన ఆర్ ఎల్ సి శ్రీధర్ అక్రమాలకు పాల్పడే వ్యక్తినాని ఫిర్యాదు లో పేర్కొన్నారు, గతంలో ఆయన ఇక్కడ ఆర్ ఎల్ సి గా పని చేసారని ఆ సమయంలో చాలా అక్రమాలకు పాల్పడినట్లు ఆరోపణలు ఉన్నప్పటికీ ఆయనను మళ్ళీ ఆసిఫాబాద్ జిల్లా కు నియమించడం సారి కాదు అన్నారు. ఇప్పటికైనా ఉన్నత అధికారులు దృష్టి సారించి శ్రీధర్ ను ఆసిఫాబాద్ ఆర్ ఎల్ సి నుంచి తప్పించాలని అన్నారు. ఫిర్యాదు ఇచ్చిన వారిలో షన్ రైస్ ఫౌండేషన్ స్థాపకులు షేక్ జమీల్, మండల మాజీ కో - అప్షన్ సభ్యుడు ఫేరోజ్ ఖాన్, తదితరులు ఉన్నారు.

# హలో నిరుద్యోగి చలో సెక్రటేరియట్

**అన్ని ఉద్యోగ నియమకాలు చేపట్టాలని**

**చలో సెక్రటేరియట్ ముట్టడి డివైఎఫ్ఐ**




**వాంకిడి,జులై 03( ప్రజా జ్యోతి) :** కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య (డివైఎఫ్ఐ) రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు రాష్ట్ర ప్రభుత్వం జాబ్ క్యాలెండర్ విడుదల చేసి నోటిఫికేషన్ ఇవ్వాలని రేపు సెక్రటేరియట్ ముట్టడికి పిలుపులో భాగంగా రేపు జరగబోయే సెక్రటేరియట్ ముట్టడి కార్యక్రమానికి నిరుద్యోగులు అధిక సంఖ్యలో పాల్గొనలని డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు చాపిడి పురుషోత్తం అన్నారు. అన్ని ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయాలని వారన్నారు. విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ ఏడాది లోపే రెండు లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తానని హామీ ఇచ్చి కాంగ్రెస్ ప్రభుత్వం విస్మరించి యువతను మోసం చేసిందని వారు ఆరోపించారు. గత ప్రభుత్వం నోటిఫికేషన్ లతో కలిపి 55 వేల ఉద్యోగాలను భర్తీ చేసిందని ఇంకా లక్ష 45 వేల ఉద్యోగాలు భర్తీ చేయాల్సి ఉందన్నారు. గత ప్రభుత్వం చేసిన తప్పులే కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తే సహించ బోమని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షురాలు చాపిడి శ్రావణి, చాపిడి తిరుపతి పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రుల్లో మెరుగైన వైద్య సేవలు అందించాలి

**కలెక్టర్ అభిలాష అభినవ్**





**నిర్మల్ జిల్లా ప్రతినిధి, జులై 3, (ప్రజాజ్యోతి) :** ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలంటూ కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. గురువా రం లక్ష్మణచందా మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఇన్‌పేషంట్, అవుట్‌పేషంట్, మెడిసిన్ స్టాక్ రూమ్, ఆపరేషన్ థియేటర్, ఆయుష్ తదితర వార్డులను పరిశీలించి వైద్యులకు పలు సూచనలు చేశారు. జిల్లా వైద్యాధికారి డా.రాజేందర్, ఇతర వైద్యులు, అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# బజరంగ్ దళ్ పాత తాలూకా బాధ్యులుగా తాళ్ల భూమేష్ పచ్చిమట్ల శివ గౌడ్




**ఖానాపూర్ జులై 3( ప్రజాజ్యోతి) :** ఖానాపూర్ పాత తాలూకా విశ్వహిందూ పరిషత్ బజరంగ్దళ్ గోరక్షలకు ప్రముఖులుగా నియమించినట్లు జిల్లా సంయోజక్ కాశి వేణి ప్రణయ్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు ఖానాపూర్ కడెం పెంబి దస్తురాబాద్ ప్రకండ గోరక్ష ప్రముఖ్ గా తాళ్ల భూమేష్ బజరంగ్ దళ్ ప్రకాండగా పచ్చిమట్ల శివ గౌడ్లు బాధ్యతలు స్వీకరించారన్నారు ఖానాపూర్ పాత తాలూకాలో నిర్వహించే ప్రతి కార్యక్రమాన్ని గోరక్ష బజరంగ్దళ్ విశ్వహిందూ పరిషత్ల సంరక్షణ ధ్యేయంగా పని చేయాలని ప్రణయ్ కుమార్ కోరారు

**హెచ్చరిక ప్రకటనకు నవరణ**

దయచేసి 27.06.2025న KT&G కార్పొరేషన్ ఈ వార్తాపత్రికలో ప్రచురించిన హెచ్చరిక నోటీసును చూడండి.
నోటీసులోని రెండవ చివరి పేరాలో పేర్కొన్న కేదార యొక్క ఇ-మెయిల్ చిరునామాను goutam.mootha@kedaratrading.com గా ప్రచురించబడినది, దానికి బదులుగా info@kedaratrading.comగా చదువుకోగలరు.

KT&G కార్పొరేషన్
అఖిలేష్ కుమార్ రాయ్ ద్వారా
AZB & భాగస్వాములు,అడ్వకేట్స్ & సాలిసిటర్లు
ప్లాట్ నం.ఎ-8, సెక్టార్-4, నోయిడా 201301
ఇ-మెయిల్ :
akhileshkumar.rai@azbpartners.com

## వనపర్తి మున్సిపాలిటీని ఆదర్శ మున్సిపాలిటీగా మారుద్దాం

- రూ.234 కోట్లతో నియోజకవర్గం అభివృద్ధికి ప్రణాళికలు
- ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి





**వనపర్తి ప్రతినిధి, జులై 03 (ప్రజా జ్యోతి):** వనపర్తి అభివృద్ధి కి కంకణ బద్దులమై పనిచేస్తున్నామని వనపర్తి నియోజకవర్గం శాసనసభ్యులు తూడి మేఘా రెడ్డి అన్నారు. గురువారం ఉదయం ఎమ్మెల్యే మేఘారెడ్డి, ఆర్డీవో తాసిల్దార్ మున్సిపల్ కమిషనర్ తో కలిసి వనపర్తి జిల్లా కేంద్రంలోని వివేకానంద కూడలి నుండి రామాలయం వరకు మార్నింగ్ వాక్ చేపట్టారు. వ్యాపార, వాణిజ్య, సముదాయ యజమానులను అడిగి సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ వనపర్తి నియోజకవర్గం అభివృద్ధి కి అవసరమైన రూ.234 కోట్ల ప్రణాళికల నివేదికలను సీఎం దృష్టి కి తీసుకెళ్లామని తెలిపారు. మూడు సంవత్సరాల వ్యవదిలో ఒక్కొక్కటిగా సమస్యలను పరిష్కరిస్తూ వనపర్తి మునివిపాలిటీని ఆదర్శ్ మున్సిపాలిటీ గా మారుస్తామన్నారు. వనపర్తి జిల్లా కేంద్రంలో రోడ్డు విస్తరణ పనులకు ప్రజలు, వ్యాపారం, వాణిజ్య సముదాయాల యజమానులు సహకరించాలని కోరారు. మూడు నెలలో రూ.50 కోట్లతో 20 సీసీ రోడ్డు పనులను పూర్తి చేసి చరిత్ర సృష్టించామన్నారు. హిందూ స్మశానా వాటిక, రోడ్లు, మంచినీటి సరఫరా, డ్రైనేజీ సమస్యలను పరిష్కరించాలని మున్విపాల్ అధి కారులను ఎమ్మెల్యే సూచించారు. ఈ కార్యక్రమం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, పట్టణ మున్సిపల్ మాజీ కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, ఆర్డీవో సుబ్రహ్మణ్యం, తాశీల్దార్ రమేష్ రెడ్డి, మున్సిపల్ కమీషనర్ వెంకటేశ్వర్లు, మున్విపాలిటీ సిబ్బంది,అర్.అండ్ బీ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలలో వేగం పెంచాలి

- జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్




**నారాయణపేట జిల్లా ప్రతినిది ప్రజాజ్యోతి జులై03:** ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలలో వేగం పెంచాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ సూచించారు. ఇండ్లు మంజూరైన లబ్ధిదారులు వెంట వెంటనే నిర్మాణాలను ప్రారంభిస్తే దశలవారీగా డబ్బులు వారి వారి ఖాతాల్లో జమ అవుతాయని, ఆలస్యం చేస్తే డబ్బులు జమ కావడం కూడా ఆలస్యమే జరుగుతుందన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని 11 వ వార్డులో ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి హౌ సింగ్ అధికారులు వేసిన మార్కింగ్ ను కలెక్టర్ పరిశీలించారు. లబ్ధిదారురాలికి శుభాకాంక్షలు తెలిపారు. ఇంటి నిర్మాణాన్ని మద్యలో ఆపకుండా, ఆలస్యం చేయకుండా త్వరగా పూర్తి చేయాలని సూచించారు. పట్టణంలో మంజూరైన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాల గ్రౌండింగ్ పూర్తి చేసేందుకు మున్సిపల్, హౌసింగ్ అధికారులు ఎక్కడ జాప్యం లేకుండా సమన్వయంతో పని చేయాలన్నారు. అయితే తమ వార్డుకు వచ్చిన కలెక్టర్ తో ఆ వీధికి చెందిన పలువురు మహిళలు నీటి సమస్య తీర్చాలని మొర పెట్టుకున్నారు. స్పందించిన కలెక్టర్ మున్సిపల్ కమిషనర్ ను పిలిచి వెంటనే సమస్యను పరిష్కరించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ పీడీ శంకర్ నాయక్, మున్సిపల్ కమిషనర్ భోగేశ్వర్లు, వార్డు ఆఫీసర్, తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌తోనే దళితుల సమగ్రాభివృద్ధి

- మద్దూర్ కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షుడు సి చంద్రప్ప



**నారాయణపేట జిల్లా ప్రతినిధి ప్రజాజ్యోతి జూలై03:** నారాయణపేట జిల్లా మద్దూరు మండలం అన్ని విధాలుగా అభివృద్ధిలో దూసుకుపోతుంది. కాంగ్రెస్ తోనే దళితుల సమగ్రాభివృద్ధి సాధ్యమని కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు సి.చంద్రప్ప అన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హాయంలో కనీసం ఒక్క డబుల్ బెడ్ రూం ఇవ్వలేదని, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వంలో సీఎం రేవంత్ రెడ్డి పేదల సొంతింటి కలను సాహకారం చేస్తున్నారన్నారు. నిరుపేదలకు ఇందిరమ్మ ఇళ్ల మంజూర్ చేసి సొంతింటి కలను నెరవేరుస్తున్న ఘనత కాంగ్రెస్ కు దక్కుతుందన్నారు. ప్రతీ ఒక్కరు సొంత ఇంటిలోనే జీవించాలన్నదే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమన్నారు. దళితులకు ప్రత్యేక నిధులు కేటాయించడంతో అభివృద్ధి జరుగుతుందన్నారు. సీఎం రేవంత్ రెడ్డి మరియు కాంగ్రెస్ కొడంగల్ నియోజకవర్గ ఇంచార్జ్ తిరుపతిరెడ్డి సహకారంతో మద్దూరు మండలంలో దళిత గిరిజనుల తండాలు అభివృద్ధి, సంక్షేమ పథకాలు దూసుకువెళ్తున్నాయన్నారు.

## ఎన్నికల నియమావళిని తప్పకుండా పాటించండి

- ఈ ఆర్ వో మధుసూదన్





**దేవరకద్ర జులై 3 ప్రజా జ్యోతి** త్వరలో జరిగే ఎన్నికల నియమావళి ని బిఎల్వోలు తప్పకుండా పాటించాలని ఎన్నికల ఈ ఆర్ ఓ మధుసూదన్ అన్నారు. దేవరకద్ర మండల కేంద్రంలో స్థానిక రైతు వేదిక భవనం వద్ద బిఎల్ఓలకు శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫామ్ నెంబర్ 6 ఫామ్ నెంబర్ 7 ఫామ్ నెంబర్ 8 దీనికి సంబంధించి బి ఎల్ ఓ లకు క్లుప్తంగా వివరించారు. ఎన్నికల నియమాల్ని ఎవరు కూడా ఉల్లంఘించారని అందరూ సక్రమంగా పని చేయాలని ఆయన కోరారు. దీనికి సంబంధించి బి ఎల్ వోల పనితీరు ఏ విధంగా ఉన్నది అనే దానిపై వారిని ఎన్నికల ఈ ఆర్ వో కొన్ని ప్రశ్నలు అడిగారు.దానికి వారు సమాధానం చెప్పారు. ఈ కార్యక్రమంలో తాహసిల్దార్ కృష్ణయ్య, ఉప తాహసిల్దార్ దీపిక, ఆర్ ఐ శరత్ నాయక్, సంతోష్, తదితరులు పాల్గొన్నారు.

## జడ్చర్ల మున్సిపాలిటీలో డెంగ్యూ కలకలం..!

- 23వ వార్డులో కేసు నమోదు
- అప్రమత్తమైన వైద్య బృందం మున్సిపల్ శాఖ



**జడ్చర్ల : జూలై 3 (ప్రజా జ్యోతి)** జడ్చర్ల మున్సిపాలిటీలో డెంగ్యూ కలకలం రేపింది మున్సిపాలిటీ పరిధిలో 23వ వార్డులో కేసు నమోదు కావడంతో జడ్చర్ల మున్సిపాలిటీలోని ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్నారు. ప్రతి సంవత్సరం వర్షాకాల ప్రారంభంలో డెంగ్యూ ప్రబలడం జడ్చర్ల మున్సిపాలిటీలో ఆనవాయితీగా మారిందని పట్టణ ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. డెంగ్యూ కేసు నమోదు వైద్య బృందం మున్సిపల్ శాఖ అధికారులు అప్రమత్తమై డెంగ్యూ కేసు నమోదైన 23, వార్డ్ లోని సూపర్ ఫంక్షన్ ఏరియాలో మెడికల్, మున్సిపల్ రాపిడ్ రెస్పాన్స్ టీమ్ డెంగ్యూ కేసు అయిన ఇంటి ని సందర్శించి యాంటీ లార్వల్ , యాంటీ మాస్క్విటో చర్యలు చేపట్టారు.చుట్టూ ముట్టు ఉన్న 100 ఇళ్లలో ఫీవర్ సర్వే నిర్వహించారు.డెంగ్యూ దోమ ఎక్కువ గా ఇంటి పరిసరాలలో ఆగి ఉన్న మంచి నీటి తొట్లలో గుడ్లు పెట్టి వ్యాధి కారకంగా మారుతుంది కాబట్టి ఇంటి పరిసరా ల లో నీరు ఆగ కుండా చూసుకోవాలని ఆ ప్రాంత ప్రజల కు అవగాహన కల్పిస్తూ మీరు నిల్వ ఉన్న వాటిని పారబోస్తూ దోమల నివారణ స్ప్రే చేపట్టారు.ఈ కార్యక్రమం లో జడ్చర్ల పట్టణ వైద్యాధికారి మనుప్రియ మున్సిపల్ చైర్ పర్సన్ ఛైర్పర్సన్ కోనేటి పుష్ప లత, మున్సిపల్ కమిషనర్ లక్ష్మా రెడ్డి, కౌన్సిలర్ ఉ మా శంకర్ గౌడ్ వైద్య బృందం మున్సిపల్ బృందం పాల్గొన్నారు.

## 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరిని ఓటరుగా నమోదు చేయించాలి

- జిల్లా అదనపు కలెక్టర్ లక్ష్మీనారాయణ




**గద్వాల జూలై 03(ప్రజాజ్యోతి ప్రతినిధి):** తప్పులు లేని ఓటరు జాబితాను రూపొందించాలని జిల్లా అదనపు కలెక్టర్ లక్ష్మి నారాయణ అధికారులను ఆదేశించారు. గురువారం స్థానిక ఏం.ఏ.ఎల్.డి కళాశాలలో భారత ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు 79 గద్వాల్ అసెంబ్లీ నియోజకవర్గంలోని బూత్ స్థాయి అధికారుల జాతీయ శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ,కేంద్ర ఎన్నికల సంఘం మార్గదర్శకాలను అనుసరించి గద్వాల్ అసెంబ్లీ నియోజకవర్గ స్థాయిలో జూలై 3వ,తేదీ నుంచి 9వ,తేదీ వరకు బూత్ లెవల్ అధికారులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు.ప్రతి రోజు 50 మంది బిఎల్వోలు ఈ శిక్షణలో పాల్గొంటారని,ఇందులో ఫారం 6(ఓటర్ల నమోదు),ఫారం7(పేర్ల తొలగింపు),ఫారం 8 (వివరాల సవరణ)పై పూర్తి స్థాయిలో అవగాహన కల్పించనునట్లు తెలిపారు.ఎన్నికల ప్రక్రియలో బిఎల్వోలు కీలక పాత్ర పోషిస్తున్నారని,వారు తమ విధులను పూర్తి స్థాయిలో బాధ్యతతో నిర్వహించాలని అన్నారు.ఓటర్ల జాబితాను ముందు ఉంచుకొని వాటిని క్షుణంగా పరిశీలించి ఏదైనా తప్పులు ఉంటే సవరించాలన్నారు.18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరిని ఓటరుగా నమోదు చేయించాలని పేర్కొన్నారు.ఫారం 6 ద్వారా కొత్త ఓటర్ల నమోదు,ఫారం 7ద్వార పేర్ల తొలగింపు,ఫారం 8 ద్వారా వివరాల సవరణలను పకడ్బందీగా నిర్వహించాలని ఆదేశించారు.బిఎల్ఓలు తమ పరిధిలో ఇంటింటి సర్వే నిర్వహించి జాబితాలో తప్పులు లేకుండా సరిదిద్దాలని ఆదేశించారు. ఓటరు జాబితాలో తప్పు ఒప్పులు ఉన్న మార్పులు చేర్పులు ఉ న్న,మరణించిన వారి పేర్లను తొలగించాల్సి ఉన్న వాటిని సరిచూసుకొని ఓటరు జాబితాను సవరించుకోవాలని సూచించారు.సరళమైన ఓటరు జాబితా అందుబాటులో ఉంటే ఎన్నికల సమయంలో ఇబ్బందులు ఉండవని సూచించారు.ఓటరు జాబితా సరి చేసుకోవడంలో బిఎల్వోలు ప్రత్యేక దృష్టి సారించి తగు చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు.ఈ శిక్షణ కార్యక్రమంలో గద్వాల్ తహసీల్దార్ మల్లికార్జున్,మాస్టర్ ట్రైనర్ అశోక్,నరేష్ సీనియర్ అసిస్టెంట్ నగేష్,రెవిన్యూ సిబ్బంది,బూత్ లెవెల్ అధికారులు,పాల్గొన్నారు.

## బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనకు కృషి చేయాలి: కలెక్టర్ విజయేందిర బోయి



**మహబూబ్ నగర్ జూలై 3 ( ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి )** జూలై 1 నుండి జూలై 31 వరకు ఆపరేషన్ ముస్కాన్ కార్యక్రమంలో భాగంగా బాల కార్మికులను గుర్తించేందుకు ఆకస్మిక తనిఖీలు నిర్వహించాలని రెస్క్యూ టీమ్ అధికారులను జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి ఆదేశించారు. గురువారం కలెక్టర్ కార్యాలయంలోని మిని సమావేశ మందిరంలో ఆపరేషన్ ముస్కాన్ పై ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ 18 సంవత్సరాల లోపు వయస్సు గల బాల కార్మికులు పని చేసే ప్రాంతాల్లో వారిని గుర్తించి తీసుకున్న పునరావాస చర్యలపై అధికారులకు జిల్లా కలెక్టర్ పలు సూచనలు చేశారు. ముఖ్యంగా జిల్లాలోని హొటళ్ళు, పూల దుకాణాలు, మెకానిక్ షాపులు, నిర్మాణ రంగం, భిక్షాటన, ఇటుక బట్టీలు, ఇతర చోట్ల, ప్రమాదకర ప్రాంతాలలో పని చేసే అవకాశం ఉన్న ప్రాంతాల్లో బాల కార్మికులను గుర్తించేందుకు మహిళా, శిశు సంక్షేమ శాఖ, బాలల సంరక్షణ అధికారి సమన్వయంతో కలిసి రెస్క్యూ టీమ్ అధికారులు తనిఖీలు నిర్వహించాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ తనిఖీలలో బాల కార్మికులను గుర్తిస్తే వారిని పనిలో నియమించిన వారి పై బాల కార్మిక నిర్మూలన చట్టం 2016 ప్రకారం చట్ట పరమైన చర్యలు తీసుకోవాలని, బాల కార్మికుల పిల్లలను బాలల సంరక్షణ కమిటీ కి అప్పగించి వారి సంక్షేమం కు చర్యలు తీసుకోవాలని సూచించారు. బాలలు పాఠశాల, కళాశాల లో ఉండాలని, పనిలో ఉండవద్దని కలెక్టర్ స్పష్టం చేశారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో, పట్టణ ప్రాంతాల్లో 0 నుండి 14 సంవత్సరాల లోపు, 14 నుండి 18 సంవత్సరాల లోపు బాలలను పని లో పెట్టుకున్నా, వారిని లైంగికంగా వేధించిన అటు వంటి సంఘటనలు బాలల సంరక్షణ అధికారి కి గాని చైల్డ్ లైన్ టోల్ ఫ్రీ నంబర్ 1098 కి సమాచారం అందించాలని అన్నారు. జులై 1 నుండి జులై 31 వరకు వివిధ శాఖల సమన్వయంతో ఆపరేషన్ ముస్కాన్ లో తప్పి పోయిన, నిరాదరణ కు గురైన, పని లో ఉన్న బాల కార్మికులను గుర్తించాలని అన్నారు. గుర్తించిన బాల కార్మికుల సంరక్షణ, వారికి విద్య అందించాలని, క్రమం తప్పకుండా హెల్త్ చెకప్ చేయించాలని జిల్లా కలెక్టర్ అన్నారు. ఈ సమావేశం లో జిల్లా న్యాయ సేవాదికార సంస్థ కార్యదర్శి డి.ఇందిరా, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, అదనపు ఎస్.పి. ఎన్.బి.రత్నం, జిల్లా మహిళా,శిశు సంక్షేమ శాఖ అధికారిణి జరీనా బేగం, జిల్లా మైనారిటీ వెల్ఫేర్ అధికారి శంకరాచారి, బాలల సంరక్షణ కమిటీ చైర్మన్ , డీసీపీఓ, రెస్క్యూ టీమ్ సభ్యులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీలకు జెడ్‌పిహెచ్‌ఎస్ మార్చాల క్రీడాకారిణి ఎంపిక

**కల్వకుర్తి జులై 3 (ప్రజా జ్యోతి):** జూన్ 22వ తేదీన జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల కల్వకుర్తి క్రీడామైదానంలో నాగర్ కర్నూల్ జిల్లా స్థాయి సబ్ జూనియర్ అథ్లెటిక్స్ పోటీలు నిర్వహించడం జరిగినది ఈ జిల్లా స్థాయి అథ్లెటిక్స్ పోటీలలో మార్చాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఏడవ తరగతి క్రీడాకారిని జ్యోష్ణవి ప్రతిభ కనబరిచి ఈనెల 5వ తేదీ నుండి 6 తేదీ వరకు హనుమకొండ జిల్లాలోని జహార్ లాల్ నెహ్రూ స్టేడియంలో జరుగుతున్న 11వ రాష్ట్రస్థాయి సబ్ జూనియర్ అథ్లెటిక్స్ ఛాంపియన్ షిప్ లోనాగర్ కర్నూల్ జిల్లా తరపున ట్రయాథలిన్ అథ్లెటిక్స్ పోటీలలో పాల్గొంటుందని పాఠశాలప్రధానోపాధ్యాయులు సి హెచ్ వెంకటరమణ ఫిజికల్ డైరెక్టర్ యాదయ్య గౌడ్ తెలిపారు రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీలకు ఎంపికైన క్రీడాకారిణిని పాఠశాల ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు అభినందనల తెలియజేశారు




## మున్సిపల్ కమిషనర్‌ను సన్మానించిన బిజెపి నాయకులు



**దేవరకద్ర జులై 3 ప్రజా జ్యోతి** దేవరకద్ర మున్సిపాలిటీకి కొత్తగా పదవి బాధ్యతలు చేపట్టిన కమిషనర్ నరేష్ బాబును గురువారము మండల బిజెపి నాయకులు కార్యాలయంలో శాలువాతో ఘనంగా సన్మానం చేశారు. దేవరకద్ర మున్సిపాలిటీ అభివృద్ధి కోసం తాము అన్ని విధాల సహకారాలు అందిస్తామని నాయకులు చెప్పారు. సన్మానం చేసిన వారిలో మండల అధ్యక్షులు కృష్ణం రాజు, ఓబిసి రాష్ట్ర కార్యదర్శి దేవన్నసాగర్, జిల్లా కార్యదర్శి కొత్త కాపు నారాయణరెడ్డి, చంద్రశేఖర్, రాచాల రాజు, కొండా వెంకటేశ్వర్ రెడ్డి,నాగి రెడ్డి, కెపిఆర్ యూత్ అధ్యక్షుడు, పి రాజు, వాకిటి ఆంజనేయులు, దొడ్ల శ్రీనివాస్ రెడ్డి,బాల్ రాజు, బల్సుపల్లి ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

### ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పనులను పరిశీలించిన కమిషనర్

**దేవరకద్ర జులై 3 ప్రజా జ్యోతి** దేవరకద్ర మున్సిపాలిటీ పరిధిలో చౌదర్పల్లి వార్డు నందు గురువారం నూతన కమిషనర్ నరేష్ బాబు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పనులను అలాగే మురుగునీటి కాలువలు సిసి రోడ్లు మరియు తాగునీటి సరఫరా పనులను ఆయన పరిశీలించారు. పనులు త్వరగా పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. కమిషనర్ వెంట మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షులు హనుమంత రెడ్డి, బాబు, గ్రామస్తులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అడిషనల్ కలెక్టర్‌ను ఘనంగా సన్మానించిన జర్నలిస్టులు




**గద్వాల (ప్రజా జ్యోతి) జులై 03:** జోగులాంబ గద్వాల జిల్లా గద్వాల కలెక్టర్ కార్యాలయంలో జాయింట్ కలెక్టర్గా పనిచేస్తూ జిల్లా అడిషనల్ కలెక్టర్ గా వి.లక్ష్మీనారాయణ కి పదోన్నతి పొందిన శుభ సందర్భంగా గురువారం జర్నలిస్టులు అంత కలిసి శాలువా,పూలమాలతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు కాశపోగు జాన్,ఇస్మాయిల్, ముకుందరావు,వెంకటేష్ గౌడ్,సాషనూర్ విజయ్,లక్ష్మీనారాయణ,చారి,బిజ్వారం ఎస్.తిరుమలేష్,తాటికుంట తిరుమల్,తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెంచేలా కృషి చేయాలి: జిల్లా కలెక్టర్ బిఎం సంతోష్




**గద్వాల జూలై03(ప్రజా జ్యోతి ప్రతినిధి):** ప్రస్తుత విద్యా సంవత్సరంలో అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య గణనీయంగా పెరిగేలా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్ విద్యాశాఖ అధికారులను ఆదేశించారు.గురువారం ఐడీఓసీ కాన్ఫరెన్స్ హాల్ నందు మండల విద్యాశాఖ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.గత సంవత్సరం నుండి ఈ సంవత్సరం వరకు విద్యాశాఖలో అన్ని విభాగాలలోని మార్పులను,పురోగతిని వివరాలను పూర్తిగా విశ్లేషించుకొని తగిన సూచనలు జారీ చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ,ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగుపడిన మౌలిక సదుపాయాలు,ఉత్తీర్ణత, కొత్తగా భర్తీ అయిన ఉపాధ్యాయ ఖాళీలు,నాణ్యమైన విద్యాబోధన,ఉచిత యూనిఫామ్ లు,పాఠ్యపుస్తకాలను రాష్ట్ర ప్రభుత్వం సమకూరుస్తున్న విషయాల గురించి ఇంటింటికి వెళ్లి విద్యార్థులు వారి తల్లిదండ్రులను మోటివేట్ చేస్తూ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో అధిక సంఖ్యలో చేర్పించేందుకు కృషి చేయాలని అన్నారు.ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయులు,విద్యార్థులు 100 శాతం హాజరుండేలా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు.బడిబాట కార్యక్రమం సంబంధించిన రిపోర్టులు అప్డేట్ చేయించి సమర్పించాల్సిందిగా మండల విద్యాధికారులకు ఆదేశించారు.జీరో ఎన్రోల్మెంట్ ఉన్న పూటన్పల్లి,బస్వాపూర్, మిర్జాపూర్,ఏదులగూడెం గ్రామాల్లో నాలుగు ప్రాథమిక పాఠశాలలను ప్రారంభించాలని సూచించారు.ప్రతి విద్యార్థికి యూ డైస్ ప్లస్ లో ఆధార్ నంబర్ నమోదు చేసి,అపార్ ఐడి జెనరేట్ చేయాలని సూచించారు.ఆధార్ కార్డు సమస్యల పరిష్కారానికి ప్రతి మండల విద్యాధికారి,ఈ.డి.యం.తో సమన్వయం చేసుకొని విద్యార్థులందరికీ ఆధార్ నమోదు, సవరణలు త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు.మధ్యాహ్న భోజన పథకంలో విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన పౌష్టికాహారాన్ని అందించాలని ఆదేశించారు. పదవ తరగతిలో ఉత్తీర్ణులైన విద్యార్థులు తప్పనిసరిగా ప్రభుత్వ ఇంటర్మీడియట్ కళాశాలల్లో చేరేలా మండలాల వారీగా పర్యవేక్షించి తగిన చర్యలు తీసుకోవాలని ఇంటర్మీడియట్ అధికారికి ఆదేశించారు.వయోజన మహిళల కోసం ప్రత్యేకంగా(ఉల్లాస్ కార్యక్రమం ద్వారా)ప్రత్యేక తరగతులు నిర్వహించి విద్యను అందరికీ అందించేందుకు ఉద్దేశించిన ఉల్లాస్ మరియు తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ(టాస్)కార్యక్రమాల లక్ష్యాలను చేరుకునేందుకు,స్వయం సహాయక సంఘాల సహకారంతో గ్రామలలో ప్రచారం నిర్వహించి అక్షరాస్యత పెంచే విధంగా కృషి చేయాలి అన్నారు.ఈ సమావేశంలో జిల్లా ఇంటర్మీడియట్ అధికారి హృదయ రాజు,అన్ని మండలాల విద్యాధికారులు,జిల్లా కో ఆర్డినేటర్లు,తదితరులు పాల్గొన్నారు.

# మున్నాళ్ళ ముచ్చటగా మారిన ఇచ్చుల్లపల్లి రోడ్డు










**భీమదేవరపల్లి, జూలై 3 (ప్రజాజ్యోతి) :** మూన్నాళ్ల ముచ్చటగా మారిన కన్నారం ఇచ్చుల్లపల్లి రహదారి. మండలంలోని మల్లారం గ్రామం నుండి ఇచ్చులపల్లి మీదుగా కన్నారంకు నూతన తారు రోడ్డు ప్రభుత్వ నిధులతో వేయగా అది ఎక్కడికి అక్కడే పగిలిపోతుందని మల్లారం గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కాంట్రాక్టర్ల నిర్లక్ష్య నిదర్శనంగా ఈ రోడ్డు కనిపిస్తుందని కాంట్రాక్టర్ పైన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

నూతనంగా ప్రజల సౌకర్యార్థం ఏర్పాటుచేసిన రోడ్డు మూడు రోజులకే ఎక్కడికి అక్కడ పగిలిపోతుందని అదేవిధంగా రోడ్డు ఇరువైపులా మట్టిని కూడా పోయే లేదని రైతులంటున్నారు.

సంబంధిత అధికారులు వెంటనే గుత్తేదారుపై చర్యలు తీసుకొని రోడ్డును మరమ్మతులు చేయాలని కోరారు. రాష్ట్రంలోనే పేరు పొందిన ప్రముఖ కాంట్రాక్ట్ కంపెనీ ఇలా చేయడం సరికాదని గ్రామస్తులు అంటున్నారు.

# పంట కాలువల మరమ్మత్తులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే

## – ఎంపీడీవో కార్యాలయంలో కల్యాణలక్ష్మి చెక్కుల పంపిణి – కోరం కనకయ్య






**బయ్యారం, జులై 3 ప్రజాజ్యోతి :** బయ్యారం మండలంలో పెద్ద చెరువు పంట కాలువల మరమ్మతులకు ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య గురువారం శంకుస్థాపన చేశారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ నాయకులు రేఖ ఉప్పలయ్య తండ్రి రేఖ రామచంద్రయ్య ఇటీవల అనారోగ్యంతో మరణించగా వారి చిత్రపటానికి పూలతో నివాళులు అర్పించారు. అనంతరం బయ్యారం మండల కేంద్రంలో ఎంపీడీవో కార్యాలయంలో ఎమ్మెల్యే కోరం కనకయ్య చేతుల మీదుగా కళ్యాణ లక్ష్మి,షాద్ ముబారక్ చెక్కులు,సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎమ్మెల్యే మాట్లాడుతూ కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ వంటి కార్యక్రమాలను క్రమం తప్పకుండా అమలు చేస్తున్న ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. కళ్యాణ లక్ష్మి, షాద్ ముబారక్ 21 చెక్కులు,సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు 19,మొత్తం 40 మంది లబ్ధిదారులకు 27 లక్షల 16 వేల 936 రూపాయల విలువ గల చెక్కులను పంపిణీ చేశామని తెలిపారు. అనంతరం బిగ్ టీవీ రిపోర్టర్ పిల్లల నరసింహారావును పరామర్శించారు. నిందితులు ఎంతటి వారైనా వదిలి పెట్టొద్దని పోలీస్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ నాగరాజు, ఎంపీడీవో విజయ లక్ష్మి,సోసైటీ చైర్మన్ మూల మధుకర్ రెడ్డి, సింగిల్ విండో డైరెక్టర్ తిరుమల ప్రభాకర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్య ప్రవీణ్ నాయక్, సీఐ రవికుమార్,ఎస్ఐ తిరుపతి, వేల్పుల శ్రీనివాస్, సీతారాం రెడ్డి, తమ్మిశెట్టి వెంకటపతి, రాసమల్ల నాగేశ్వరరావు, ఏనుగుల రాకేష్, నాగరాజు, చెరుకుపల్లి నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

# నానో యురియా వాడకంపై రైతులకు అవగాహన

## మండల వ్యవసాయ అధికారి రాంజీ






**బయ్యారం, జులై 3 ప్రజాజ్యోతి :** మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండల కేంద్రంలోని గురువారం సొసైటీ ఆవరణలో ఏర్పాటు చేసిన నానో యురియా వాడకంపై అవగాహన కార్యక్రమంలో బయ్యారం మండల వ్యవసాయ అధికారి రాంజీ మాట్లాడుతు నానో సాంకేతికత ఎరువుల తయారీలో సరికొత్త విప్లవానికి నాంది పలికిందనీ పంటల సాగులో కీలకమైన యూరియా తయారీలో ఇపుడు నానో టెక్నాలజీ నూతన ఉత్పత్తి చెయ్యడం జరుగుతుందనీ అన్నారు.బస్తాలో పట్టే ఎరువుని కేవలం అరచేతిలో పట్టుకునీ వెళ్లే బాటిల్లో నిక్షిప్తం చేసి రైతుల చెంతకు తీసుకొస్తున్నారన్నారు. యూరియాను గుళికల రూపంలో నుంచి ద్రవరూపంలోకి మార్చడం వల్ల జరిగే ప్రయోజనాలపై జరిగిన కసరత్తు తర్వాత అందుబాటులోకి వచ్చింది నానో యూరియా అర లీటరు(500 ఎంఎల్) బాటిళ్లు ప్రస్తుతం అందుబాటులోకి వచ్చాయి.

**రూ.240 నానో యురియా.ఇది 45కిలోల యూరియా బస్తాకు సమానం :** దీని ధర రూ.240.ఇది 45కిలోల యూరియా బస్తాకు సమానం.45 కిలోల బస్తా తయారీకి రూ.1000లుపైగా ఖర్చవుతుండగా రూ.266.50కు రైతులకు విక్రయించి మిగిలిన మొత్తాన్ని కేంద్రం రాయితీగా అందిస్తోంది. ఈ నేపథ్యంలో యూరియా తయారీలో స్వయంసమృద్ధి సాధించేందుకు నానోయూరియాను ప్రభుత్వం ప్రోత్సహిస్తోందనీ అన్నారు. నానో యూరియాతో ప్రయోజనాలు ఎన్నో ఉన్నాయని అవి నానోయూరియా రవాణా, నిల్వ సులభం.తయారీ తేదీ నుంచి ఏడాది పని చేస్తుంది. పంట ఉత్పాదకతను 8శాతం పెంచుతుంది. కొంత కాలవ్యవధిలో గ్రీన్‌హౌస్ గ్యాస్ ఉద్గారాలను తగ్గించవచ్చనీ అన్నారు. ఈ కార్యక్రమం రైతులు పాల్గొన్నారు.

# రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రటరీగా పనస రాందాస్ గౌడ్



**జనగామ (కొడకండ్ల) జూలై 03 (ప్రజాజ్యోతి) :** రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రటరీ గా పనస రామదాసు గౌడ్ నియామకమయ్యారు. టిపిసిసి రాష్ట్ర అధ్యక్షుడు బి.మహేష్ కుమార్ గౌడ్ ఆదేశానుసారం, రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చల్ల నరసింహ రెడ్డి హైదరబాద్‌లో నివసిస్తున్న, కొడకండ్ల మండలంలోని నరసింగాపురం గ్రామానికి చెందిన పనస రాందాస్ గౌడ్ ను రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రటరీగా నియమిస్తూ గురువారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భగా పనస రాందాస్ మాట్లాడుతూ తనకు పదవి రావడానికి కృషి చేసిన పార్టీ పెద్దలకు ధన్యవాదాలు తెలుపారు.

# బయ్యారం రిపోర్టర్‌పై దాడిని డబ్ల్యూజేఐ తీవ్రంగా ఖండిస్తుంది

## రాష్ట్ర ఉపాధ్యక్షుడు అనిల్ రావు దేశాయ్





**బయ్యారం, జులై 3 ప్రజాజ్యోతి :** బిగ్ టీవి రిపోర్టర్ గా పనిచేస్తున్న పిల్లల నరసింహారావుపై బుధవారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు దాడి చేయడాన్ని డబ్ల్యూజేఐ మహబూబాబాద్ జిల్లా అధ్యక్షుడు నాయిని ఇంద్రారెడ్డి గురువారం తీవ్రంగా ఖండించారు.భౌతిక దాడులకు పాల్పడడం అనేది పిరికిపంద చర్య అని, డబ్ల్యూజేఐ జిల్లా కమిటీ ఈ దాడులను తీవ్రంగా ఖండిస్తుందని,పిల్లల నరసింహారావు పై దాడిచేసిన వారు వెంటనే పోలీసులకు బేషరతుగా లొంగిపోవాలని డబ్ల్యూజేఐ హెచ్చరిస్తోంది.ఇలాంటి దాడులకు పాల్పడే వారిపై పోలీసులు వెంటనే స్పందించి నిందితులపై కేసులు నమోదు చేసి కటకటాల్లోకి పంపించాలని పోలీసు వ్యవస్థ ను వర్కింగ్ జర్నలిస్ట్ ఆఫ్ ఇండియా జిల్లా కమిటీ కోరింది.ఈ సంఘటన పై రాష్ట్ర ఉపాధ్యక్షులు అనిల్ రావు దేశాయ్ న్యాలకొండ ఎప్పటికప్పుడు పరిస్థితిని తెలుసుకొని,ఆ కుటుంబానికి మరింత ధైర్యం నింపాలని,బాధితుడికి ఫోన్ లో పలుకరించి సమస్యను తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో కపిల్, సుమన్ రెడ్డి,రమేష్, రాష్ట్ర నాయకులు అయోధ్య తదితరులు పాల్గొన్నారు.

# గురుకుల మహిళా డిగ్రీ కళాశాల విద్యార్థుల ప్రతిభ





**జనగామ జిల్లా ప్రతినిధి జూలై 03 (ప్రజాజ్యోతి) :** పెంబర్తి మహాత్మ జ్యోతిబాపూలే మహిళా డిగ్రీ కళాశాలలోని ఇద్దరు విద్యార్థులు సెంట్రల్ యూనివర్సిటీ హైదరాబాద్ లో సీట్లు సాధించి, సత్తా చాటారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డా. కె. భాగ్యలక్ష్మి మాట్లాడుతూ కళాశాలలో తృతీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థులకు పీజీ ఎంట్రన్స్, ఇతర ప్రభుత్వ పోటీ పరీక్షలకు ప్రత్యేక శిక్షణ అందిస్తున్నామని, అందులో భాగంగానే శ్రావణి బిజెడ్సి, రమ్య బి. కామ్ సిఏ విద్యార్థులు నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ వారు నిర్వహించిన కామన్ యూనివర్సిటీ ఎంట్రన్స్ టెస్ట్ లో ప్రతిభ కనపరిచి సెంట్రల్ యూనివర్సిటీ హైదరాబాద్ లో సీట్లు సాధించడం ఆనందంగా ఉందని, విద్యార్థుల ఉద్యోగావకాశాలకై జాబ్ మేళా కూడా నిర్వహించబోతున్నామని ప్రిన్సిపాల్ డా.కె. భాగ్యలక్ష్మి తెలిపారు. ఈ సందర్భంగా తెలుగులో ఇద్దరు విద్యార్థులు ప్రతిభ కనపరచ డంతో తెలుగు అధ్యాపకురాలు ఇంద్ర జ్యోతి, అధ్యాపక బృందం హర్షం వ్యక్తం చేశారు.

# అక్రమంగా తరలిస్తున్న గుడుంబా పట్టివేత

## – ఇద్దరు వ్యక్తులపై కేసు నమోదు – వెంకటాపురం ఎస్సై కొప్పుల తిరుపతిరావు



**వెంకటాపురం,జులై 03 (ప్రజాజ్యోతి) :** పొరుగు రాష్ట్రమైన చత్తీస్గడ్ నుండి ప్రభుత్వం నిషేధించిన గుడుంబాను తరలిస్తున్న ఇద్దరు వ్యక్తులను పట్టుకున్నామని వెంకటాపురం ఎస్సై కొప్పుల తిరుపతిరావు పత్రికా ప్రకటన ద్వారా తెలిపారు.ఆయన తెలియజేసిన వివరాలు ఈ ఇలా ఉన్నాయి.మండలంలో గురువారం ఉదయం నమ్మదగిన సమాచారం మేరకు నేను,పిఎస్ఐలు తిరుపతి రెడ్డి,సాయి కృష్ణ,పోలీస్ స్టేషన్ సిబ్బంది సహాయంతో వాహన తనిఖీలు నిర్వహిస్తుండగా హీరో సిటి డీలక్స్ టు వీలర్ బైక్,బజాజ్ ఆటోలో కన్నెబోయిన మల్లేష్ గొల్లగూడెం గ్రామం,వెంకటాపురం మండలం,నిమ్మల మనోజ్ కమలాపురం గ్రామం మంగపేట మండలం అను ఇద్దరు వ్యక్తులు అనుమానాస్పదంగా కనిపించడంతో వారిని ఆపి తనిఖీ చేయగా ఆటోలో 360 లీటర్ల గుడుంబా దొరికిందని,దాని విలువ సుమారు రూ.1లక్షా,44వేలు ఉంటుందని తెలిపారు.ఆటోను దానికి ఎస్కార్ట్ గా ఉపయోగించిన టు వీలర్ బైక్ ను సీజ్ చేసి పట్టుబడ్డ ఇద్దరు వ్యక్తులపై కేసు నమోదు చేయడం జరిగిందని అన్నారు.ఈ సందర్భంగా వెంకటాపురం మండల ప్రజలకు ఆయన హెచ్చరిక జారీ చేశారు.మండలంలోని గ్రామాలలో ఎవరైనా గుడుంబా అమ్మినా,తయారుచేసినా,వాళ్లకు సహకరించినా సంబంధిత వ్యక్తులపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోబడతాయని తెలియజేశారు.

# రైతులు బయో మందులను వాడరాదు, ఏవో గంగాజమున




**శాయంపేట జూలై 3 ప్రజాజ్యోతి :** రైతులు బయో మందుల వాడకం వల్ల పంటలు నష్టపోయే అవకాశం ఉన్నందున ఏ రైతు కూడా బయో మందులను వాడరాదని ఏవో గంగజమున తెలిపారు. గురువారం మండలంలోని నేరేడుపల్లి గ్రామంలో ఉన్నటువంటి మురళీకృష్ణ ఫెర్టిలైజర్స్ అండ్ పెస్టిసైడ్స్ షాపును ఏవో మరియు స్థానిక ఎస్సై పరమేశ్వర్ సిబ్బందితో కలిసి ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఆ యొక్క షాపులో ఎలాంటి అనుమతులు లేని వివిధ రకాల కంపెనీలకు చెందిన బయో మందులను గుర్తించారు. అనుమతి పొందిన స్థలంలో పొరపాటున కూడా బయో మందులను నిలువ చేయరాదు,అమ్మరాదు ఇటువంటి నిబంధనలు ఉల్లంఘించినందుకు గాను బయో మందులను సీజ్ చేసి ఫర్టిలైజర్ యజమానిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు తెలిపారు.వీటి యొక్క విలువ 19,410 రూపాయలు ఉంటుందని తెలిపారు. ఈ సందర్భంగా ఏవో మాట్లాడుతూ రైతులు ఎవరు కూడా బయోమందులను వాడవద్దని బయోమందుల వల్ల పంటలు నష్టపోయే అవకాశం ఉంది కావున ఈ విషయమై రైతులకు ఎన్నో మార్లు అవగాహన సదస్సులు కూడా నిర్వహించామన్నారు. ఫర్టిలైజర్ డీలర్లకు కూడా అనేకమార్లు హెచ్చరికలు జారీ చేశామన్నారు.కాబట్టి రైతులు పొరపాటున కూడా బయో మందులు వాడొద్దన్నారు. డీలర్లు కూడా ఇకమీదట అమ్మటానికి కూడా వీలులేదని డీలర్లను హెచ్చరించారు.

# ఇసుక సరఫరా చేసే గుత్తేదారుల చేతివాటం

## – తహసిల్దార్‌కి వినతి పత్రం




**శాయంపేట జూలై 3 ప్రజాజ్యోతి :** పేదల కోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఇందిరమ్మ గృహ నిర్మాణ కోసం ఇసుక సరఫరా చేస్తూ ధర ఇష్టం వచ్చినట్టుగా పెంచుతున్నారని ఇందిరమ్మ ఇల్లు నిర్మించుకునే పేద ప్రజలు ఇబ్బంది పడుతున్నారని బహుజన సంక్షేమ సంఘం,ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో తాసిల్దార్ సత్యనారాయణ కి వినతి పత్రం అందించారు. ఇందిరమ్మ ఇల్లు నిర్మాణం చేసుకునేటువంటి పేద ప్రజలు ఇసుక తెప్పించుకునే విషయంలో చాలా ఇబ్బందులు పడుతున్నారని బహుజన సంక్షేమ సంఘం ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు మొగ్గం సుమన్, ఎమ్మార్పీఎస్ జిల్లా సీనియర్ నాయకులు అరికిళ్ల దేవయ్య తెలియజేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం కోసం ఇసుక ఫ్రీగా ఇస్తున్నాము అంటుంది, కానీ ఇసుక రవాణా చేసే వారు రవాణా చార్జీల పేరుతో అధికంగా డబ్బులు వసూలు చేస్తున్నారని ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు వాపోతున్నారన్నారు. ఇందిరమ్మ ఇళ్ల కోసం ప్రభుత్వం సరఫరా చేసే ఇసుక ధర ప్రైవేట్ గా కొనుగోలు చేసేటువంటి ఇసుక ధరకు ఎలాంటి తేడా లేదని, ఇష్టం వచ్చినట్టుగా ఇసుక ధరలు పెంచుతున్నారని తెలిపారు. వీరిపై చట్టపరమైన చర్యలు తీసుకుని, ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఇసుక సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బహుజన సంక్షేమ సంఘం హనుమకొండ జిల్లా ఉపాధ్యక్షులు మారెపల్లి విజయ్ కుమార్, మండల అధ్యక్షులు మారేపల్లి సుధాకర్ పాల్గొన్నారు.

# రైతులకు కృతజ్ఞతలు తెలియజేసిన అధ్యక్షులు అలిగిరెడ్డి



**భీమదేవరపల్లి, జూలై 3 (ప్రజాజ్యోతి) :** ఇటీవల జరిగిన సహకార సంఘం ఎన్నికలలో తన ప్యానల్ ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు గాను సంఘ సభ్యులకు కృతజ్ఞతలు తెలియజేసిన మాజీ ఎమ్మెల్యే, సంఘ అధ్యక్షులు అలిగిరెడ్డి ప్రవీణ్ రెడ్డి. గురువారం మండలంలోని కొత్తకొండ, చంటయ్యపల్లి, ధర్మారం గ్రామాలలో సహకార సంఘ రైతులతో బ్యాంక్ అధ్యక్షులు ముఖాముఖి చర్చలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా అధ్యక్షులు ప్రవీణ్ రెడ్డి మాట్లాడుతూ తన ఎన్నిక ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలియజేశారు. సంస్థ పదికాలాలపాటు నిలబడాలంటే రైతులు ఐక్యంగా ఉండాలని దానికి నిదర్శనమే నేటి ఎన్నికల ఏకగ్రీవం అన్నారు. గత నెల16 నుండి జరిగిన ఎన్నికలలో భాగంగా ఎన్నికలు ఏకగ్రీవం కావడంతో బ్యాంకు పరిధిలోని గ్రామాలలో విజయోత్సవ ర్యాలీలను నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నిక కాబడిన అధ్యక్షులు అలిగి రెడ్డి ప్రవీణ్ రెడ్డి, గుర్రాల భాస్కర్ రెడ్డిలను ఆయా గ్రామాల రైతులు ఘనంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో సహకార సంఘ రైతులు పాల్గొన్నారు.

# షెడ్యూల్ కులాల అభివృద్ధి కోసం కేటాయించిన భూమి కబ్జాపై ఎంపీడీవోకు ఫిర్యాదు

## – ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు బెల్లంపల్లి సురేష్ మాదిగ



**భూపాలపల్లి జిల్లా స్టాప్ రిపోర్టర్ జూలై 3 (ప్రజాజ్యోతి) :** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండల కేంద్రంలో అంబేద్కర్ మరియు షెడ్యూల్ కులాల నిర్మాణం కోసం కేటాయించిన భూమిని కబ్జా చేయడం సరికాదని మహనీయులు మనకు హక్కులు కల్పిస్తే వారి పేరున ప్రభుత్వాలు స్థలాలు ఇస్తే మహనీయుల స్థలాలను కబ్జా చేయడం సరికాదని షెడ్యూల్ కులాల అభివృద్ధి కోసం కేటాయించిన భూమిని కబ్జా చేయడం చాలా దుర్మార్గమని గతంలో ఉన్నత అధికారుల దృష్టికి తీసుకు పోయిన ఇప్పటివరకు స్పందించకపోవడం అధికారుల యొక్క పనితీరు ఎలా ఉందో స్పష్టంగా తెలుస్తుందనీ ఇప్పటికైనా అధికారులు స్పందించి షెడ్యూల్ కులాల అభివృద్ధి కోసం కేటాయించిన స్థలాలు కబ్జా చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు బెల్లంపల్లి సురేష్ మాదిగ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యువసేన మండల అధ్యక్షులు మంథని రవితేజ, ఎడపల్లి గ్రామ శాఖ అధ్యక్షులు చేకుర్తి శ్రీనివాస్, సీనియర్ నాయకులు నల్లబుగా ధర్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబానికి 10 వేల రూపాయల ఆర్థిక సహాయం

## – ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి



**రాయపర్తి జూలై 3 ప్రజా జ్యోతి :** రాష్ట్ర మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు గురువారం బీఆర్ఎస్ పార్టీ కార్యకర్త కుటుంబనికి 10,000 రూపాయలు ఆర్థిక సహాయం చేసిన ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్ పరుపాటి శ్రీనివాస్ రెడ్డి వరంగల్ జిల్లా రాయపర్తి మండల కేంద్రానికి చెందిన బీ ఆర్ ఎస్ పార్టీ సోషల్ మీడియా నాయకులు ఐత రవి తల్లి ఐత ఎల్లమ్మ గురువారం ఉదయం ఇంటిలో జారి పడగా కాలుకు గాయమై హన్మకొండ గార్డియన్ హాస్పిటల్లో చికిత్స పొందుతున్న సందర్బంగా, వారిని హాస్పిటల్ లో పరామర్శించి, డాక్టర్ కాలిప్రసాద్ తో మాట్లాడి మేరుగైన వైద్యం చేయాలి అని కోరి, ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్' ఆధ్వర్యంలో 10,000 రూపాయల ఆర్థిక సహాయం అందించిన ఫౌండేషన్ చైర్మన్, బి ఆర్ ఎస్ పార్టీ జిల్లా నాయకుల పరుపటి శ్రీనివాస్ రెడ్డి.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు మునవత్ నర్సింహా నాయక్, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు మండల పార్టీ నాయకులు కర్ర రవీందర్ రెడ్డి, గజావెల్లి ప్రసాద్, రాయపర్తి మాజీ సర్పంచ్ గారే నర్సయ్య, మాజీ ఎంపీటీసీ ఐత రామ్ చందర్, రాయపర్తి గ్రామ పార్టీ అధ్యక్షుడు ముద్రబోయిన సుధాకర్, మండల పార్టీ ముఖ్య నాయకులు పోగులకొండ వేణు, ఎండీ యూసఫ్, సంకినేని ఎల్లస్వామి, చిలువేరు సాయి గౌడ్, ఉబ్బని సింహాద్రి, పెద్దగోని జీవన్, పిరని రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

# గౌడ కులస్తుల సహకార సంఘం ఎన్నికలు




**రాయపర్తి జులై 3 ప్రజాజ్యోతి :** మండలంలోని కొండాపురం గ్రామ గౌడ కుల సహకార సంఘం కుల అధ్యక్షుడిగా తేరాల సదానందంను గౌడ కులస్తులందరూ గురువారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. తేరాల అధ్యక్షుడిగా సదానందం గౌడ్ ఉపాధ్యక్షుడిగా జక్కుల కుమారస్వామి గౌడ్ కార్యదర్శిగా మేడి కుమారస్వామి దొమ్మటి రామ్మూర్తి గౌడ్ చిర్ర శ్రీనివాస్ గౌడ్, బండారి లక్ష్మణ్ గౌడ్ గారు తేరాల యాకయ్య గౌడ్ పెదగోని శేషయ్య గౌడ్ కోల లక్ష్మి ఏకగ్రీవంగా ఎన్నుకోబడిన కుల డైరెక్టర్స్ అందరికి కొండాపురం గౌడ కుల సహకార సంఘం తరఫున శుభాకాంక్షలు తెలియజేస్తు ఉన్నాము.

## ఆదర్శ పాఠశాలలోకి వెళ్లేదెలా..

నిడమనూరు,జూలై 03 (ప్రజాజ్యోతి): మండలంలోని ఆదర్శ పాఠశాల ప్రధాన గేటు ఎదుట మురుగునీరు ప్రవేశం నిలిచిపోయి తీవ్ర దుర్గంధం వెదజల్లుంది. దీంతో విద్యార్థులు పాఠశాలలోకి వెళ్లడానికి తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. మరో వైపు






కొన్ని మీటర్ల దూరంలో ఆదర్శ పాఠశాల హాస్టల్ ఉంది. దీంతో విద్యార్థులు వాసన భరించలేకపోతున్నారు. వర్షం వస్తే మురుగు ప్రవాహం పెరిగిపోయి పాఠశాలలోకి ప్రవాహించే అవకాశం ఉంది. హాస్టల్ మెస్ కూడా పరిసరాల్లోనే ఉంది. పలు కాలనీల్లో నుంచి వచ్చే డ్రెయినేజీ మరుగు,వర్షపు నీరంతా ఆ పాఠశాల ముందునుంచే సమీపంలోని వాగులో కలుస్తాయి. కాల్వకు సీసీ లైనింగ్ లేకపోవడంతో మురుగు అంతా నిలిచిపోయి తీవ్ర దుర్గంధంగా మారింది. ఇప్పటికైన అధికారులు స్పందించి ఈ సమస్యను పరిష్కరించాలని విద్యార్థులు కోరుతున్నారు.

## మృతురాలు కుటుంబానికి ఆర్థిక సహాయం

### స్థానిక ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అడుగుజాడల్లో నడుస్తున్న కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు ఆరేళ్ల సైదులు

మునుగోడు, జూలై,3,(ప్రజాజ్యోతి న్యూస్): మునుగోడు మండల కేంద్రానికి చెందిన మునుగోటి సత్తెమ్మ అనే వృద్ధురాలు గుండెపోటుతో బుధవారం రోజున మరణించారు.ఆమె మరణ



వార్త తెలుసుకుని మృతదేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళు లర్పించి,వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేసారు.దాహన సంస్కారాల ఖర్చు నిమిత్తం ఐదువేల రూపాయల ఆర్థిక సాయం అందించారు.ఈ కార్యక్రమంలో మునుగోడు మాజీ సర్పంచ్ మిర్యాల వెంకన్న,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ముచ్చపోతుల శ్రీనివాస్, మునుగోటి సాయి, అంతయ్య,లింగస్వామి, నరేష్ తదితరులు ఉన్నారు.

## ప్రభుత్వం ఫీజు రియంబర్స్ మెంట్ - స్కాలర్షిప్ లు మంజూరు చేసి విద్యార్థుల భవిష్యత్తును కాపాడాలి

### ప్రగతిశీల యువజన సంఘం పట్టణ కార్యదర్శి పగడాల శివ

భూదాన్ పోచంపల్లి, జులై 03 (ప్రజాజ్యోతి): ప్రభుత్వం ఫీజు రియంబర్స్ మెంట్ – స్కాలర్షిప్ లు వెంటనే మంజూరు చేసి విద్యార్థుల భవిష్యత్తును కాపాడాలని ప్రగతిశీల యువజన సంఘం పట్టణ కార్యదర్శి పగడాల శివ అన్నారు. భూదాన్ పోచంపల్లి మండలంలోని దేశముఖి గ్రామంలోని ఇంజనీరింగ్ కాలేజీలు ప్రగతిశీల




యువజన సంఘం పిడిఎస్యూ ఆధ్వర్యంలో బంద్ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రగతిశీల యువజన సంఘం పట్టణ కార్యదర్శి పగడాల శివ మాట్లాడుతూ రాష్ట్రంలో ఫీజు రియంబర్స్ మెంట్ పథకాన్ని గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిందన్నారు. నేడు అదే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి 18 నెలలు పూర్తి అవుతున్న విద్యార్థులకు ఫీజు రీయింబర్స్మెంట్, స్కాలర్షిప్లు ఇవ్వకుండా కాలయాపన చేస్తుందని దాదాపు 7200 కోట్ల రూపాయలను పెండింగ్ లో ఉంచి పేద బడుగు బలహీన వర్గాల విద్యార్థులను విద్యకు దూరం చేయనుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్యు గోరుగంటి ముత్యాలు లావణ్య దీప్తి లక్ష్మీనారాయణ మహేందర్ రెడ్డి సాయి గణేష్ లోకేష్ శేఖర్ రెడ్డి గణేష్ మౌనిక ఇందు చంద్రయ్య సంధ్య మానస లావణ్య నందిని ప్రసన్న తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటమాడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం

### పెండింగ్లో ఉన్న 7200 కోట్ల ఫీజు రీయింబర్స్మెంట్ వెంటనే విడుదల చేయాలి

### పిడిఎస్యు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం చందర్ రావు, పివైఎల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డి రవి

కోదాడ టౌన్, జూలై 3 (ప్రజా జ్యోతి ): ఇంజనీరింగ్ డిగ్రీ, పీజీ విద్యార్థుల భవిష్యత్తును ప్రశ్నార్థకంగా మారుస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే స్పందించి పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్ మెంట్ విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పిడిఎస్యు) ఆధ్వర్యంలో కోదాడ పట్టణంలోని బాలుర ఉన్నత పాఠశాల నుండి ఆర్డిఓ కార్యాలయం వరకు భారీ ర్యాలీ, ధర్నా నిర్వహించి ఆర్డిఓకు వినతి పత్రం అందించడం జరిగింది.

ఈ సందర్భంగా పిడిఎస్యు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం చందర్ రావు, పివైఎల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డి రవి పాల్గొని మాట్లాడుతూ పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయకపోవడం వలన విద్యార్థుల భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారిందని వారు ఆవేదన వ్యక్తం చేశారు.

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చే ముందు వారి మేనిఫెస్టోలో విద్యార్థుల సమస్యలు పరిష్కరిస్తామని విద్యార్థులకు అండదండగా ఉ ఒంటామని చెప్పి గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం 18 నెలలు గడుస్తున్న విద్యార్థుల ఫీజు రియంబర్స్ మెంట్ గురించి కనీసం మాట్లాడే పరిస్థితి కూడా లేదని వారు అన్నారు. గత టీఆర్ఎస్ ప్రభుత్వం విద్యార్థుల గురించి చూసి చూడనట్లు వివరించడం మూలంగా విద్యార్థులు యువకులు కలిసి టిఆర్ఎస్ ప్రభుత్వానికి బుద్ధి చెప్పారు నేడు అదే విధానాలు కొనసాగిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కూడా విద్యార్థి యువకులు కలిసి రేపు జరగబోయే స్థానిక ఎన్నికల్లో బుద్ధి చెప్పే పరిస్థితి ఏర్పడుతుందని వారు ఈ సందర్భంగా హెచ్చరించారు. విద్యార్థులకు రావాల్సినటువంటి 7200 కోట్ల రూపాయలను విడుదల చేయకుండా అందాల పోటీలకు 200 కోట్లు ఖర్చు పెట్టడానికి నిధులు ఎక్కడి నుంచి వచ్చాయని వారు ప్రశ్నించారు. వెంటనే పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్ మెంట్ వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు లేని పక్షంలో ఆందోళన కార్యక్రమాలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్యు డివిజన్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కామల్ల ఉదయ్, పులి రాఖి, జిల్లా నాయకులు డి వేణు, పిడిఎస్యు డివిజన్ నాయకులు గుండు ఉమేష్, బి యశ్వంత్, నూనె కళ్యాణ్, రాము, విద్యార్థినీ విద్యార్థులు రమ్య, శైలజ, స్పందన, సులోచన, సాహితీ, శ్రీదేవి, తదితర కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.






## విద్యార్థులకు మెన్ ప్రకారమే భోజనం అందించాలి

### -జాయింట్ కలెక్టర్ శ్రీనివాస్

నిడమనూరు,జూలై 03(ప్రజాజ్యోతి): విద్యార్థులకు మెన్ ప్రకారం మధ్యాహ్నం భోజనం అందించాలని నల్లగొండ జాయింట్ కలెక్టర్ జే. శ్రీనివాస్ తెలిపారు.బుధవారం నిడమనూరు మండలంలోని మోడల్ స్కూల్ లో బిఎల్వో లకు స్థానిక ఎన్నికల నిర్వహణపై అవగాహన సదస్సుకు అదనపు కలెక్టర్ (రెవెన్యూ),జే.శ్రీనివాస్ హాజరైయ్యారు .అనంతరం నల్లగొండ ప్రభుత్వ మోడల్ స్కూల్ నిడమనూరు నందు మధ్యాహ్న భోజనాన్ని ఆకస్మిక తనిఖీ చేసి మెన్ ను పరిశీలించారు . అనంతరం విద్యార్థులతో మాట్లాడి మెనూ ప్రకారం మధ్యాహ్న భోజనం పెడుతున్నారా..లేదా మంచిగా భోజనం పెడుతున్నారా లేదా అని విద్యార్థులను అడగి తెలుసుకున్నారు. ఈసందర్భంగా విధ్యార్థులు మాట్లాడుతూ విద్యార్థిని,విద్యార్థుల అందరూ కూడా మెనూ ప్రకారం మధ్యాహ్నం భోజనం వడ్డిస్తున్నారు ... రుచికరమైన వంటలు మంచిగా పెడుతున్నారని జాయింట్ కలెక్టర్ కు తెలియజేశారు.ఆయన వెంట తహశీల్దార్ జంగాల కృష్ణయ్య, ఎన్నికల డిటి మల్లికార్జున్, మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ నిర్మల, స్కూల్ అసిస్టెంట్ శ్రీనివాస్ రెడ్డి, ఆర్ ఐ లు సందీప్, రాజిరెడ్డి, ఆంజనేయలు, పాఠశాల మధ్యాహ్నం భోజనం నిర్వాహకులు, తదితరులు పాల్గొన్నారు.



## బిసి గురుకుల హాస్టల్ మరియు పాఠశాలను తనకి నిర్మించిన స్పెషల్ ఆఫీసర్ కే వెంకయ్య

మునుగోడు, జూలై, 3, (ప్రజా జ్యోతి న్యూస్): మునుగోడు మండల పరిధిలోని కేజీవిపి స్కూలును మరియు కమ్మగూడంలోని బీసీ హాస్టల్ ను మండల స్పెషల్ ఆఫీసర్ మరియు జిల్లా పంచాయతీ అధికారి అయిన కే వెంకయ్య గారు సందర్శించడం జరిగినది. విద్యార్థులను మెనూ ప్రకారం భోజనాలు





పెడుతునారా లేదా అని స్కూల్ యజమాని ఆరా తీసి అడిగి తెలుసుకోవడం జరిగింది మరియు వంటశాల రూమ్లను సందర్శించి ఫుడ్ విషయంలో పిల్లలకు తగిన జాగ్రత్త తీసుకోవాలని ప్రతి ఒక్కరు మెనూ ఫాలో కావాలని సూచించారు అదేవిధంగా స్కూల్లో పిల్లలు ఎంతమంది ఉన్నారని అడిగి తెలుసు కున్నారు ఈ కార్యక్రమంలో మండల ఎంపిడిఓ %వీ%.విజయభాస్కర్ ఎంపీ ఓ స్వరూపారని మరియు పంచాయతీ కార్యదర్శి రాజశేఖర్ రెడ్డి తదితరులు అధికారులు పాల్గొన్నారు.

## వల్లాపురం ఎమ్మార్పీఎస్ గ్రామ కమిటీ ఎన్నిక

నడిగూడెం, జులై 3(ప్రజా జ్యోతి): నడిగూడెం మండలం వల్లాపురం గ్రామ ఎమ్మార్పీఎస్, ఎం.ఎస్.పి నూతన గ్రామ కమిటీ లను ఎన్నిక చేసినట్లు ఎమ్మార్పీఎస్,ఎంఎస్పి రాష్ట్ర నాయకులు యలమర్తి రాము మాదిగ తెలిపారు. గురువారం వల్లాపురం లో జరిగిన ఎమ్మార్పీఎస్ కార్యకర్తల సమావేశంలో నూతన గ్రామ కమిటీని ఎన్నుకున్నారు.

ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు జులై 7న ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవం గ్రామ గ్రామాన ఘనంగా నిర్వహించాలని ఎమ్మార్పీఎస్ కార్యకర్తలను కోరారు. ఎమ్మార్పీఎస్ గ్రామ శాఖ అధ్యక్షులుగా కిన్నెర రఘుపతి, ఎంఎస్పి గ్రామ శాఖ అధ్యక్షునిగా నూకపంగు నాగేందర్ లను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు మొలుగూరి సైదులు మాదిగ ,ఎంఎస్పి మిట్టగలుపుల మోసే మాదిగ , ఎమ్మెస్ఎఫ్ జిల్లా కో కన్వీనర్ పందిటి నవీన్ కుమార్ మాదిగ, విహెచ్పిఎస్ మండల అధ్యక్షుడు నూక పొంగు గురవయ్య, ఎమ్మార్పీఎస్, ఎంఎస్ఎఫ్, ఎంఎస్పి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## బాధిత కార్యకర్త కుటుంబానికి బిఆర్ఎస్ నేత చందర్ గౌడ్ ఆర్థిక చేయుత

ఆత్మకూరు ఎం జూలై 3(ప్రజా జ్యోతి ): ఆత్మకూరు మండల కేంద్రానికి చెందిన గట్టు అశోక్ గత కొన్ని నెలల క్రితం జరిగిన రోడ్డు ప్రమాదంలో తన కుడి కాలు కోల్పోయాడు. ప్రస్తుతం తన కుటుంబ ఆర్థిక పరిస్థితి బాగోలేదని విషయం తెలుసుకున్న బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు బిసు చందర్ గౌడ్ వారి కుటుంబానికి గురువారం రోజున 5,000 రూపాయలు 50 కేజీల బియ్యాన్ని వారి కుటుంబానికి అందించారు.. ఈ కార్యక్రమంలో యాస కవిత ఇంద్ర రెడ్డి కోరే బిక్షపతి బిసు ధనలక్ష్మి సోలిపురం అరుణ ఎండి అజీముద్దీన్ నాతిరాజు రంగ సత్యనారాయణ మాద సత్తయ్య తదితరులు పాల్గొన్నారు



## గురు పౌర్ణమి వేడుకల కరపత్రం ఆవిష్కరణ

కోదాడ రూరల్ జూలై 3 ప్రజా జ్యోతి మండల పరిధిలోని నల్లబండగూడెం గ్రామం సాయిబాబా దేవాలయంలో



ఈనెల 10వ తేదీన నిర్వహించే గురుపౌర్ణమి వేడుకలకు సంబంధించిన కరపత్రాన్ని దేవాలయ చైర్మన్ నలపాటి నరసింహారావు ఆధ్వర్యంలో గురువారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గురు పౌర్ణమి వేడుకలు దేవాలయంలో అంగరంగ వైభవంగా 9, 10 వ తేదీలు రెండు రోజులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆ ఉదయం ఐదు గంటలకు కాగడ హారతి,



5:30 నుండి 6:30 వరకు స్వామివారికి ఆవుపాలు, చందన అభిషేకం కార్యక్రమం. ఏడు గంటలకి అలంకార దర్శనం, 11 గంటలకు గురుపూజ కార్యక్రమం, 12 గంటలకు మధ్యాహ్నం హారతి, 12 గంటల 30 నిమిషాలకు అన్నదాన కార్యక్రమం, సాయంత్రం 6 గంటలకు సంధ్యా హారతి , ఏడు గంటలకి పల్లకి సేవ, ఎనిమిది గంటలకి శేష హారతి కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించాలని కోరారు. దాతలు సహకరించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో నర్రా వెంకటేశ్వరరావు, రామచంద్రరావు, ఏదులాపురం శ్రీనివాసరావు, శరబయ్య, కోళ్లూరి రామారావు, శేషు, సుబ్బారావు,ప్రగడ వెంకటేశ్వరరావు, బట్టు కోటేశ్వరరావు, పూర్ణ, నారాయణరావు, ఈదర వెంకటేశ్వరరావు, శ్రీను, బాలయ్య, అర్చకులు సాయి శర్మ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతులు కల్పించాలని డిమాండ్

నాంపల్లి, జులై, 03(ప్రజాజ్యోతి): ప్రభుత్వ విద్యాలయాలలో మౌలిక వసతులు కల్పించాలని బీజేవైఎం నాంపల్లి మండల అధ్యక్షులు నాంపల్లి సతీష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం మండల కేంద్రంలోని స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్షించి, మధ్యాహ్న భోజనం పరిశీలించారు. విద్యార్ధుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యాశాఖ బడ్జెట్ ను 15 % పెంచుతామని మేనిఫెస్టోలో చెప్పి 7% శాతంకు పరిమితం చేశారు. ప్రైవేట్ స్కూళ్ల ఫీజుల పై నియంత్రణ లేదు.తెలంగాణ రాష్టంలో ప్రభుత్వాలు మారిన విద్యావ్యవస్థ నిర్వీర్యం చేస్తోందని మండిపడ్డారు.ఒక్క ప్రభుత్వ పాఠశాలను అయినా ముఖ్యమంత్రి సందర్శించారా కార్పొరేట్ విద్యా సంస్థలకు కొమ్ము కాస్తున్నారు. స్కూల్ ప్రారంభం నుండి కొంతమంది విద్యార్ధులకు పుస్తకాలు, యూనిఫాంలు అందలేధని, యూనిఫాంలు సైజులు చిన్నగా వస్తున్నాయని విద్యార్ధులు తేలిపారు. ప్రభుత్వ%శీ% వెంటనే పుస్తకాలు, యూనిఫాంలు విద్యార్థి సైజుని బట్టి అంధచేయాలని, ఆహారం పరిశుభ్రంగా ఇవ్వాలని డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమాల్లో బీజేవైఎం మండల ప్రధాన కార్యదర్శి పొలగోని శ్రీకాంత్, నాయకులు నాంపల్లి శివ, నాంపల్లి శంకర్, పంగ లింగస్వామి తదితరులు పాల్గొన్నారు.



## నాగపూర్‌లో వన మహోత్సవం: ఎంపీడీఓ రాజా శ్రీనివాస్




**కమ్మర్‌పల్లి జులై 3,ప్రజా జ్యోతి.** కమ్మర్ పల్లి మండలంలోని నాగపూర్ గ్రామపంచాయతీలో వనమహోత్సవం సందర్భంగా మొక్కలు నాటించే ప్రదేశాన్ని మరియు గత సంవత్సరము కమ్యూనిటీ ప్లాంటేషన్ ప్రదేశాన్ని శుక్రవారం రోజున పరిశీలించనట్లు ఎంపీడీఓ రాజా శ్రీనివాస్ తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల పనుల పురోగతిని పరిశీలించడం జరిగినది. గ్రామపంచాయతీ ఇందిరమ్మ కమిటీ సభ్యులతో మరియు మేస్త్రీలతో సమావేశం ఏర్పాటు చేసి ఇందిరమ్మ ఇండ్ల పనుల ప్రగతిని వేగవంతం చేయుటకు కోరనైనది. అంగన్వాడీ ఆశా వర్కర్లు గ్రామ పంచాయతీ సిబ్బందితో సమావేశం ఏర్పాటు చేసి శుక్రవారం మంగళవారము డ్రైడే నిర్వహించుటకు సీజనల్ వ్యాధులు ప్రబలకుండా చూచుటకు సూచనలు చేయడం జరిగినది నర్సరీని పరిశీలించడం జరిగినది. ఈ కార్యక్రమం లో గ్రామ కార్యదర్శి %న%. సంధ్య, సిబ్బంది, %వస్త్రం% టెక్నికల్ అసిస్టెంట్ మంజూరాణి, ఫీల్డ్ అసిస్టెంట్ రాజేశ్వర్ ఆశలు. పాల్గొన్నారు.



## వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని డాక్టర్ సూచన




**ఇందల్వాయి మండల ప్రజా జ్యోతి న్యూస్** ఇందల్వాయి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోగల 16 ఆరోగ్య ఉప కేంద్రాల యొక్క ఆశా కార్యకర్తల నెలవారి సమీక్ష సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఇందల్వాయి వైద్యాధికారిని డాక్టర్ క్రిస్టినా మాట్లాడుతూ సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని సీజనల్ వ్యాధులు ప్రబలకుండా తగిన జాగ్రత్త తీసుకోవాలని ప్రతి ఆశా కార్యకర్త ప్రతిరోజు ఇంటింటికి తిరిగి ఫీవర్ సర్వే చేయాలని, స్టాప్ డయరియా కార్యక్రమం నిర్వహించాలని, నీటి నిల్వలు లేకుండా ఫ్రైడే డ్రైడే కార్యక్రమాన్ని కచ్చితంగా పగడ్బందీగా నిర్వహించాలని ఆదేశించారు ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవాలా సంఖ్య పెంచాలని బిడ్డ పుట్టిన గంటలోపే తల్లిపాలు తాగించాలని ఆరు నెలల పాటు బిడ్డకు తల్లిపాలు మాత్రమే ఇవ్వాలని తల్లిపాల ప్రాముఖ్యత గురించి తల్లికి వారి కుటుంబ సభ్యులకు తెలియజేయాలని ముర్రుపాల వలన వ్యాధి నిరోధక శక్తి అధికంగా ఉంటుందని బిడ్డకు కనీసం రెండు సంవత్సరముల వరకు తల్లిపాలు ఇవ్వాలని తెలిపారు. తల్లి బిడ్డకు పాలిచ్చినప్పుడు చేతులు శుభ్రపరుచుకోవాలి. బిడ్డ మలమూత్ర విసర్జన తర్వాత చేతులు సబ్బుతో శుభ్రపరుచుకోవాలి. తల్లిపాలు శ్రేష్టమైనవి ఖర్చులేనివి వేడి చేయాలని ఆలోచన అవసరం లేదు కాబట్టి తప్పక బిడ్డకు తరచుగా తల్లిపాలు త్రాగించాలి. బిడ్డ పుట్టిన వెంటనే జీరో డోస్ పోలియో, బీసీజీ,హెపటైటిస్ బి వ్యాక్సిన్ వేయించాలి. ప్రతి అంగన్వాడి కేంద్రంలో స్కూళ్లలో హాస్టల్లో ఓఆర్ఎస్, జింక్ కార్నర్ లను ఏర్పాటు చేయాలని తెలిపారు. ప్రతి నెలలో రెండుసార్లు ప్రతి ప్రభుత్వ పాఠశాలను అంగన్వాడి కేంద్రాన్ని రెసిడెన్షియల్ హాస్టల్ ను సందర్శించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య విస్తరణ అధికారి వై.శంకర్ ఆరోగ్య పర్యవేక్షకులు అక్బర్ అలీ దేవపాలా, ఎమ్.ఎల్.ఎచ్.పి. లు ఆరోగ్య కార్యకర్తలు ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో

### "సే నో టు డ్రగ్స్ "ఎస్ టు లైఫ్ "స్టిక్కర్లను ఆవిష్కరించిన మల్లారెడ్డి




**నిజామాబాదు అర్బన్ ప్రజాజ్యోతి జులై 03:** మత్తుపదార్థాల గురించి ప్రజలకు అవగాహన కల్పించేందుకు లయన్స్ క్లబ్ ఆఫ్ ఇందూర్ ఆద్వర్యంలో రూపొందించిన బ్యానర్ తో పాటు , " సే నో టు డ్రగ్స్ – ఎస్ టు లైఫ్ " స్టిక్కర్లను జిల్లా ప్రోహిబిషన్ %ఛ% ఎక్సైజ్ అధికారి మల్లారెడ్డి గురువారం ఆవిష్కరించారు. ప్రజలెవరూ మత్తుకు బానిస కాకుండా లయన్స్ ఇంటర్నేషనల్ చేపడుతున్న సే నో టు డ్రగ్స్ కార్యక్రమాన్ని ఈ సందర్భంగా ఆయన అభినందించారు.తమ శాఖ ద్వారా లయన్స్ చేపడుతున్న మత్తుపదార్థాల వ్యతిరేక కార్యక్రమాలకు ఎల్లప్పుడూ సహాయ సహకారాలు అందిస్తామని ఈ సందర్భంగా మల్లారెడ్డి చెప్పారు.ఈ కార్యక్రమంలో లయన్స్ జిల్లాడ్రగ్స్ అవగాహన కార్యక్రమాల చైర్మన్ జిల్కర విజయానంద్,లయన్స్ క్లబ్ ఆఫ్ ఇందూర్ అధ్యక్ష కార్యదర్శులు అబ్బాయి లింబాద్రి, పి.రాఘవేందర్, సహాయ కార్యదర్శి జమాల్పూర్ రాజశేఖర్, రీజియన్ పీఆర్వో చింతల గంగాదాస్ తదితరులు పాల్గొన్నారు.

## షిఫ్టింగ్ పర్మిషన్ లేని విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలి: పిడిఎస్‌యు - టిఎస్‌పి డిమాండ్



**బీర్కూర్ బాన్సువాడ ఆర్ సి జులై 03 (ప్రజా జ్యోతి )** ప్రగతి శీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం పి డి ఎస్ యు(ఎస్) తెలంగాణ స్టూడెంట్ పరిషత్ (టి ఎస్ పి) విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో బీర్కూర్ మండల విద్యాధికారి వెంకన్న కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్బంగా పి డి ఎస్ యు (ఎస్) జిల్లా అధ్యక్షులు ఎన్. బాల్ రాజ్, టి ఎస్ పి జిల్లా అధ్యక్షులు మావురం శ్రీకాంత్ లు మాట్లాడుతూ స్థానిక బీర్కూర్ మండల కేంద్రంలో గల ప్రైవేట్ విద్యాసంస్థలు ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా పనిచేస్తున్నాయన్నారు, విద్యా సంస్థలు ఇష్ట రాజ్యాంగ నిబంధనలను తుంగలో తొక్కి మరి విద్యాసంస్థలను కొనసాగిస్తున్నారు. వారి పాఠశాలలను ఉన్న చోటునుండి మరొక చోటుకి మార్చుకుంటూన్నారు. ప్రభుత్వ%శీ% ఒక్క చోటున పర్మిషన్ ఇస్తే, వారు మరొకచోటుకు మార్చుకుంటున్నారన్నారు. పర్మిషన్ ఒక్కదగ్గర విద్యార్థుల అడ్మిషన్స్ ఒక్కదగ్గర వ్యక్తిగతంగానే ఎక్కడ పడితే అక్కడికి మార్చి మార్చి విద్యాసంస్థలను కొనసాగిస్తున్నారు.. మరొక విద్యాసంస్థ అయితే పూర్తిగా రేకుల షెడ్డులో కొనసాగుతుంది అది కూడా ఇప్పుడు శిథిలావస్థకు గురైంది. 400 మంది విద్యార్థులకు ఎప్పుడు ఏ ప్రమాదం వస్తుందో తెలియని పరిస్థితి లో ఉందన్నారు. అంతే కాకుండా ఈ విద్యాసంస్థలకి విద్యార్థులు ఆడుకోవడానికి ఆటస్థలం లేదు, కనీస అవసరాలు తీర్చుకునేందుకు మరుగుదొడ్లు లేవు, తాగడానికి మినరల్ వాటర్ సదుపాయం లేదు, ఫైర్ సెఫ్టి అసలే లేదు. ఈ వర్షాకాలం లో అయితే ఆ స్కూల్స్ లో విద్యార్థులు అడుగేసిన అడుగు తీసిన మొత్తం బురదమాయమై ఉంటాయి. చాలా రకాల ఇబ్బందులు ఈ విద్య సంస్థల్లో చదువుకుంటున్న విద్యార్థులు ఎదుర్కుంటూ, విద్యను కొనసాగిస్తున్నారు. ప్రయివేట్ యాజమాన్యాలు ఈ విద్యాసంస్థల్లో వేల రూపాయలు ఫీజులు వసూలు చేస్తూ,అనర్హత కలిగిన టీచర్లతో విద్య బోధన కొనసాగిస్తూ విద్యార్థుల భవిష్యత్తును అంధకారంలోకి నెట్టివేస్తూన్నారు.కావున ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా కొనసాగిస్తున్న ఈ విద్యాసంస్థలపై తక్షణమే చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా %వీజూూ% కు విజ్ఞప్తి చేశామన్నారు. లేనిపక్షంలో పెద్ద ఎత్తున్న ఉద్యమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు.

# చలో హైదరాబాద్



**ప్రజా జ్యోతి బీర్కూర్ జులై 3.** హైద్రాబాద్ లాల్ బహదూర్ స్టేడియంలో రేపు జరిగే కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సన్నాహక సమావేశంలో బీర్కూర్ మండల కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేయాలనీ పత్రిక సమావేశంలో బీర్కూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బోయిని శంకర్ కోరారు.కార్యకర్తల సన్నాహక సమావేశానికి జాతీయ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లిఖార్జున కర్గె ముఖ్య అతిథి గా పాల్గొంటున్నారని తెలిపారు., తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, తెలంగాణ కాంగ్రెస్ పార్టీ పర్యవేక్షకురాలు మీనాక్షి నటరాజన్, మంత్రులు పాల్గొనే ఈ సమావేశానికి బీర్కూర్ మండలంలోని అన్ని గ్రామాల పార్టీ అధ్యక్షులు, కార్యవర్గ సభ్యులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని కార్యకర్తల సన్నాహక సమావేశం విజయవంతం చేయాలనీ కోరారు. విలేకరుల సమావేశంలో సీనియర్ నాయకులు జిల్లా వీర శైవ లింగాయత్ సమాజ్ అధ్యక్షుడు అంబిలి బస్వరాజ్ పటేల్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ యామ రాములు, నాయకులు వెంకట్, నర్సింగ్ రావు పాల్గొన్నారు.

# సదాశివ నగర్ ఎస్సై బదిలీ

**కామారెడ్డి టౌన్ ప్రజా జ్యోతి న్యూస్ జూన్ 3:** కామారెడ్డి జిల్లా సదాశివ





నగర్ మండల ఎస్సై రంజిత్ బదిలీ అయ్యాడు పని చేసిన ఎస్సై రంజిత్ అధికారులతో పాటు ప్రజల తో పాటు నతాధికారులతో సన్నిహితంగా ఉన్న ప్రజల మన్ననాలు పొంది బదిలీపై వెళున్న ఎస్సై రంజిత్ బాధాకరమని మండల ప్రజలు ఆపోతున్నారు ఈనా బదిలీపై దేవునిపల్లి పోలీస్ స్టేషన్ కు బదిలీపై వెళ్తున్నట్టు సమాచారం.

# బస్సు సౌకర్యం కల్పించండి



**రామారెడ్డి జూలై 3 (ప్రజా జ్యోతి)** రామారెడ్డి మండలం గొల్లపల్లి గ్రామానికి చెందిన విద్యార్థులకు సహస్ర మండల కేంద్రంలో గల మోడల్ స్కూల్ వెళ్లడానికి బస్సు సౌకర్యం కల్పించాలని మరోసారి ఆర్టీసీ సిఐ లింగమూర్తికి గ్రామస్తులు వినతిపత్రం అందజేశారు. గతంలో టీఎంను కలిసి వినతిపత్రం ఇవ్వగా మీతో సర్వే చేయించి బస్సును పంపుతామని చెప్పారని అయినప్పటికీ సర్వే చేయకపోవడం వల్ల విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వెంటనే సర్వే చేసి బస్సు సౌకర్యం కల్పించాలని గ్రామ బిఆర్ఎస్ అధ్యక్షుడు రెడ్డి మల్లేష్, గ్రామస్తులు, తదితరులు కోరారు.

# యువకుడు మిస్సింగ్



**పాల్వంచ ప్రజాజ్యోతి జూలై 3.** పాల్వంచ మండలం పోతారం గ్రామానికి చెందిన నర్సాపురం శ్రీకాంత్ (24) యువకుడు గత నెల క్రితం కుటుంబ సభ్యులకు,ఎవరికి చెప్పకుండా వెళ్లిపోయి తిరిగి రానందున తన తల్లి దేవవ్వ స్థానిక పోలీస్ స్టేషన్లో మిస్సింగ్ కేసు నమోదు చేయడం జరిగిందని ఎస్సై అనిల్ కుమార్ తెలిపారు.

## అథ్లెటిక్ క్రీడాకారులకు బహుమతి ప్రధానోత్సవం



**నిజామాబాదు అర్బన్ ఆర్ సి జులై 03:** నిజామాబాద్ జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జులై 2వ తేదీ నిర్వహించినటువంటి అథ్లెటిక్స్ ఛాంపియన్షిప్ పోటీల్లో భాగంగా గెలుపొందిన అథ్లెట్స్ కు నేడు బహుమతి ప్రధానోత్సవం కార్యక్రమం నాగారంలోని రాజారామ్ స్టేడియంలో నిర్వహించడం జరిగింది అని ప్రధాన కార్యదర్శి రాజా గౌడ్ తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డి వై ఎస్ ఓ పవన్ కుమార్ హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ డివైఎస్ఓ గా బాధ్యతలు చేపట్టిన తర్వాత మొట్టమొదటి కార్యక్రమం ఆటలకు అమ్మ వంటి అథ్లెటిక్స్ కు రావడం చాలా సంతోషంగా ఉందన్నారు. గెలుపొందిన పాఠశాలకు ఛాంపియన్షిప్ ట్రోఫీలను అందజేశారు. బాలుల విభాగంలో మొదటి ఓవరాల్ ఛాంపియన్షిప్ మహాత్మ జ్యోతిబాపూలే మోర్తాడ్ జట్టు కైవసం చేసుకోగా, రెండో ఛాంపియన్షిప్ క్షత్రియ పాఠశాల పెర్కిట్ అందుకుంది, మూడవ ఛాంపియన్షిప్ సిద్ధార్థ పాఠశాల నందిపేట్ సాధించింది . అదేవిధంగా బాలికల విభాగంలో మొదటి ఛాంపియన్షి కేజీబీవీ సిరికొండ సాధించగా, రెండవ ఛాంపియన్షిప్ విజయ హై స్కూల్ నిజామాబాద్ అందుకుంది, మూడవ చాంపియన్షిప్ విద్యా హై స్కూల్ డిచ్పల్లి కైవసం చేసుకుంది. ఈ కార్యక్రమంలో నిజామాబాద్ జిల్లా ట్రస్మా చీఫ్ అడ్వైజర్ మామిడాల మోహన్, టీచర్స్ యూనియన్ బీసీ నాయకులు మురళీకృష్ణ, అసోసియేషన్ సభ్యులు మధు , వ్యాయామ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా నిర్వహించిన ప్రపంచ మెకానిక్ డే



**కామారెడ్డి టౌన్ ప్రజా జ్యోతి న్యూస్ జులై 3:** కామారెడ్డి టూ విలర్ మెకానిక్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మెకానిక్స్ అందరు పాల్గొని మెకానిక్ జెండా ఆవిష్కరణ మరియు కేకు కటింగ్ చేసి సంబరాలు జరుపుకున్నాము. ఇట్టి సందర్భంగా అధ్యక్షులు కిరణ్ మాట్లాడుతూ కామారెడ్డి జిల్లా వ్యాప్తంగా మెకానిక్స్ లా ఐక్యత కోసం పాటుపడతనని అందరిలో అన్ని రకాల సౌకర్యాలు కల్పిస్తానని అన్నారు అలాగే పట్టణ కార్యదర్శి రాజు మాట్లాడుతూ మెకానిక్స్ అంటే ప్రాణం లేని మోటర్ సైకిల్స్ ని ప్రాణం పోసే డాక్టర్ మేము అని అన్నారు ఇట్టి సందర్భంగా మెకానిక్స్ అందరు జై మెకానిక్ మెకానిక్స్ ఐక్యత వర్ధిల్లాలి అని నినాదాలు చేశారుఇట్టి కార్యక్రమంలో శ్యామ్ రావు మాచారెడ్డి శ్రీనివాస్, ధనరాజ్, విష్ణు, విజయ్, సంజీవ్, నిజామాబాద్ రాజన్న, రాజేష్, విజయ్, డిచిపల్లి శ్రీనివాస్, ఇందల్వాయి మనోజ్ ఇంకా జిల్లాలోని పలువురు మెకానిక్స్ పాల్గొన్నారు.

## ఐవిఎఫ్ 12వ వార్షికోత్సవం సందర్భంగా తూప్రాన్‌లో నిర్వహించిన రక్తదాన శిబిరం విజయవంతం

– డాక్టర్ బాలును అభినందించిన ఉప్పల శ్రీనివాస్ గుప్తా




**కామారెడ్డి ప్రజాజ్యోతి టౌన్ జూలై 3.** ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ 12వ వార్షికోత్సవం సందర్భంగా తలసేమియా వ్యాధితో బాధపడుతున్న చిన్నారుల కోసం నిర్వహించిన రక్తదాన శిబిరం విజయవంతమైంది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన ఐవిఎఫ్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ ఉప్పల శ్రీనివాస్ గుప్త, డిసిసి అధ్యక్షులు తూ%శీ%కుంట నర్సారెడ్డి లు మాట్లాడుతూ అన సేమియా వ్యాధితో బాధపడుతున్న చిన్నారుల కోసం నిర్వహించిన రక్తదాన శిబిరంలో రక్తదానం చేసిన రక్తదాతలకు ప్రశంస పత్రాలను,స్టీల్ వాటర్ బాటిల్స్ ను అందజేసి అభినందించడం జరిగింది. చిన్నారుల ప్రాణాలను కాపాడడం కోసం రాష్ట్రవ్యాప్తంగా విజయవంతంగా రక్తదాన శిబిరాలను నిర్వహిస్తున్న ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ బాలు ను అభినందించారు.రక్తదాతలు ప్రాణదాతలే అని తలసేమియా వ్యాధి చిన్నారులకు ప్రతి 15 రోజులకు ఒక యూనిట్ రక్తం అవసరం ఉంటుందని ఆ చిన్నారుల ప్రాణాలను కాపాడడానికి ఐవిఎఫ్ మరిన్ని రక్తదాన శిబిరాలను ఏర్పాటు చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఐవిఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పబ్బ చంద్రశేఖర్, ఐవిఎఫ్ కోశాధికారి కొడిప్యాక నారాయణ,ఐవిఎఫ్ మెదక్ జిల్లా అధ్యక్షులు ఉప్పల నర్సింలు గుప్త,ఐవిఎఫ్ యువజన విభాగం అధ్యక్షులు నీల ప్రవీణ్,మండల అధ్యక్షుడు కొడిప్యాక నాగరాజు, పట్టణ అధ్యక్షుడు ఉప్పల అశోక్, కోశాధికారి మాలే సంతోష్ కుమార్, కామారెడ్డి ఐవి ఎఫ్ సమన్వయకర్త ఎర్రం చంద్రశేఖర్ మరియు ఐవిఎఫ్ సభ్యులు పాల్గొనడం జరిగింది.

## డెస్క్ బెంచెస్ డొనేట్ చేసిన రోటరీ క్లబ్ ఆఫ్ సికింద్రాబాద్

– కార్యక్రమంలో పాల్గొన్న మాజీ కౌన్సిలర్ ఆకుల రూప రవికుమార్




**కామారెడ్డి ప్రజాజ్యోతి టౌన్ జూలై 3.** కామరెడ్డి లో గురువారం ఆరో వార్డు సరంపల్లి ప్రాథమిక పాఠశాల లో రొటరీ క్లబ్ అఫ్ సికింద్రాబాద్ వారు డెస్క్ బెంచెస్ డొనేట్ చేయడం జరిగింది. ఈ సందర్భంగా మాజీ కౌన్సిలర్ ఆకుల రూప రవికుమార్ మాట్లాడుతూ విద్యార్థులు మంచిగా చదువుకొని ఉన్నత స్థాయికి ఎదగాలన్నారు. అలాగే డెస్క్ బెంచెస్ లు డొనేట్ చేసిన రోటరీ క్లబ్ ఆఫ్ సికింద్రాబాద్ వారికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమం లో కొత్తూరి పెద్ద సాయిలు, నిట్టు గంగాధర్ రావ్, బక్కన్నగారి రాజు, ముల్క రాజు, బక్కనగారి హన్మాండ్లు, మామిండ్ల అశోక్, సంగిశెట్టి రాజు, రామాంజనెయులు పాఠశాల ప్రధానోపాధ్యాయులు అనిల్ అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ పొన్నాల సంధ్య,ఉపాధ్యాయులు సుధారాణి, రాజయ్య, శిరీష, యమున విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## నివాసం ఉంటున్న డబల్ బెడ్ రూమ్ ఇండ్లకు తాళాలు వేసిన రెవెన్యూ అధికారులు



**బాన్సువాడ టౌన్ ప్రజా జ్యోతి జూలై 03.** బాన్సువాడ మండలంలోని దేశాయిపేట్ గ్రామంలోని డబల్ బెడ్ రూమ్ ఇండ్లలో నివాసముంటున్న వారి ఇండ్లకు తాళాలు వేయడం సమంజసం కాదని బిజెపి నాయకులు అన్నారు. గురువారం దేశపెట్ గ్రామంలో డబల్ బెడ్ రూమ్ ఇండ్లలో రెవెన్యూ అధికారులు తాళాలు వేసిన విషయమై బిజెపి నాయకులు బాధితులకు అండగా ఉండేందుకు సబ్ కలెక్టర్ కార్యాలయానికి వెళ్లి బాధితుల సమస్యలను సబ్ కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లారు. ఈ సందర్భంగా బిజెపి నాయకులు మాట్లాడుతూ గత ప్రభుత్వంలో డబల్ బెడ్ రూమ్ ఇండ్లను లబ్ధి పొంది గత ఐదు సంవత్సరాలుగా నివాసం లేకున్నా వారి ఇళ్లకు తాళాలు వేయకపోగా, కేవలం ఐదుగురు ఇండ్లలో నివాసముంటున్న వ్యవసాయ పనులు, ఇతర పనుల నిమిత్తం వెళ్లిన వారి ఇండ్లకు సంబంధిత అధికారులు తాళాలు వేయడం సమంజసం కాదన్నారు.ఇప్పటికైనా డబల్ బెడ్ రూమ్ ఇండ్లపై విచారణ చేపట్టాలని సబ్ కలెక్టర్ ను కోరగా ఇండ్లపై తక్షణమే విచారణ చేపడతారని ఆమె బిజెపి నాయకులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు లక్ష్మీనారాయణ బిజెపి అసెంబ్లీ కన్వీనర్ శ్రీనివాస్. మోహన్ రెడ్డి బిజెపి పట్టణ అధ్యక్షులు కోణాల గంగారెడ్డి బిజెపి రూరల్ అధ్యక్షులు మజ్జిగ శ్రీనివాస్ బిజెపి పట్టణ ప్రధాన కార్యదర్శి చిరంజీవి ఉమేష్ మాజీ పట్టణ అధ్యక్షులు తృప్తి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు



### వరుస చోరీలకు పాల్పడుతున్న

# దొంగలను అరెస్ట్ చేసిన పోలీసులు

**- హుస్నాబాద్ ఏసీపీ ఎస్ సదానందం**




**కొమురవెల్లి,జూలై 03,(ప్రజాజ్యోతి)** సిద్దిపేట జిల్లా కొమురవెల్లి మండల కేంద్రంలో వరుస దొంగతనాలకు పాల్పడుతున్న దొంగలను ఎట్టకేలకు పట్టుకొని కేసు నమోదుచేసి రిమాండ్ కు తరలించిన పోలీసులు. ఈ సందర్భంగా హుస్నాబాద్ ఏసీపీ ఎస్ సదానందం చేర్యాల సీఐ ఎల్ శ్రీనివాస్ కొమురవెల్లి ఎస్ఐ రాజు కలిసి మీడియా సమావేశంలో మాట్లాడుతూ వరుసగా దొంగతనాలకు పాల్పడుతున్న నలుగురు వ్యక్తులు బిజిలి సురేష్ కొత్తగూడెం జిల్లా,జంపయ్య, దాసరి అశోక్, ముదగోని సురేష్ లు మహబూబాబాద్ జిల్లాకు చెందిన వారు. నలుగురు ముఠా గా ఏర్పడి హైదరాబాద్ నేరెడీమేట్,వినాయక నగర్ లో కిరాయికి ఉంటూ భక్తుల మాదిరిగా తరచు కొమురవెల్లి కి వచ్చి గదులు అద్దెకు తీసుకొని, భక్తుల మాదిరిగా బొట్టుపెట్టుకొని పగలు రెక్కి నిర్వహించి,తాళం వేసిన ఇండ్లను టార్గెట్ చేసి రాత్రి సమయంలో దొంగతనాలకు పాల్పడ్డట్టు విచారణలో తెలిందన్నారు. నలుగురు వ్యక్తులపై పాత కేసులు ఉన్నాయని,చుట్టు పరిసర ప్రాంతాలలో 18 దొంగతనాలకు పాల్పడ్డట్టు గుర్తించమన్నారు. మరో ఇద్దరు వ్యక్తులు కూజ నర్సయ్య,అంగడి రవి లు పరరిలో ఉన్నట్టు తెలిపారు. పట్టుబడ్డ వారి వద్దనుంచి 9 తులాల బంగారం, 22.5 తులాల వెండి, ఒక ఇనుప రాడ్డు,3 బైకులు, ఒక ఫోన్ రికవరీ చేశామని తెలిపారు. వారిపై కేసు నమోదు చేసి రిమెండ్ కు తరలింస్తాం అన్నారు. చాకచక్యంగా వ్యవహరించి దొంగల ముఠాను పట్టుకున్న కొమురవెల్లి ఎస్ఐ రాజు, కానిస్టేబుల్ రమేష్ ను ఏసీపీ అభినందించారు. ఒక్క సీసీ కెమెరా వంద మంది పోలీసులతో సమానమని,వ్యాపారస్తులు, స్థానికులు సీసీ కెమెరాల ఏర్పాటు చేసుకోవాలని, వాటి ప్రాధాన్యత గురించి తెలిపారు.

# రెస్టారెంట్, డాబా నిర్వాహకులు ప్రత్యేక నిబంధనలు పాటించాలి

**- హొటల్ యాజమాన్యులతో ప్రత్యేక సమావేశం - చిన్నారుల సంరక్షణే ధ్యేయంగా ఆపరేషన్ ముస్కాన్**
**- సీసీ కెమెరాలతో నేరాల నియంత్రణ - అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు**
**- తుప్రాన్ డిఎస్పి నరేందర్ గౌడ్**





**తూప్రాన్ ప్రజా జ్యోతి జులై 3** తూప్రాన్ సబ్ డివిజనల్ లోని అన్ని మండలాల దాబా, రెస్టారెంట్ మరియు హొటల్ యజమానులు, నిర్వాహకులతో తూప్రాన్ డిఎస్పి నరేందర్ గౌడ్ తూప్రాన్ లింగారెడ్డి ఫంక్షన్ హాల్ లో గురువారం ప్రత్యేక సమావేశం నిర్వహించారు. అనంతరం డిఎస్పి నరేందర్ గౌడ్ మాట్లాడుతూ, చట్ట వ్యతిరేక మరియు అసాంఘిక కార్యకలాపాలకు తావిస్తే కఠిన చర్యలు తప్పవని, హొటళ్లలో భద్రతా ప్రమాణాలను పెంపొందించడం, అనుమానస్పద కార్యకలాపాలను గుర్తించడం, నిబంధనలను పక్కాగా అమలు చేయడం వంటి పలు కీలక అంశాలపై చర్చించారు. పబ్లిక్ సేఫ్టీ యాక్ట్ ప్రకారం సీసీ కెమెరాలు హొటల్లో ప్రవేశ మరియు నిష్క్రమణ ద్వారాలు, పార్కింగ్ ప్రాంతాలు ఇతర కీలక ప్రదేశాలలో తప్పనిసరిగా హై క్వాలిటీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలన్నారు. దాబాల్లో అక్రమంగా మద్యం, గంజాయి, డ్రగ్స్ తదితర మత్తు పదార్థాలు విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. ఆపరేషన్ ముస్కాన్ కార్యక్రమంలో భాగంగా బాల కార్మిక వ్యవస్థ సమూల నిర్మూలనకు ప్రతి ఒక్కరు బాధ్యతగా వివరించాలని, బడి ఈడు పిల్లల్ని పనిలో పెట్టుకో రాదని యజమాన్యానికి సూచించారు. అర్ధరాత్రి వరకు దాబాలు రెస్టారెంట్లు మరియు హొటల్ నడపకూడదని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. నిబంధనను ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. అలాగే, చట్టాన్ని ఉల్లంఘించి దాబాలు, రెస్టారెంట్లు నడిపితే అటువంటి రెస్టారెంట్లపై కేసులు నమోదు చేయబడతాయని మరియు వాటి లైసెన్సులు రద్దు చేస్తామన్నారు. రాత్రి 11:30 గంటలలోపు దాబాలు రెస్టారెంట్లు మూసివేయాలని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తూప్రాన్ సీఐ రంగా కృష్ణా,రామాయంపేట సీఐ వెంకటరాజ గౌడ్,నర్సాపూర్ సీఐ జాన్ రెడ్డి,తూప్రాన్ ఎస్ఐ శివనందం నర్సాపూర్ ఎస్సై లింగం,చేగుంట ఎస్ఐ చైతన్య రెడ్డి. తూప్రాన్ పోలీస్ సిబ్బంది, హొటల్ యాజమాన్యులు పాల్గొన్నారు

# కళాకారులను మోసం చేసింది కేసీఆర్ ప్రభుత్వం

**- తెలంగాణ భాష సంస్కృతిక సలహా మండలి సభ్యులు నేర్నాల్ల కిషోర్ ధ్వజం**




**మెదక్ (ప్రజాజ్యోతి ) జులై 03:** తెలంగాణ ఉద్యమ కాలంలో కళాకారులు గత పది సంవత్సరాల నుండి గ్రామ గ్రామాన వెళ్లి తెలంగాణ ఉద్యమ ఆవిష్కృత తెలంగాణ వస్తే బతుకులు మారుతాయని గ్రామ గ్రామాన తిరిగి డప్పు గొంగడి వేసుకొని పాటలు పాడుతూ ప్రజలను ఐక్యం చేస్తే తెలంగాణ వచ్చిన తర్వాత కళాకారులను గుర్తించకుండా అణచి వేతకు గురి చేసిన ఘనత మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ది అని తెలంగాణ భాష సంస్కృతిక సలహా మండలి సభ్యులు నేర్నాల్ల కిషోర్ ఆరోపించారు. గురువారం తెలంగాణ భవన్ లో పోస్టర్లను ఆవిష్కరించారు. అనంతరం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈనెల 13 తేదీన మెదక్ జిల్లా కేంద్రంలో తెలంగాణ భవన్ లో 12 గంటల పాటల పల్లకిలో జిల్లా కళాకారులతో కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమం రాందాస్ చౌరస్తా నుండి కళాకారులు. భారీ ర్యాలీలో బతుకమ్మలు. పోతురాజు. బోనాలు తెలంగాణ సాంస్కృతిక ఉట్టిపడేలా భారీ ర్యాలీ నిర్వహించడం జరుగుతుందన్నారు.. అనంతరం తెలంగాణ భవన్ లో కళాజ్యోతి వెలిగించి కార్యక్రమం మొదలవుతుందన్నారు. ఈ కార్యక్రమాన్ని న్యాయవాదులు, జర్నలిస్టులు, ప్రజాస్వామ్యవాదులు, మేధావులు, రైతులు, మహిళలు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. గత తెలంగాణ ప్రభుత్వంలో కళాకారులను మోసం చేసిందని. గత ప్రభుత్వం 550 మంది కళాకారులను గుర్తించి ఉద్యోగాలు ఇవ్వగా అందులో 300 మంది అక్రమంగా నియమకం చేసారని ఆరోపించారు. అర్హులైన వారిని గుర్తించకుండా మోసం చేసిన ఘనత కేసిఆర్ ప్రభుత్వం దేనని తీవ్రంగా విమర్శించారు. గాంధీభవన్ లో 32 గంటల పాటల పల్లకి కార్యక్రమం నిర్వహించగా మా బాధను కాంగ్రెస్ ప్రభుత్వం. మంత్రులకు వివరించిన వెంటనే ఉద్యోగాలు ఇస్తామని రాష్ట్రంలో అర్హులైన కళాకారులను గుర్తించటం కోసం కమిటీని వేయడం జరిగిందని ఆయన తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడి సంవత్సరన్నర కాలం జరుగుతున్న ఉద్యోగాలు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. తెలంగాణ ఉద్యమ కవి గాయకులు భాషా సాంస్కృతిక శాఖ మండలి సలహాదారులు నేర్నాల కిషోర్, టిపిసిసి కాంగ్రెస్ పార్టీ సేన రాష్ట్ర అధ్యక్షులు చక్రాల రఘున్న, మెదక్ జిల్లా ఉద్యమ కళాకారులు అధ్యక్షులు గుడాల సత్యనారాయణ, ఉపాధ్యక్షులు అల్లీపూర్ రమేష్, సిద్దిపేట జిల్లా అధ్యక్షులు మద్యల నర్సింలు, కళాప్రసాద్ గ్యార యాకన్నా చీకోడ్, సాయిలు, సంగారెడ్డి జిల్లా కళాకారులు రాము, జమ్మికుంట ప్రభాకర్, కల్వకుంట్ల స్వామి, శేఖర్ చారి, భూమయ్య, పాపయ్య, అల్లారం ప్రేమ కుమార్ ,జిల్లా కళాకారులు పాల్గొన్నారు.

# షీ టీమ్స్ సేవలపై విద్యార్థులకు అవగాహన




**వెల్దుర్తి ప్రజా జ్యోతి జూలై 3** వెల్దుర్తి మండలంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో కళాశాల ప్రిన్సిపాల్ బి శ్రీనివాసులు ఆధ్వర్యంలో భరోసా కేంద్రం మరియు షీ టీం పై విద్యార్థులకి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం మహిళలపై జరిగే లైంగిక వేధింపుల పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు పోక్సో యాక్ట్ మరియు చైల్డ్ మ్యారేజ్, మొబైల్ ఫోన్ల వల్ల కలిగే నష్టాల పై అవగాహన సదస్సు నిర్వహించి, పిల్లలకు ఆపద కలిగినప్పుడు సంప్రదించాల్సిన ఫోన్ నెంబర్స్ మరియు ఆపదలో ఉన్న విద్యార్థులకు భరోసా కేంద్రంలో అందించే సేవలు, బాల్య వివాహాల వలన కలిగే నష్టాలను వివరించారు. ఎవరైనా ఇబ్బందులు ఎదురైనప్పుడు సంప్రదించాల్సిన హెల్ప్ లైన్ నెంబర్స్ 100, 1098 కి సంప్రదించాలన్నారు. ఈ కార్యక్రమంలో వెల్దుర్తి పట్టణ ఏఎస్ఐ సాదత్ మియా, షీ టీం గంగామణి, భరోసా కేంద్రం కోఆర్డినేటర్ సౌమ్య, శ్రీలత, లావణ్య కళాశాల లెక్చరర్స్ నర్సింలు , మదన్ మోహన్, స్వామి, మహేష్ ,నాందేవ్, ప్రణవ్, రసజ్ఞ, శ్రీనివాస్, సునీల్, మాలతీదేవి, రేణుకా దేవి, అక్బర్ నాన్ టీచింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

### స్పందన చారిటబుల్

## ట్రస్టు ఆధ్వర్యంలో పుస్తకాలు పంపిణీ




**వెల్దుర్తి ప్రజా జ్యోతి జులై 3** వెల్దుర్తి మండలం అందుగులపల్లి పాఠశాలలో స్పందన చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో గురువారం ఇంగ్లీష్ మీడియం పుస్తకాలను మండల విద్యాధికారి యాదగిరి సమక్షంలో పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు కాపీ రైటింగ్, డ్రాయింగ్, ప్రింట్ స్క్రిప్ట్, కర్సివ్ రైటింగ్, ఎన్విరాన్మెంటల్ సైన్స్ పుస్తకాలను, దాదాపు 50,000/- రూపాయల విలువైన పుస్తకాలను పంపిణీ చేయడం జరిగిందన్నారు. ఈ విలువైన పుస్తకాలను సద్వినియోగం చేసుకోవాలని విద్యార్థులకు, విద్యార్థుల తల్లిదండ్రులకు ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు మహేష్, ఉపాధ్యాయురాలు పద్మ, విద్యార్థులు పాల్గొన్నారు.

# వెల్దుర్తి పాఠశాలలో "భరోసా" కార్యక్రమంపై అవగాహన

**- మండల విద్యాధికారి యాదగిరి - ప్రధానోపాధ్యాయులు సాంబయ్య**





**వెల్దుర్తి ప్రజా జ్యోతి జూలై 3** వెల్దుర్తి ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు సాంబయ్య ఆధ్వర్యంలో భరోసా మరియు షీ టీమ్స్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఇబ్బందుల్లో ఉన్న మహిళలు మరియు బాలికలకు స్థిరమైన మరియు నమ్మకమైన పద్ధతుల ద్వారా సహాయం అందుతుందని, సాంకేతిక ఇంటిగ్రేషన్ ఉపయోగించి అవగాహన కల్పించడం, షీ టీమ్స్ హాట్ స్పాట్ లకు మఫ్టీ లో వెళ్లి ఫోటో లేదా వీడియో ద్వారా చిత్రీకరించే వారిని అరెస్టు చేయడం జరుగుతుందని ఈ సందర్భంగా షీ టీం సభ్యురాలు గంగమని తెలియజేశారు. హింస మరియు లైంగిక వేధింపులకు గురైన పిల్లలు, స్త్రీలు ఇటువంటి వాటి బారిన పడకుండా చూడడమే భరోసా సంస్థ ముఖ్య లక్షణం అని, భరోసా టీ మెంబర్స్ సౌమ్య, శ్రీలత, లావణ్య తెలియజేశారు. ఇంస్టాగ్రామ్ వాట్సాప్ లో మెసేజ్ ను ఓపెన్ చేయకూడదని, చెడు స్నేహం వల్ల చెడిపోతున్నారని, తల్లిదండ్రులకు తెలియకుండా ఫోన్ మాట్లాడకూడదని మండల విద్యాధికారి ఏ యాదగిరి సూచించారు. కలుషితమైన పరిసరాల వల్ల కూడా విద్యార్థులు చెడిపోతున్నారని, మంచి స్నేహితుల సంబంధం ఏర్పరుచుకోవాలని పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి సాంబయ్య తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు వెంకటస్వామి, శ్రీనివాసరావు, చార్లెస్, రాము,నర్సింహా రెడ్డి, అర్చన, వెంకట్ రెడ్డి, జయసుధ,శైలజ పద్మజ,నవనీత, అమూల్య, రాధిక, వాణిశ్రీ, మహేష్,రాజు తదితరులు పాల్గొన్నారు.

# కరెంట్ షాక్‌తో రైతు మృతి

**కౌడిపల్లి ప్రజా జ్యోతి జులై 3** కరెంట్ షాక్ తో రైతు మృతి చెందిన సంఘటన కౌడిపల్లి మండలం కుకుట్లపల్లి శివారులో గురువారం ఉదయం చోటుచేసుకుంది పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం



మండల పరిధిలోని పీర్య తాండా పంచాయతీ పరిధి మాన్యా తండాకు చెందిన చెందిన పాత్లోత్ బన్సీలాల్ (35) గురువారం ఉదయం పొలంలో మందు కొడతానని ఇంట్లో చెప్పి వెళ్లిన బన్సీలాల్ చేరుకొని మోటారు ఆన్ చేయగా బోరు నడవకపోవడంతో కరెంటు సరఫరా నిలిచిపోయిందని గమనించి పక్కనే ఉన్న ట్రాన్స్ఫార్మర్ కు ఫీజు వైర్ వేసే క్రమంలో కరెంట్ షాక్ తగిలి మృతి చెందాడు బన్సీలాల్ కు భార్య సుజాత ఒక కుమారుడు ఉన్నారు. మృతుని భార్య సుజాత ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై రంజిత్ రెడ్డి తెలిపారు. తండాలో యువ రైతు మృతి చెందడంతో విషాదఛాయల్ అమ్ముకున్నాయి.

# నిస్వార్థ సేవకు నిదర్శనం లయన్స్ క్లబ్

**- జోగిపేట లయన్స్‌క్లబ్ 50వ వార్షికోత్సవం: క్లబ్ పాస్ట్ డిస్ట్రిక్ట్ గవర్నర్ జిఆర్ సూర్యరాజ్**





**అందోలు, జూలై 03, (ప్రజా జ్యోతి):** సామాజిక సేవా కార్యక్రమాలు అందిస్తున్న సంస్థలు అనేకమని, వాటిల్లో నిస్వార్థ సేవకు లయన్స్ నిదర్శనమని క్లబ్ పాస్ట్ డిస్ట్రిక్ గవర్నర్ సూర్యరాజ్ జోగిపేట లయన్స్ క్లబ్ 50వ వార్షికోత్సవం సందర్భంగా అన్నారు. నిస్వార్థ సేవలను అందిస్తున్న సామాజిక సంస్థల్లో మచ్చుతునక లయన్స్ క్లబ్ అని క్లబ్ సేవలను కొనియాడారు. అందోలులోని లక్ష్మీనర్సింహ గార్డెన్‌లో జరిగిన జోగిపేట లయన్స్‌క్లబ్ 50వ వార్షికోత్సవ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ఈ కార్యక్రమానికి క్లబ్ అధ్యక్షుడు అల్లె శ్రీకాంత్ అధ్యక్షత వహించారు. ఆయన ప్రసంగిస్తూ 1917వ సంవత్సరంలో ఏర్పడిన లయన్స్ క్లబ్ నేటికి వందల సంఖ్యలో క్లబ్‌లను ఏర్పాటు చేసుకొని లక్షలాది మందికి సేవలను అందిస్తుందన్నారు. సేవకు చిహ్నం లయన్స్‌క్లబ్‌యని అన్నారు. జోగిపేట క్లబ్‌కు చరిత్ర ఉందన్నారు. 50 ఏళ్ళుగా క్లబ్‌ను కొనసాగించడం మూమూలు విషయం కాదని, డాక్టర్ రవీందర్‌గౌడ్ నేతృత్వంలో క్లబ్ ముందుకు సాగుతుందన్నారు. మాజీ గవర్నర్ డాక్టర్ ఎస్.రవీందర్‌గౌడ్ మాట్లాడుతూ లయన్స్‌క్లబ్‌లో ఎక్కువగా కంటికి సంబంధించిన శిబిరాలతోనే ముడిపడి ఉందని, లేనట్లయితే ఎంతో మందికి అంధులయ్యే అవకాశం ఉండేదన్నారు. తనకు కూడా వేలాది మందికి కంటి చూపు ప్రసాదించే అవకాశం లయన్స్‌క్లబ్ ద్వారానే లభించిందన్నారు. విపత్కర పరిస్థితుల్లో ఆపదలు వచ్చినప్పుడు ప్రభుత్వాల కంటే ముందుగానే లయన్స్‌క్లబ్ స్పందించి కోట్లాది రూపాయలు వెచ్చించిన సందర్భాలున్నాయన్నారు. జోగిపేట క్లబ్‌ను డాక్టర్ డీవన్ రెడ్డి స్థాపించారని, ఆయనను ఆదర్శంగా తీసుకొని తాము ముందుకు తీసుకుపోతున్నామన్నారు. నూతన కార్యవర్గం కూడా మంచి కార్యక్రమాలు చేపట్టాలని ఆకాంక్షిస్తున్నట్లు తెలిపారు.

**కొత్త పాలకవర్గ ప్రమాణ స్వీకారం**

జోగిపేట లయన్స్‌క్లబ్ అధ్యక్షుడిగా రవిశేఖర్‌రెడ్డి, ఉపాధ్యక్షులుగా జిఆర్. మధుసూదన్‌రెడ్డి, డాక్టర్ జాన్‌పాల్, కార్యదర్శిగా జీ.సంతోష్‌కుమార్, సహయ కార్యదర్శిగా ఎస్.మాణిక్‌రెడ్డి, కోశాధికారిగా ఎం.మల్లేశం, డైరెక్టర్‌లుగా ఎస్.నారాయణరెడ్డి, డాక్టర్ జి.జగదీశ్వర్, ఎస్.జగన్మోహన్‌రెడ్డి, ఎం.విజయ్‌కుమార్, డాక్టర్ దయానంద్, ఎస్.హరినారాయణ వర్మ, యశ్వంత్‌రెడ్డి, పీఆర్‌ఓ, మార్కెటింగ్ ఎం.పద్మనాభరెడ్డి, మెంబర్‌షిప్ చైర్మన్ ఎ.రాంబాబు, సర్వీస్ చైర్మన్ ఎస్.జగన్మోహన్‌రెడ్డి, క్లబ్ అడ్వయిజర్లు డాక్టర్ అనంతరెడ్డి, యూత్ చైర్మన్ పి.శివశేఖర్, దయాబెటిక్ చైర్మన్ టి.రామకృష్ణ, విజన్ చైర్మన్ ఎం.జగన్మోహన్‌రెడ్డి, హంగర్ చైర్మన్ విఠల్‌రావు తాండ్లేలతో పీడీజీ జీఆర్ సూర్యరాజ్ ప్రమాణస్వీకారం చేయించారు.

**కొత్త సభ్యుల ప్రమాణం**

జోగిపేట క్లబ్ నూతన సభ్యులుగా డాక్టర్ వీరన్న, కొత్త శ్రీనివాస్, జి.మల్లయ్య, మధుసూదన్‌రెడ్డిలచే మాజీ లయన్స్‌క్లబ్ గవర్నర్ జనార్దన్‌రెడ్డి ప్రమాణం చేయించారు. కొత్త సభ్యులుగా చేరిన వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో జీఎల్‌టీ కోఆర్డినేటర్ పద్మావతి, డైరెక్టరీ, డీఎస్‌ఐటీ ఆసుపల్లి శ్రీధర్, రీజియన్ చైర్మన్ అనితారెడ్డి, ఏరియా కోఆర్డినేటర్ ఎ.రాంబాబు, జోన్ చైర్మన్ బుచ్చేశ్ యాదవ్, ప్రోగ్రాం చైర్మన్ నారాయణరెడ్డి, కో చైర్మన్ ఎం.జగన్మోహన్‌రెడ్డి, మాస్టర్ ఆఫ్ సెర్మనీ ఎస్.క్రిష్ణారెడ్డి, ఎస్.జగన్మోహన్‌రెడ్డిలతో క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

# ప్రాణాంతకంగా మారిన కరెంటు స్తంభం

**- భయాందోళనలో ఇంటి యజమాని కుటుంబం - స్పందించని విద్యుత్ అధికారులు**
**- కాలనివాసుల నాయకుల ఆదేశాలతో వేసాం - ట్రాన్స్కో ఏఈ తిరుపతిరెడ్డి**



**రామాయంపేట జూలై 2 (ప్రజజ్యోతి** కొందరి సౌకర్యం కోసం మరొకరి కి ఇబ్బందులు ప్రాణబయం వెంటాడుతుంటే ఆ యజమాని తన ఇంటి ప్రక్కనే వేసిన కరెంటు స్తంభం తొలగించాలంటూ ప్రాధేయపడుతున్నారు. వివరాల్లోకి వేళ్తే రామాయంపేట పట్టణంలోని రాజేంద్రనగర్ సాయిబాబా గుడి వద్ద నివాస గృహాలకు ఏ మాత్రం దగ్గరగా లేకుండా రోడ్డుకు అవలువైపున ఉన్న కరెంటుస్తంభాన్ని తొలగించి ఒక ఇంటి పక్కనే పెద్ద లైను కరెంట్ స్తంభం వేయడంతో దాని వైరులు తన పై అంతస్తులు తాకుతూ అతి దగ్గరలో ఉన్నాయని ఇంటి యజమాని చందా రాములు. మర్కు రాములు అంటున్నారు. పక్కనే బోరు ఉండడంతో ఇంటి యజమానులు భయాందోళనలో కొట్టు మిట్టాలాడుతున్నారు. దానికి రిటైర్డ్. లైన్మెన్ కూడా కచ్చితంగా వేయించారని వారు ఆరోపిస్తున్నారు. కుటుంబానికి పిల్లలకు పై అంతస్తులు వైరులు తలుగుతాయని భయపడుతున్నారు. వర్షాకాలంతో కూడా స్పార్క్ తో ప్రమాదాలు ఏర్పడే ఆస్కారం ఉందని వారు ఆపోతున్నారు. ఈ విషయమై ట్రాన్స్కో ఏఈ తిరుపతి రెడ్డిని వివరాలు అడగగా తాము కాలనీవాసులు స్థానిక నాయకులు చెప్పిన విధంగా చేశామని మళ్లీ వారి యొక్క ఆదేశాలతో మాత్రమే చేయగలమని ఆయన తెలుపుతున్నాడు.

### ప్లాస్టిక్ వాడకాన్ని పూర్తిగా తగ్గించాలని

## లయన్స్ క్లబ్ అధ్యక్షులు సాయి సంగమేశ్వర్



**కల్హే ర్. 3.జులై ట (ప్రజా జ్యోతి.)** సంగారెడ్డి జిల్లాలోని నారాయణఖేడ్ పట్టణంల అన్ని మండల కేంద్రాలలో గ్రామీణ ప్రాంతాలలో వ్యాపార వాణిజ్య దుకాణ సముదాయాల్లో ప్లాస్టిక్ రహిత సమాజం కోసం. వచ్చి తరాల కొరకు కాలుష్య రహిత సమాజం పర్యావరణ పరిసరాల పరిశుభ్రత ప్రకృతి వైవిధ్యాల వికృతితో చెడుగలిగే విధానాలపై అవగాహన ఈ సందర్భంగా ప్లాస్టిక్ కవర్లకు ప్రత్యామ్నాయంగా రూపొందించిన కవర్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో జోన్ చైర్మన్ రాజ్ కుమార్, క్లబ్ సభ్యులు చంద్రశేఖర్, రవికుమార్, యూసుఫ్ పాల్గొన్నారు.

## సీఎం సహాయ నిధి చెక్కు అందజేత



**దౌల్తాబాద్ జులై, 03 (ప్రజాజ్యోతి) :** పేదల ఆరోగ్యానికి సీఎం రేవంత్ రెడ్డి పెద్దపీట వేస్తున్నట్లు కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు బోడి వెంకట్ రెడ్డి అన్నారు. గురువారం రోజు దౌల్తాబాద్ మండలంలోని ఈర్లపల్లి గ్రామానికి చెందిన నాయికోటి.సాయిలు కు సీఎం సహాయ నిధి ద్వారా మంజూరైన 48000 రూపాయల చెక్కును ఆయన అందజేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు బోడి వెంకట్ రెడ్డి మాట్లాడుతూ.... నిరుపేదలకు సీఎం సహాయ నిధి ఒక గొప్ప వరం లాంటిదని, ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని పేదలు ఆరోగ్యానికి గురై ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నప్పుడు వారికి అయ్యే ఖర్చును సీఎం సహాయ నిధి ద్వారా అందించడం పేదల పాలిట వరం లాంటిది అన్నారు.

## రాష్ట్ర ప్రభుత్వ సాంస్కృతిక శాఖ సలహాదారుడు దరువు అంజన్నకు సత్కారం

- సన్మానించిన ప్రజా, జర్నలిస్టు,విశ్వకర్మ సంఘాలు
- ప్రభుత్వానికి నిబద్ధుడనై పనిచేస్తా - దరువు అంజన్న



**కుత్బుల్లాపూర్ జులై 3(ప్రజా జ్యోతి) :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ ఉద్యమకారుడు, ప్రజా సేవకుడు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు దరువు అంజన్నను సాంస్కృతిక శాఖ సలహాదారునిగా నియమించడం పట్ల పలు ప్రజాసంఘాలు హర్షం వ్యక్తం చేశాయి, ఈ సందర్భంగా దరువు అంజన్నను శాలువాతో సత్కరించి ఆయన చేసిన సేవలను మునుముందు చేయబోయే సేవలను గుర్తు చేశారు, గత ప్రభుత్వం ఉద్యమకారులను పట్టించుకోకపోయినా కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం ఉద్యమకారులను ప్రజా కళాకారులను గుర్తించడం హర్షించదగ్గ విషయమని అన్నారు, జగద్గిరిగుట్టలో హెల్పింగ్ హార్ట్స్ సొసైటీ ఆధ్వర్యంలో, జగద్గిరిగుట్ట బస్టాండ్ అంబేద్కర్ విగ్రహం ప్రాంగణంలో జర్నలిస్ట్ ఎమ్మార్పీఎస్ సిపిఐ సంఘాల నాయకులు, గాజులరామారంలో విశ్వకర్మ విజ్ఞాన సమితి నాయకులు అంజన్నను సత్కరించారు, వైద్యరత్న సత్యనారాయణ, హెల్పింగ్ హార్ట్స్ సొసైటీ వ్యవస్థాపకులు విజయ్, సాజిద్ ఎన్ ఎస్ యూ ఐ నాయకులు సాయి పంతులు, నవీనాచార్యులు, శివాజీ, సెల్వరాజ్ శ్యామ్, జర్నలిస్ట్ నాయకులు డప్పు రామస్వామి, తొండ వెంకట్ బాలరాజు సాయిరాజ్ మల్లేష్ రమేష్ ఎమ్మార్పీఎస్ నాయకులు దుర్గన్న, విశ్వకర్మ సేవా సంఘం నాయకులు బ్రహ్మానంద చారి,కృష్ణ చారి, కళాకారుడు తాండూర్ కేశవులు తదితరులు పాల్గొన్నారు.

## హయత్ నగర్ ఎక్సైజ్ స్టేషన్‌లో ద్విచక్ర వాహనాల వేలం


- హయత్ నగర్ ఎక్సైజ్ స్టేషన్ ఇన్స్పెక్టర్ ధనవంత్ రెడ్డి



**అబ్దుల్లాపూర్ మెట్టు జూలై 03 (ప్రజాజ్యోతి) :** హయత్ నగర్ ఎక్సైజ్ స్టేషన్ పరిధిలోని పలు కేసుల్లో నిబంధనలు ఉల్లంఘించి పట్టుబడిన 9 ద్విచక్ర వాహనాలను నిబంధనలకు లోబడి చట్ట ప్రకారం రేపు ఉదయం 11 గంటలకు హయత్ నగర్ ఎక్సైజ్ స్టేషన్ ప్రాంగణంలో వేలం వేయడం జరుగుతుందని ఎక్సైజ్ స్టేషన్ ఇన్స్పెక్టర్ ధనవంత్ రెడ్డి తెలిపారు. మరింత సమాచారం కోసం తనను స్వయంగా కలుసుకోవచ్చునని లేదా 8712658743 ఫోన్ నెంబర్ లలో సంప్రదించవచ్చునని ఆయన తెలిపారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

- సిఎంఆర్ఎఫ్ చెక్కులు అందిస్తున్న ఎమ్మెల్యే శ్రీనివాస్ యాదవ్.



**తిరుమలగిరి జూలై 3 (ప్రజాజ్యోతి) :** అనారోగ్యంతో బాధపడే వారు వైద్యం విషయంలో నిర్లక్ష్యంగా ఉండొద్దని సకాలంలో మెరుగైన చికిత్స తీసుకోవాలని మాజీమంత్రి,సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ కోరారు.గురువారం వెస్ట్ మారేడ్ పల్లిలోని తన కార్యాలయంలో సనత్ నగర్ నియోజకవర్గ పరిధిలోని 27మందికి ముఖ్యమంత్రి సహాయనిధి నుండి మంజూరైన 9.10లక్షల రూపాయల విలువైన ఆర్థిక సహాయం చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు.ఆర్థిక ఇబ్బందుల కారణంగా అనేకమంది వైద్యం విషయంలో అశ్రద్ధ చూపుతున్నారని అన్నారు.అనారోగ్యంతో బాధపడేవారు ఆసుపత్రులలో చేరి ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి ఆర్థిక సహాయం పొంది వైద్య సేవలు పొందాలన్నారు.ఇప్పటికే అనేక మంది ముఖ్యమంత్రి సహాయనిధి నుండి ఆర్థిక సహాయం పొంది ఆరోగ్యవంతులుగా మారారని సంతోషం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో బేగంపేట కార్పొరేటర్ టి.మహేశ్వరి,రాంగోపాల్ పేట మాజీ కార్పొరేటర్ అత్తిలి అరుణ గౌడ్,బిఆర్ఎస్ పార్టీ డివిజన్ అధ్యక్షులు అత్తిలి శ్రీనివాస్ గౌడ్, మవెంకటేషన్ రాజు,ఆకుల హరికృష్ణ,శ్రీనివాస్ గౌడ్,నాయకులు శ్రీహరి,కిషోర్,నాగులు,మహేష్ యాదవ్,లక్ష్మీపతి,ఆరీఫ్,ప్రేమ్ కుమార్,హరిసింగ్ తదితరులు పాల్గొన్నారు. ఎల్ ఓ సి పంపిణీ.... బేగంపేట డివిజన్ లోని బ్రాహ్మణ వాడికి చెందిన కొండమ్మకు చికిత్స కోసం 2లక్షల రూపాయల ఆర్థిక సహాయం మంజూరైంది.ఎమ్మెల్యే తన కార్యాలయంలో ఆర్థిక సహాయం మంజూరు పత్రాన్ని బాధితురాలి కుమారుడు తరుణ్ కు అందజేశారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ టి మహేశ్వరి,నాయకులు శ్రీహరి,ఆరీఫ్ తదితరులు ఉన్నారు.

# ప్రభుత్వ కళాశాలే ఉన్నత విజయాలకు నిలయాలు



**దౌల్తాబాద్ జులై, 03(ప్రజాజ్యోతి) :** దౌల్తాబాద్ మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో "వికారాబాద్ జిల్లా నోడల్ అధికారి శంకర్ నాయక్" అధ్యక్షతన తో కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా శంకర్ నాయక్ మాట్లాడుతూ, కళాశాల అభివృద్ధికి, విద్యార్థులకు అవసరమయ్యే అన్ని వసతులను కల్పించడానికి తాను సిద్ధంగా ఉన్నానని, విద్యార్థులు బాగా చదివి ఉన్నత ఫలితాలు సాధించాలన్నారు. ఇప్పటికే 12మంది అధ్యాపకులను నియమించడం జరిగిందని పేర్కొన్నారు. విద్యార్థులకు విద్యతో పాటుగా, ఆటపాటల్లో కూడా శిక్షణ ఇవ్వాలని అధ్యాపకులకు సూచించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన "తెలంగాణ డిగ్రీ కళాశాలల సంయుక్త కార్యదర్శి (%అఈ%) డా. రాజేందర్ సింగ్ మాట్లాడుతూ, ప్రభుత్వ కళాశాలలే ఉన్నత విజయాలకు నిలయాలని, ప్రభుత్వ కళాశాలలో చదివే మీరు ఉన్నత విజయాలను సాధించాలని విద్యార్థులకు దిశానిర్దేశం చేశారు. పట్టుదల, క్రమశిక్షణ, సమయపాలన ఉంటే సాధించలేనిది లేదని, ఉన్నతమైన భవిష్యత్తుకు చదువే బలమైన ఆయుధమని పేర్కొన్నారు. ప్రభుత్వం మన మండలంలో జూనియర్ కళాశాల మంజూరు చేసి, అనుభవజ్ఞులైన 12 మంది అధ్యాపకులను నియమించడం మన దౌల్తాబాద్ అదృష్టమన్నారు. కావున స్థానిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు, తల్లిదండ్రులు తమ పిల్లలను మన కళాశాలలోనే చేర్పించవలసిందిగా సూచించారు. ప్రభుత్వ జూనియర్ కళాశాల దౌలతాబాద్‌లో ఎంపీసీ, బైపీసి, సిఇసి, హెచ్ఇసి గ్రూపులకు సంబంధించి ఇంగ్లీష్ మరియు తెలుగు మీడియం కోర్సులు



అందుబాటులో ఉన్నాయన్నారు. విద్యార్థులకు, కళాశాలకు అవసరమైనప్పుడు తనవంతు సహాయం అందిస్తానన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ డిగ్రీ కళాశాలల సంయుక్త కార్యదర్శి డా.రాజేందర్ సింగ్, ఇంటర్మీడియట్ జిల్లా విద్యాధికారి శంకర్ నాయక్, దౌల్తాబాద్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీహరిరెడ్డి, రిటైర్డ్ ఎంఈఓ బాబుసింగ్, రిటైర్డ్ హెడ్మాస్టర్ ప్రభాకర్, కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

### క్లినిక్ నుంచి కెమెరా వరకు డాక్టర్ల కోసం

# డాక్టర్ రూపొందించిన వీడియో బూట్ క్యాంప్

**శేరిలింగంపల్లి, జూలై 3 (ప్రజాజ్యోతి) :** జీవితాలను రక్షించేందుకు డాక్టర్లు దశాబ్దం పాటు విద్యాభ్యాసం చేస్తారు. రోజుకు 12 గంటల పనితో ఆరోగ్యం అందిస్తారు. వారి చేతులు ఆరోగ్యం తెస్తాయి, వారి మాటలు మానసిక శాంతిని కలిగిస్తాయి. అయినా, ఈ కాలంలో డాక్టర్లు చాలామంది క్లినిక్ గోడలకే పరిమితమైపోతున్నారు.ఈ రోజుల్లో ప్రజలు ఆరోగ్య సమాచారం కోసం రీల్స్, స్టోరీస్, యూట్యూబ్ వీడియోలను ఆశ్రయిస్తున్నారు. డిజిటల్ నమ్మకాన్ని ఏర్పరుస్తోంది. అలాంటప్పుడు నమ్మకమైన డాక్టర్లు ఈ సంభాషణ నుంచి ఎందుకు దూరంగా ఉంటున్నారు?ఈ పరిస్థితే "క్లినిక్ టు కెమెరా" అనే డాక్టర్ల కోసం ప్రత్యేకంగా రూపొందించిన వీడియో బూట్ క్యాంప్‌కి ప్రేరణ అయింది. డాక్టర్ మణి పవిత్ర, ఓ ఆర్థోడాంటిస్ట్, మహిళా ఆంట్రప్రెన్యూర్ మరియు డిజిటల్ నాయకురాలు, ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఇది డాక్టర్లను కెమెరా ముందు ఆత్మవిశ్వాసంతో మాట్లాడేలా, తమ కథనాలు, అనుభవం, కరుణతో ప్రజలతో జత కట్టేలా ప్రోత్సహిస్తుంది.తాజాగా ముగిసిన మొదటి బూట్ క్యాంప్‌లో భారత్

ఇది ప్రచారం కోసం కాదు సేవ కోసం ఇది అమ్ముకోవడం కోసం కాదు తెలుసుకోవడం కోసం ప్రభావాన్ని సృష్టించడమే లక్ష్యం



నలుమూలల నుంచి 20 మంది డాక్టర్లు పాల్గొన్నారు.అసలైన డాక్టర్లు మాట్లాడకపోతే, ఆన్‌లైన్ లో క్వాక్స్ (నకిలీ వైద్యులు) అర్ధసత్యాలతో భయపెట్టి ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారు. కాబట్టి డాక్టర్లు మాట్లాడాల హృదయపూర్వకంగా, సైన్స్ ఆధారంగా.డాక్టర్ మణి పవిత్ర మాట్లాడుతూ....కళంకిత ఆరోగ్య కంటెంట్ అనేది ప్రపంచంలోనే పెద్ద పెడదారి. ఇన్‌ఫెక్షన్ కన్నా వేగంగా వ్యాపిస్తోంది.వయసైన డాక్టర్లు, 45 ఏళ్లు పైబడినవారు, ఇంకా డిజిటల్ ప్రెజెన్స్ చేయలేకపోతున్నారు. క్లినిక్ నుండి కెమెరా వారి కోసం కూడా.ఇండియన్ కంటెంట్ తయారీకి ఇది గొప్ప అవకాశం. ఇప్పటి వరకు ఆన్‌లైన్ హెల్త్ కంటెంట్‌ను పాశ్చాత్య దేశాలవి ఆధిపత్యం చెలాయిస్తోంది. మన డాక్టర్ల అనుభవాన్ని మన జనాలకు మన భాషలో అందించాలి.ఈ సంవత్సరం చివరికి ముంబయి, బెంగళూరులో కొత్త సెంటర్లు ఏర్పాటు చేయాలని డాక్టర్ మణి పవిత్ర భావిస్తున్నారు. ప్రతి కేంద్రానికి సుమారు 5000 నుంచి 10,000 చదరపు అడుగుల స్థలం అవసరం ఉంటుంది అని ఆమె అన్నారు.

# ప్రాణాన్ని రక్షించి, మాతృత్వాన్ని నిలిపిన మెడికవర్ ఉమెన్ & చైల్డ్ హాస్పిటల్స్




**శేరిలింగంపల్లి, జూలై 03(ప్రజాజ్యోతి) :** అత్యున్నత వైద్య నైపుణ్యం,అంకితభావంతో కూడిన సంరక్షణతో,మెడికవర్ ఉమెన్ %ఇ% చైల్డ్ హాస్పిటల్స్ మరోసారి తన వైద్య శ్రేష్ఠతను నిరూపించుకుంది.35 ఏళ్ల నందిత అనే యువతి, తీవ్రమైన యోని రక్తస్రావంతో,హిమోగ్లోబిన్ స్థాయి కేవలం 3.7 ఎంజి/డిఎల్ గా ఉండగా అత్యవసర విభాగానికి చేరారు. పెద్ద గర్భాశయ ఫైబ్రాయిడ్ కారణంగా, పలు ప్రముఖ ఆసుపత్రులు ఆమెకు గర్భాశయం తొలగించమని సూచించాయి. కానీ మెడికవర్ వైద్య బృందం, మాతృత్వ అవకాశాన్ని కాపాడే మార్గాన్ని ఎంచుకుంది.మెడికవర్‌కు రాకముందు, నందిత పాల్ పరిస్థితి వేగంగా క్షీణించడంతో ఆమెకు ఇప్పటికే 16 యూనిట్ల రక్తం ఎక్కించారు. గర్భాశయ ఫైబ్రాయిడ్ పరిమాణం 10 సీఎంఎస్, స్థానం కారణంగా, ప్రాణాంతక రక్త నష్టాన్ని నివారించడానికి హిస్టెరెక్టమీని సాధారణ చికిత్సగా భావిస్తారు. అయినప్పటికీ, మెడికవర్ శస్త్రచికిత్సా బృందం, డాక్టర్ పృథ్వీ పెరుమ్ (కన్సల్టెంట్ రోబోటిక్ మరియు లాపరోస్కోపిక్ సర్జన్) నేతృత్వంలో, డాక్టర్ అజయ్ వరుణ్ రెడ్డి (సర్జికల్ ఆంకాలజీ), డాక్టర్ శిల్ప (అనస్థీషియా)ల సహకారంతో, అత్యవసర మయోమెక్టమీని (ఫైబ్రాయిడ్‌ను తొలగిస్తూ గర్భాశయాన్ని సంరక్షించే ప్రక్రియ) చేయాలని నిర్ణయించుకుంది. శస్త్రచికిత్స సమయంలో రక్తస్రావాన్ని తగ్గించేందుకు, తాత్కాలిక గర్భాశయ ధమని అడ్డుకునే అధునాతన సాంకేతికతను ఉపయోగించారు.ఈ విధానం అధిక ప్రమాదంలోనూ ఫైబ్రాయిడ్‌ను సురక్షితంగా తొలగించేందుకు సహాయపడింది. మెడికవర్ ఉమెన్ %ఇ% చైల్డ్ హాస్పిటల్స్ గురించి మెడికవర్ ఉమెన్ %ఇ% చైల్డ్ హాస్పిటల్స్ అనేది మహిళలు, పిల్లల ఆరోగ్య సంరక్షణలో విశ్వసనీయతకు నిలయంగా నిలిచింది.ఇది జీవితంలోని ప్రతి దశకు అనుగుణంగా సమగ్ర, ఆధునిక, సాక్ష్యాధార-ఆధారిత వైద్యసేవలను అందిస్తుంది. అత్యుత్తమ వైద్య బృందాలు, ఆధునిక సదుపాయాలతో మెడికవర్, ప్రతి రోగికి శ్రేష్ఠమైన సంరక్షణను అందించడంలో ముందంజలో ఉంది అని అన్నారు.

# మానవతరహా సంభాషణలు స్క్రీన్-రహిత పరస్పర చర్చలు

విప్లవాత్మక బ్రెయిన్స్‌తో ఏఐ బడ్స్‌ను విడుదల చేసిన మివి

**శేరిలింగంపల్లి, జూలై 03 జూలై (ప్రజాజ్యోతి):** భారతీయ వినియోగదారు ఎలక్ట్రానిక్స్ బ్రాండ్ మివి, ప్రపంచ సాంకేతికతలో ఒక పురోగతిని ప్రకటిస్తూ - మివి ఏఐ బడ్స్ ను విడుదల చేసింది. ఇది భావోద్వేగపరంగా తెలివైన ఏఐ ప్లాట్‌ఫామ్‌తో లీనమయ్యే ఆడియోను మిళితం చేస్తోంది. పూర్తిగా భారతదేశంలో రూపొందించబడిన మరియు అభివృద్ధి చేయబడిన ఏఐ బడ్స్ స్క్రీన్-రహిత, సహజ సంభాషణ అనుభవాన్ని అందించటమే కాదు, వినియోగదారులు సాంకేతికతతో సంభాషించే విధానాన్ని కూడా పునర్నిర్వచిస్తోంది. సాంప్రదాయ ఏఐ ప్లాట్‌ఫారమ్‌ల మాదిరిగా కాకుండా, మివి ఏఐ మానవ సహచరుడిలా భావించేలా రూపొందించబడింది. జ్ఞాపక శక్తి, సందర్భ-అవగాహన, వ్యక్తిగతీకరించిన సంభాషణల పునాదిపై నిర్మించబడిన మివి ఏఐ ప్రతి సంభాషణతో అభివృద్ధి చెందుతుంది.






ఈ సంభాషణలు ఉద్యోగ ఆఫర్ గురించి చర్చించడం నుండి ఇంట్లో పిజ్జా తయారు చేయడం వరకు ఉంటాయి.మివి సహ వ్యవస్థాపకులు సిఎంఓ మిధుల దేవభక్తుని మాట్లాడుతూ...మివి ఏఐ తో,మేము కేవలం ఒక ఉత్పత్తిని ప్రారంభించడం లేదు.మానవ-ఏఐ సంభాషణ యొక్క తదుపరి యుగాన్ని మేము నిర్వచిస్తున్నాము.ఇది భారతదేశం యొక్క ఏఐ క్షణం. ప్రపంచం కోసం భారతదేశం నిర్మించిన ప్రపంచ స్థాయి ఆవిష్కరణ.మా ఏఐ బడ్స్ కేవలం తెలివైనవి కాదు.అవి సహజమైనవి, సున్నితమైనవి,మానవ తరహాలో ఉంటాయి.ఇది ఒక ఉత్పత్తి కంటే ఎక్కువ్మ ఇది కనెక్ట్ అవ్వడానికి ఒక కొత్త మార్గానికి నాంది.ఈ విప్లవానికి నాయకత్వం వహించడం మాకు సంతోషంగా వుంది అని అన్నారు.ఆమె మరింతగా చెబుతూ జాతీయ స్థాయిలో ఏఐ అభివృద్ధికి రూ.2,000 కోట్ల పెట్టుబడి పెట్టడానికి కట్టుబడిన మివి యొక్క ఆవిష్కరణ, భారతదేశాన్ని ప్రపంచ ఏఐ రేసులో సరైన ఆటగాడిగా నిలబెట్టింది అని అన్నారు.

# ప్రజా ప్రభుత్వంలో రైతు సంక్షేమానికి పెద్దపీట

- చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య
- రైతులకు కంది విత్తనాలు పంపిణీ చేసిన ఎమ్మెల్యే



**చేవెళ్ల జూలై 03(ప్రజా జ్యోతి) :** ప్రజా ప్రభుత్వంలో రైతు సంక్షేమానికి పెద్దపీట వేస్తుందని రాయితీ పథకాలతో రైతులు అభివృద్ధి చెందాలని చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య అన్నారు. గురువారం చేవెళ్ల మున్సిపల్ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయ ఆవరణలో జాతీయ ఆహార భద్రత మిషన్ 2025 పథకంలో భాగంగా (ఎల్ఆర్ జి 105, ఎల్ఆర్ జి 52) కంది విత్తనాలను రైతులకు ఉచితంగా (మినీ కిట్స్) ను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ...ప్రజా ప్రభుత్వంలో వ్యవసాయానికి, రైతు సంక్షేమానికి పెద్దపీట వేస్తోందని అన్నారు.రైతులు పంటలు పండించి ఆర్థికంగా ఎదగాలన్నదే ప్రభుత్వం యొక్క లక్ష్యమన్నారు. వ్యవసాయ అధికారుల శాస్త్రవేత్తల సూచనలు పాటిస్తూ వ్యవసాయంలో ప్రాధాన్యత ఇవ్వాలని రైతులకు సూచించారు.రైతు సంక్షేమం కోసం అనేక పథకాలు అమలు చేస్తున్నామని, అందులో భాగంగా దేశంలో ఎక్కడా లేనివిధంగా తెలంగాణలో రూ. 2లక్షల రైతు రుణమాఫీ చేయడం జరిగిందన్నారు. అలాగే రైతు భరోసా కింద 9 రోజుల్లో 9000 కోట్లు రైతుల ఖాతాలో వేసిన రైతు ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని అన్నారు. రైతులంతా ఆర్థికంగా బలపడాలనేది సీఎం రేవంత్ రెడ్డి లక్ష్యం అన్నారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల పిఏసిఎస్ చైర్మన్ దేవర వెంకట్ రెడ్డి, డిసిసి ఉపాధ్యక్షుడు ఆగిరెడ్డి, ముడిమ్యాల పిఏసిఎస్ చైర్మన్ గోనె ప్రతాప్ రెడ్డి, మర్పల్లి కృష్ణారెడ్డి, మున్సిపల్ అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్, మండల అధ్యక్షులు వీరేందర్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ గుండాల రాములు, గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ లక్ష్మారెడ్డి ,మాజీ



మార్కెట్ కమిటీ డైరెక్టర్లు జనార్ధన్, నరేందర్, మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గిరిధర్ రెడ్డి, మాజీ సర్పంచులు పడాల ప్రభాకర్, లావణ్య శంకర్, రవీందర్, ప్రభాకర్, మాణిక్యం, మండల వ్యవసాయ శాఖ అధికారి శంకర్ లాల్, వ్యవసాయ విస్తరణ అధికారులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# స్వచ్ఛ ఆటోలను డ్రైవర్‌లకు అందజేసిన పిఎసి చైర్మన్ గాంధీ డిసీ మోహన్ రెడ్డి

**శేరిలింగంపల్లి,జూలై 03 (ప్రజాజ్యోతి):** శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని చందానగర్ సర్కిల్ పరిధిలోని మియాపూర్ మెట్రో స్టేషన్ నుండి బీహెచ్ఈఎల్ చౌరస్తా వరకు, సైబర్ టవర్స్ నుండి హైటెక్స్ వరకు ఇరువైపుల ప్రధాన రహదారులలో పారిశుధ్య నిర్వహణకు కేటాయించిన మొబైల్ శానిటేషన్ టీమ్స్ కు చెందిన 3 స్వచ్ ఆటోలను డీసీ మోహన్ రెడ్డి, ఏఎంఒహెచ్ డాక్టర్ రవి, కార్పొరేటర్ నార్నె శ్రీనివాస రావు తో కలిసి డ్రైవర్ల కి వెహికిల్ తాళం చెవి అందచేసిన పిఎసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ.ఈ సందర్భంగా పిఎసి చైర్మన్ గాంధీ మాట్లాడుతూ...మియాపూర్ మెట్రో స్టేషన్ నుండి బీహెచ్ఈఎల్ చౌరస్తా వరకు సైబర్ టవర్స్ నుండి హైటెక్స్ వరకు ఇరువైపుల ప్రధాన రహదారులలో పారిశుధ్య నిర్వహణకు కేటాయించిన మొబైల్ శానిటేషన్ టీమ్స్ కు చెందిన 3 స్వచ్ ఆటోలను ప్రారంభించుకోవడం చాలా సంతోషకరమైన విషయం అని,పారిశుధ్య నిర్వహణ లో భాగంగా చెత్త సేకరణ కొరకై



చందానగర్ సర్కిల్ పరిధిలోని స్వచ్ ఆటోలను లబ్ధిదారులకు స్వచ్ ఆటోలను అందించడం ఎంతో అభినందనీయమని,ప్రధాన రహదారులలో ఎప్పటికప్పుడు చెత్త చెదారం తొలగించి రోడ్ల ను పరిశుభ్రంగా ఉంచాలని,లబ్ధిదారులకు జీవనోపాధి లభిస్తుంది అని,వారి జీవితాల్లో వెలుగు నింపినట్లు ఉంటుంది అని,అదేవిధంగా ఆటోలు కాలనీ లలో ప్రతి ఇంటి నుండి చెత్త సేకరించి డంప్ యార్డ్ కి తరలిస్తారని, వీధులలో పేరుకుపోయిన చెత్తకుప్పలను కూడా తొలగిస్తారని, స్వచ్ఛ కాలనీలుగా తీర్చిద్దిదటంలో ఎంతో ప్రాముఖ్యత వహిస్తాయి అని, ప్రతి కాలనీ పరిశుభ్రత పాటించినప్పుడే రోగాలను దరిచేరుకుండా చేయగలమని, అన్ని కాలనీలు పరిశుభ్రత పాటించినప్పుడే స్వచ్ హైదరాబాద్ స్వచ్ శేరిలింగంపల్లి గా తీర్చిద్దేందుకు ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని, మన పరిసర ప్రాంతాలను మనం పరిశుభ్రంగా ఉంచుకోవాలని,ప్రతి ఇంట్లో చెత్తను తడి చెత్త, పొడి చెత్తగా వేరు చేసి ఆటో వచ్చినప్పుడు ఆటోవారికి అందివాళ్ళని, పీఏసీ చైర్మన్ గాంధీ తెలియచేసారు.ఈ ఆటోల ను కాలనీలలో సక్రమమైన మార్గంలో ఉపయోగించాలని పిఏసి చైర్మన్ గాంధీ తెలియచేసారు. ఈ కార్యక్రమంలో శానిటేషన్ సూపర్ వైజర్ శ్రీనివాస్ నాయకులు ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్, నర్సింహ గౌడ్, నర్సింహ, నిఖిల్, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీనివాసులు సేవా సంస్థ వారిచే చిన్నారులకు స్కూల్ బుక్స్ పెన్నులు పంపిణీ

జగిత్యాల,జులై3,(ప్రజాజ్యోతి)
జగిత్యాల జిల్లా గాజుల శ్రీనివాస్ వారి మిత్ర బృందం ఆధ్వర్యంలో ధర్మపురి శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి సన్నిధిలో శ్రీనివాసుల సేవా సంస్థ



జగిత్యాల వారి ఆధ్వర్యంలో ఇటీవలే తల్లితండ్రులను కోల్పోయిన చిన్నారులకు స్కూల్ బుక్స్ పెన్నుల బ్యాగులు షూ పంపిణీ చేశారు.ఇట్టి కార్యక్రమంలో గాజుల శ్రీనివాస్, పాక శ్రీనివాస్, భోగ శ్రీనివాస్ లను ఇలాంటి మంచి కార్యక్రమాలు మునుముందు చేయాలని ఆలయ సూపరిండెంట్ కిరణ్ అభినందించారు.
ఇట్టి కార్యక్రమంలో ఆలయ సిబ్బంది భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ షిరిడి సాయిబాబా మందిరంలో ప్రారంభమైన సచ్చరిత్ర పారాయణం

జగిత్యాల్ టౌన్,జూలై 3, (ప్రజాజ్యోతి)
జగిత్యాల పట్టణంలోని శ్రీ షిరిడి సాయిబాబా మందిరంలో గురువారం రోజున సాయి సచ్చరిత్ర పారాయణం అంగరంగ వైభవంగా ప్రారంభమైంది. 2025 జూలై 3 నుండి 2025 జూలై 10 వరకు ఈ



పారాయణం కొనసాగుతుందని సామాజిక కార్యకర్త తవుటు రామచంద్రం తెలిపారు. ప్రతి సంవత్సరం ఆషాడ పౌర్ణమి పురస్కరించుకొని సామూహిక శ్రీ సాయి సచ్చరిత్ర పారాయణం జరుగును అలాగే గురువారం రోజున కూడా 108 మంది భక్తులు సామూహికంగా శ్రీ సాయి సచ్చరిత్ర పారాయణం ప్రారంభించారు. ఉదయం సామూహిక శ్రీ విష్ణు సహస్రనామ పారాయణం, భజనలు, సామూహిక శ్రీ హనుమాన్ చాలీసా పఠ ణం, సామూహిక శ్రీ లలితా సహస్రనామ పారాయణం చేశారు.ఆలయ ప్రధాన అర్చకులు వేణుమాధవాచార్య, ప్రముఖ పండితులు నారాయణ శర్మ, కార్యక్రమాన్ని ప్రత్యేక పూజలతో ప్రారంభించారు. అనంతరం భక్తులందరికీ అన్న ప్రసాదం వితరణ చేశారు.ఈ కార్యక్రమంలో అధ్యక్షులు డాక్టర్ సతీష్ కుమార్, నాగుల కిషన్ గౌడ్, మారకైలాసం, సామాజిక కార్యకర్త తవుటు రామచంద్రం, వొద్దినేని పురుషోత్తం రావు, అయిల్ నేని రా%శీ% కిషన్ రావు, గొల్లపల్లి శ్రీనివాస్ గౌడ్, తౌటు రవిచంద్ర, కంచి కిషన్, సిరపరపు రాజలింగం భక్తులు, మాతలు తదితరులు పాల్గొన్నారు.

## భగవాన్ శ్రీ సత్యసాయి సేవా సమితి ఆధ్వర్యంలో పేదింటి అమ్మాయి చదువుకి చేయూత


జగిత్యాల టౌన్,జూలై 3, (ప్రజాజ్యోతి)
జగిత్యాల పట్టణంలోని సాయినగర్ కి చెందిన మామిడాల చంద్రకళ చిన్న చిన్న ఉద్యోగాలు చేస్తూ ఇద్దరు ఆడపిల్లలను ఉన్నత చదువులు చదివిపిస్తూ వచ్చింది , కానీ ఇప్పుడు తన ఆరోగ్యం క్షీణించడంతో ఉద్యోగం చేసే



పరిస్థితి లేకపోవడంతో ఇంజనీరింగ్ చదువుతున్న తన కూతురు వెన్నెల కాలేజ్ ఫీ కట్టలేక చదువు కొనసాగించలేని పరిస్థితి వచ్చింది. ఆర్థికంగా వెనకబడటంతో ఇళ్ళు గడవడమే కష్టంగా మారిన పరిస్థితిలో వారు మన సత్యసాయి సంస్థ ను ఆశ్రయించగా. అమ్మాయి చదువు కొనసాగించే విధంగా సహాయం చేయమని కోరగా.భగవాన్ శ్రీ సత్యసాయి సేవా సమితి వారు స్పందించి అమ్మాయి ఇంజినీరింగ్ కాలేజీ ఫీజు కి కావలసిన 40,000 రూపాయల నగదు గురువారం రోజున సత్యసాయి మందిరంలో వారికి అందజేశారు.భగవానుని దివ్య అనుగ్రహ ఆశీస్సులు ఈ అమ్మాయిపై వారి కుటుంబంపై అలాగే సహకరించిన భక్తులందరిపై నిండుగా ఉండాలని , స్వామి వారు ఇంట వెంట జంట కంట వుండి నిరంతరం కాపాడాలని మనసారా వేడుకున్నారు.ఈ కార్యక్రమంలో సంస్థ తరపున కన్వీనర్ బట్టు రాజేందర్ , చిటుమల్ల లక్ష్మీనారాయణ , అర్వపెల్లి ఆనంద్ , ఎన్నాకుల అశోక్ , వంగల లక్ష్మీనారాయణ, గుండ అర్చన తదితరులు పాల్గొన్నారు.

## ఇల్లందకుంట నూతన ఎస్సై గా బాధ్యతలు స్వీకరించిన క్రాంతి కుమార్

ఇల్లందకుంట,జూలై03 ( ప్రజాజ్యోతి ):
ఇల్లందకుంట మండల నూతన ఎస్సైగా ఎం క్రాంతి కుమార్ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఎస్సై మాట్లాడుతూ మండలంలో శాంతి భద్రతల పరిరక్షణ కు కృషి చేస్తామన్నారు. యువత ఆన్ లైన్ గేమ్స్, లోన్ ఆప్స్ పట్ల అప్రమత్తంగా ఉండాలని, జలసాలకు అలవాటు పడి అప్పులు చేసి ఆత్మహత్యలు చేసుకోకూడదని సూచించారు.అసాంఘిక కార్యక్రమాలు,మత్తు పదార్థాలు ,జూదం తదితర వాటిపై ప్రత్యేక దృష్టి సారిస్తామన్నారు. రాబోకాలంలో స్థానిక సంస్థలు ఎన్నికల దృశ్యం గ్రామాలలో ప్రజలు సోదర భావంతో మేదలాలని విజ్ఞప్తి చేశారు.వాహనదారుడు రోడ్డు భద్రత నియమాలు పాటించాలని, అత్యవసర సమయంలో 100 కి ఫోన్ చేయాలని ప్రజలకు ఏదైనా సమస్య ఉంటే నేరుగా పోలీస్ స్టేషన్ వచ్చి ఫిర్యాదు చేయాలని అన్నారు.



## గోశాల అక్రమాలపై చర్యలు తీసుకొని మాకు న్యాయం చేయండి.

### కోర్టు రిలీజ్ ఆర్డర్ పట్టుకొని వస్తే గోశాల వద్ద ఎవరూ లేరు

### జూలపల్లి మండల కోనారావుపేట రైతుల ఆవేదన.

సుల్తానాబాద్, జులై 3(ప్రజా జ్యోతి):

జూలపల్లి మండలం కోనారావుపేట గ్రామానికి చెందిన రైతులమైన మేము వ్యవసాయ పనులు ప్రారంభం కావడంతో మాకు దున్నుకోవడానికి ఎద్దులు లేకపోవడంతో ఆసిఫాబాద్ జిల్లా కౌటాల మార్కెట్ కు జూన్ 3న వెళ్లి మార్కెట్లో 8 లక్ష ల 50వేల రూపాయల విలువచేసే 17 ఎద్దులను కొనుగోలు చేసి తిరిగి మా యొక్క గ్రామానికి వస్తుండగా ఐబి తాండూర్ చెక్పోస్ట్ వద్ద పోలీసులు మా యొక్క వ్యాన్ ను పట్టుకొని సుల్తానాబాద్ గోషాలకు ఎద్దులను తరలించారని పేర్కొన్నారు. తర్వాత పదిమంది రైతులమైన మేము కొనుగోలు చేసినటువంటి రిసిప్టులను తీసుకొని బెల్లంపల్లి కోర్టు నుండి రిలీజ్ ఆర్డర్ తీసుకొని వచ్చి గోశాలకు వెళితే గోశాలలో మా యొక్క 17 ఎద్దులకు గాను 10ఎద్దులే ఉన్నాయని, గోశాల యజమాని బండారి సూర్యం మేము వచ్చామని తెలుసుకొని తప్పించుకొని తిరుగుతున్నాడని పేర్కొన్నారు. గత నెల రోజుల నుండి తిండి తిప్పలు లేకుండా మేము తిరుగుతున్న కూడా గోశాల యజమాని సూర్యం మా యొక్క ఎద్దులను మాకు అప్పగించక పోవడంతో తిండి



తిప్పలు మానేసి సుల్తానాబాద్ లోనే ఉ ంటున్నామని ఇప్పటికైనా సుల్తానాబాద్ గోశాలలో జరుగుతున్న అవినీతి అక్రమాలపై విచారణ జరిపించి గోషాల యజమాని సూర్యం పై చర్యలు తీసుకొని మా యొక్క 17 ఎద్దులను మాకు ఇప్పించి నాకు న్యాయం చేయాలని బాధితులు తిరుపతి సింగిరెడ్డి రాజిరెడ్డి దోచకుంట్ల రాజేశ్వర్ రెడ్డి మల్లారపు దుర్గయ్య కాంపల్లి అంజయ్య కాంపల్లి కరణ్ మల్లారపు మల్లేష్ ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లా కలెక్టర్ తో పాటు పోలీసు ఉన్నతాధికారులను వేడుకుంటున్నారు. గత నెల రోజుల నుండి మేము వ్యవసాయం చేయక ఇబ్బందుల పాలు అవుతున్నామని నార్లు పోయక నాటు వేయక నష్టపోతున్నామని మా యొక్క ఆవేదనను గమనించాలని వారు కోరారు.

## జాప్యం లేకుండా సీఎంపీఎఫ్ సేవలు

### - రీజినల్ కమిషనర్లు హరిపచౌరి, డా. గోవర్ధన్

రామగిరి, జూన్ 3 (ప్రజాజ్యోతి) :

కనీస ఆలస్యం లేకుండా కోల్ మైన్స్ ప్రావిడెంట్ ఫండ్ (సీఎంపీఎఫ్) సేవలు అందించేందుకు కట్టుబడి ఉన్నామని సీఎంపీఎఫ్ రీజినల్ కమిషనర్లు హరిపచౌరి, డా. కె.గోవర్ధన్ తెలిపారు. గురువారం రామగుండం-3 ఏరియాలోని జి.యం కార్యాలయంలో "ప్రయాస్" అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఇందులో ఎన్సీడబ్ల్యూఏ ఉద్యోగులకు చెందిన 228 పింఛను ఉత్తర్వులను జీఎం నరేంద్ర సుధాకరరావుకు అందజేశారు. ఈ సందర్భంగా కమిషనర్ హరిపచౌరి మాట్లాడుతూ, సీఎంపీఎఫ్ లావాదేవీలు ప్రస్తుతం పూర్తిగా సీ-కేర్స్ పోర్టల్ ద్వారా పారదర్శకంగా జరుగుతున్నాయని, ఇకపై ఉద్యోగులు మధ్యవర్తుల అవసరం లేకుండానే సేవలు పొందవచ్చన్నారు. పెన్షన్, రివైజ్డ్ పెన్షన్ తదితర అంశాలపై స్పష్టతనిచ్చారు. పెండింగ్ దరఖాస్తులు లేకుండా చర్యలు చేపట్టినట్లు తెలిపారు. జీఎం నరేంద్ర




సుధాకరరావు మాట్లాడుతూ, సీఎంపీఎఫ్ సేవల నిర్వహణకు ప్రత్యేక బృందం ఉ ద్యోగుల దరఖాస్తులపై త్వరితగతిన స్పందించాలన్నారు. "జీరో పెండింగ్" లక్ష్యంగా ముందుకు సాగాలని సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఓటు జీఎం ఎం.రామ్మోహన్, పర్సనల్ అధికారి బి.సుదర్శనం, సీనియర్ పి.ఓ. పి.రాజేశం, అకౌంట్స్ అధికారి శిరీషతో పాటు సీఎంపీఎఫ్ సిబ్బంది భారతి, కామేశ్వరరావు, అనిత, లలితలు పాల్గొన్నారు.

## రామగిరి బీజేపీ నూతన కమిటీ నియామకం

### - 46 మంది సభ్యులతో కమిటీ

రామగిరి, జూలై 2 (ప్రజాజ్యోతి) :

రామగిరి మండల బీజేపీ నూతన కమిటీని జిల్లా అధ్యక్షుడు కర్రే సంజీవ రెడ్డి అధికారికంగా ప్రకటించారు. మొత్తం 46 మందితో కూడిన ఈ కమిటీ గురువారం రోజే నియమితమైంది. కమిటీ సభ్యులకు నియామక పత్రాలను జిల్లా మాజీ అధ్యక్షుడు సునీల్ రెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ కమిటీ నియామకం తక్షణమే అమల్లోకి వస్తుందనీ, రామగిరిలో ప్రతి గ్రామం, ప్రతి బూత్‌లో బీజేపీ బలోపేతానికి నూతన కమిటీ నిరంతరం పని చేస్తుందనీ నేతలు స్పష్టం చేశారు. మండల బీజేపీ అధ్యక్షుడు కొండు లక్ష్మణ్ కొత్తగా ఎన్నికైన సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. తోట్ల రాజు, మద్దూరి సాగర్ %-% మండల ప్రధాన కార్యదర్శులుగా, చీదురాల శివ ప్రసాద్ %-% పట్టణ అధ్యక్షుడు %ు% మండల కోశాధికారిగా, నాంసాని



మహేష్, పిడుగు రాజు, ఇరుగురాల సంపత్ %-% మండల ఉపాధ్యక్షులుగా, బత్తిని శివకుమార్, కొత్త కమలాకర్, అంకాల కుమార స్వామి %-% మండల కార్యదర్శులుగా నియమింపబడ్డారు.

## రెఫెరల్ కేసులు తగ్గించేందుకు పటిష్ట చర్యలు

- జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీధర్
- త్వరలో స్కానింగ్ పరికరం, ఫోటో థెరపి, వార్మర్ల ఏర్పాటు
- సామాజిక ఆసుపత్రి, ఎం.సి.హెచ్ లో బయో మెట్రిక్ అటెండెన్స్, సిసి కేమేరాల ఏర్పాటు
- మంథని సామాజిక ఆసుపత్రిని తనిఖీ చేసిన డి.సి.హెచ్.ఎస్

పెద్దపల్లి జిల్లా ప్రతినిధి ,(ప్రజా జ్యోతి), జూలై -03 :
రెఫెరల్ కేసులు తగ్గించేందుకు పటిష్ట చర్యలు తీసుకుంటున్నామని, క్లిష్టమైన కేసులు మినహా ఎటువంటి కేసులను ఇతర ఆసుపత్రులకు రిఫర్ చేయకుండా స్పష్టమైన ఆదేశాలు జారీ చేశామని జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీధర్ అన్నారు.గురువారం జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీధర్ మంథని సామాజిక ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీధర్ మాట్లాడుతూ, గత వారం మంత్రి శ్రీధర్ బాబు రివ్యూ మీటింగ్ లో మంథని సామాజిక ఆసుపత్రి నుండి రిఫరల్స్ ఎక్కువగా చేస్తున్నారని, వైద్యులు సకాలంలో స్పందించడం లేదని, ఇటువంటి లోపాలను సరి చేయాలనీ మంత్రి ఆదేశించారని అన్నారు.
మంత్రి ఆదేశాల మేరకు మంథని లోని సామాజిక ఆసుపత్రి, ఎంసిహెచ్ రెండు ఆసుపత్రులలో బయోమెట్రిక్ పరికరాలు, సి సి కెమెరా లు ఏర్పాటు చేశామని అన్నారు. జిల్లా కలెక్టర్ సూచనల మేరకు పార్టీషన్ ద్వారా ఓ పి గదులను పెంచి పేషెంట్ యొక్క గొప్యతను కాపాడేవిదంగా చర్యలు చేపడుతామని తెలిపారు. గర్భిణీ స్త్రీలు ఆసుపత్రి పైన నమ్మకం పెంచుకొనే విదంగా ఒక స్కానింగ్ పరికరం, నవ జాత శిశువు లకు ట్రీట్మెంట్ చేయడానికి ఒక ఫోటో థెరఫీ, వార్మర్ లను జిల్లా కలెక్టర్, పెద్దపల్లి సహకారం తో అతి త్వరలో ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు.
పేషెంట్ రిఫరల్ పైన దృష్టి సారించి అత్యవసరం అయినా, క్లిష్ట పరిస్థితి లో వున్నా పేషెంట్ తప్ప మిగతా పేషెంట్ లకి మంథని ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యం అందేవిదంగా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఈ పర్యటనలో డి.సి.హెచ్.ఎస్ వెంట



మంథని ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. రాజశేఖర్, సీనియర్ అసిస్టెంట్ సామంత్ మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## వడ్డెర కాలనీలో డ్రై డే ఫీవర్ సర్వే నిర్వహణ

కోనరావుపేట:జూలై. 3(ప్రజా జ్యోతి)
మండల కేంద్రంలోని వడ్డెర కాలనీలో డ్రై డే నిర్వహించి, ఫీవర్ సర్వే చేపట్టినట్టు మండల వైద్యాధికారి వేణుమాధవ్ తెలిపారు. ఈ సందర్భంగా సీజనల్ వ్యాధులపై అవగాహన



కల్పించడంతో పాటు, ప్రతి ఇంటిని సందర్శించి దోమల ఉ త్పత్తికి అవకాశం కలిగించే ప్రాంతాలను గుర్తించారు పూల కుండీలు, పాత టైర్లు, సంపులు, నీరు నిల్వ ఉండే ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి సారించి కాలనీవాసులకు అవగాహన చేశారు దోమలు పుట్టకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని కాలనీవాసులకు సూచించారు
ఈ కార్యక్రమంలో భాగంగా మురుగు కాలువల్లో దోమల నివారణకు స్ప్రే చేయించగా, ఇండ్లలోనూ స్పేస్ స్ప్రే నిర్వహించారు.
ఈ కార్యక్రమంలో డా: చిరంజీవి సిహెచ్ఓ కృష్ణమూర్తి, ఎస్ యు ఓ మోహన్ సూపర్వైజర్ రషీద్ సువర్ణ పంచాయతీ కార్యదర్శి సాయికృష్ణ, ఏఎన్ఎం సరిత తదితరులు పాల్గొన్నారు.

## సుల్తానాబాద్ గోశాలలో గోవుల పరిస్థితి దారుణం.

సుల్తానాబాద్ జులై 3 (ప్రజా జ్యోతి)
సుల్తానాబాద్ గోశాలలో గోవుల పరిస్థితి దారుణంగా ఉంది. కోనారావుపేట గ్రామానికి చెందిన పదిమంది రైతుల ఎద్దులు 17 రిలీజ్ ఆర్డర్ తీసుకువచ్చిన కోర్టు ఆర్డర్ ను గోశాల యాజమాన్యం ధిక్కరించడంతో గురువారం తాండూరు పోలీసులు గోశాలకు వెళ్లి నోటీసులు వేయగా వార్త కవరేజ్ కోసం వెళ్లిన విలేకరులకు ఒక గోవు సిమెంట్ ఇటుకల క్రింద



ఇరుక్కొని చావు బతుకుల మధ్య కొట్టుమిట్టాడుతున్న సంఘటన చోటుచేసుకుంది. వెంటనే సుల్తానాబాద్ ఎస్సై శ్రావణ్ కుమార్ కు సమాచారం అందించగా సంఘటన స్థలానికి చేరుకొని ఎస్సై సహాయక చర్యలు చేపట్టడంతో గోవు బ్రతికింది. గోశాలలో గోవులకు కనీస సౌకర్యాలు లేక తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నాయి. గడ్డి వాటర్ సౌకర్యం చూసేవారే గోశాలలో కరువయ్యారు. గోశాలలో పరిశుభ్రత అనేది కనబడటం లేదు. గోశాలను వెంటనే ఎత్తివేయాలని రైతులతోపాటు పలువురు ప్రజలు గో సంరక్షకులు భక్తులు జిల్లా కలెక్టర్ ను వేడుకుంటున్నారు.

## క్రీడా దుస్తులు అందజేత

కోనరావుపేట: జూలై. 3(ప్రజా జ్యోతి)
నిజాంబాద్ గ్రామానికి చెందిన దుర్గమ్ మహేష్ జిల్లా పరిషత్ పాఠశాలకు పదివేల విలువ గల క్రీడా దుస్తులను అందించారు. పాఠశాల విద్యార్థిని విద్యార్థులు ఈ సౌకర్యాన్ని వినియోగించుకొని ధైర్యంతో ముందుకెళ్లాలని చదువుతోపాటు ఆటలలో కూడా ముందుండి మానసిక స్థైర్యాన్ని పొందాలని పిల్లలకు ఉద్బోధించారు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎండి షాబుద్దీన్ ఫిజికల్ డైరెక్టర్ అజయ్ కుమార్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు. మంచి హృదయంతో



పాఠశాలకు క్రీడా దుస్తులు అందించినందుకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు మరియు గ్రామస్తులు అభినందించారు

## స్థానిక సంస్థల ఎన్నికల కంటే ముందే పెండింగ్ బిల్లులు విడుదల చేయాలి

ఇల్లందకుంట,జూలై03 ( ప్రజాజ్యోతి ):
ప్రభుత్వ పాఠశాలల్లో పనిచేసే ఉపాధ్యాయులకు రావలసిన పెండింగ్ బకాయిలు స్థానిక సంస్థలు ఎన్నికల ముందే చెల్లించాలని డిటిఎఫ్ జిల్లా అధ్యక్షులు ఆవాల నరహరి డిమాండ్ చేశారు..
డెమోక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ ఇల్లందకుంట మండల శాఖ ఆధ్వర్యంలో గురువారం మండలం లోని పాఠశాలలను సందర్శించి సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు ఆవాల నరహరి మాట్లాడుతూ ఉద్యోగ, ఉపాధ్యాయుల జిపిఎఫ్, సరెండర్ లీవు,టిఎస్ జిఎల్ఐ, ఉద్యోగ విరమణ పొందిన వారి రిటైర్మెంట్ బెనిఫిట్స్ పెండింగ్ బిల్లులన్నీ వెంటనే విడుదల చేయాలని కోరారు.ఇల్లందకుంట మండలంలోని వివిధ పాఠశాలలను సందర్శించి సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు ఆవాల నరహరి మాట్లాడుతూ ఉద్యోగ, ఉపాధ్యాయుల జిపిఎఫ్, సరెండర్ లీవు,టిఎస్ జిఎల్ఐ, ఉద్యోగ విరమణ పొందిన వారి రిటైర్మెంట్ బెనిఫిట్స్ మొదలగు పెండింగ్ బిల్లులన్నీ వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జమ్మికుంట జోన్ కన్వీనర్ ఎబూసి శ్రీనివాస్ మాట్లాడుతూ పాఠశాల విద్యారంగంలో అన్ని స్థాయిల్లో ఖాళీగా ఉన్న జిల్లా విద్యాధికారులు, ఉ పవిద్యాధికారులు,మండల విద్యాధికారుల పోస్టులతో పాటు ఉ పాధ్యాయుల, పర్యవేక్షక పోస్టులను శాశ్వత ప్రాతిపదికన భర్తీ చేయాలని,డైట్,బిఇడి కళాశాలలో లెక్చరర్ పోస్టులను పదోన్నతుల ద్వారా భర్తీ చేయాలని అన్నారు.
ఈ కార్యక్రమంలో డిటిఎఫ్ మండల శాఖ అధ్యక్షులు సార్ల సంపత్, ప్రధాన కార్యదర్శి వేణు, రాష్ట్ర కౌన్సిలర్ ఎ%శీ%. సదానందం, ప్రకాష్ , సమ్మిరెడ్డి ,సంతోష్, పాల్గొన్నారు.



# ఖమ్మం నగరానికి ధీటుగా మండల హెడ్ క్వార్టర్ అభివృద్ధి

## తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి

పాలేరు జూలై 3 ప్రజా జ్యోతి

నగరాలకు ధీటుగా కూసుమంచి మండల హెడ్ క్వార్టర్ ను అభివృద్ధి చేస్తున్నామని తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి పేర్కొన్నారు. కూసుమంచి మండలంలో ఖమ్మం ఎంపి రామసహాయం రఘురాం రెడ్డి, జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టిలతో కలిసి గురువారం కూసుమంచిలో పర్యటించి పలు రోడ్డు నిర్మాణ, అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేసారు. ధర్మతండా గ్రామంలో 36 లక్షలతో కూసుమంచి ఆర్ అండ్ బి రోడ్డు నుండి ధర్మతండా వరకు చేపట్టిన రోడ్డు మరమ్మతుల పనులకు, లోక్యాతండా గ్రామంలో ఒక కోటి 26 లక్షలతో లోక్యాతండా నుండి ధర్మతండా వరకు, ఒక కోటి 16 లక్షలతో లోక్యాతండా నుండి అగ్రహారం వరకు చేపట్టిన రోడ్డు మరమ్మత్తు పనులకు, కోక్యాతండా గ్రామంలో 2 కోట్ల 90 లక్షలతో కోక్యాతండా నుండి వీర్యాతండా వరకు నిర్మించనున్న బి.టి. రోడ్డు నిర్మాణ పనులకు, గన్యాతండా గ్రామంలో 3 కోట్ల 30 లక్షలతో గన్యా తండా నుండి మోటాపురం వీరన్న స్వామి టెంపుల్ వరకు నిర్మించనున్న బి.టి. రోడ్డు నిర్మాణ పనులకు, కూసుమంచి గ్రామంలో 6 కోట్ల 50 లక్షలతో చేపట్టిన జంక్షన్ అభివృద్ధి పనులకు, ఖమ్మం – కోదాడ, కూసుమంచి, నేలకొండపల్లి పట్టణ పరిధిలోని కూసుమంచి, నేలకొండపల్లి రోడ్డులో ఏర్పాటు చేయు డివైడర్, సెంట్రల్ లైటింగ్ పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు. కోక్యా తండాలో నిర్మాణంలో ఉన్న బాణోత్ సురేష్, భూమిక ఇందిరమ్మ ఇంటి నిర్మాణాన్ని మంత్రి పరిశీలించారు. నిర్మాణంలో ఏమైనా సమస్యలు ఉన్నాయా అని అడిగారు. ప్రభుత్వం నుండి ఉచితంగా ఇసుక అందిస్తున్నట్లు, నిర్మాణం పూర్తి అయిన వాటికి దశల వారిగా ప్రతి సోమవారం విడతలుగా నేరుగా లబ్దిదారుని ఖాతాల్లో జమచేస్తున్నట్లు తెలిపారు.

ఈ సందర్భంగా పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ కూసుమంచి, నేలకొండపల్లి మండల హెడ్ క్వార్టర్ లలో 6 కోట్ల 50 లక్షల రూపాయలతో చేపట్టిన సెంట్రల్ లైటింగ్, డివైడర్స్, జంక్షన్ అభివృద్ధి పనులు కొద్ది నెలల్లో పూర్తి చేస్తామని, ఖమ్మం నగరానికి ధీటుగా కూసుమంచి మండల హెడ్ క్వార్టర్ ను తయారు చేస్తామని అన్నారు. కూసుమంచి మండల హెడ్ క్వార్టర్ లో కోట్ల రూపాయలు ఖర్చు చేసి అంతర్గత రోడ్లు నిర్మించామని, త్రాగునీటి సరఫరా సమస్యలు పరిష్కరించామని, 50 లక్షల రూపాయలతో షాదీ ఖానా మంజూరు చేసుకున్నామని అన్నారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలను సుమారు ఐదున్నర కోట్ల రూపాయలతో మంజూరు చేశామని, త్వరలోనే శంకుస్థాపన చేస్తామని అన్నారు. గత 18 నెలల కాలంలో ధర్మతండా గ్రామంలో 22 లక్షల రూపాయలతో అంతర్గత రోడ్లు పూర్తి చేశామని, 20 లక్షల రూపాయలతో గిరిజన శాఖ ద్వారా పలు అభివృద్ధి పనులు, లోక్యతండా గ్రామంలో 70 లక్షల రూపాయలతో సిమెంట్ రోడ్లు, 12 లక్షలతో అంగన్ వాడి కేంద్రాల అభివృద్ధి, 4 లక్షల రూపాయలతో త్రాగు నీటి సరఫరా పనులు, కొక్యా తండా లో 14 లక్షలు ఖర్చుపెట్టి సిమెంట్ రోడ్లు, 12.35 లక్షలతో అంగన్వాడీ భవనం, 10 లక్షలు ఖర్చు పెట్టి మంచినీటి సమస్య తీర్చుకున్నామని అన్నారు.

పాలేరు అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో గత 18 నెలల కాలంలో సుమారు 1400 నుంచి 1500 కోట్ల రూపాయలతో అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను మంజూరు చేసుకున్నామని తెలిపారు. ప్రజల దీవెనలతో రాష్ట్రంలో ఇందిరమ్మ ప్రభుత్వం ఏర్పడినందున ఇంత అభివృద్ధి సాధ్యం అవుతుందని అన్నారు. గత పాలకులు అమలు చేసిన సంక్షేమం కొనసాగిస్తూ 200 యూనిట్లు ఉచిత విద్యుత్, 500 రూపాయల గ్యాస్ సిలిండర్, రేషన్ కార్డు లబ్ధిదారులకు సన్న బియ్యం సరఫరా, నూతన రేషన్ కార్డుల జారీ, రెసిడెన్షియల్ హాస్టల్స్ లలో



డైట్ చార్జీలు 40 శాతం, కాస్మోటిక్స్ చార్జిలు 200 శాతం పెంచామని, రైతులకు 21 వేల కోట్ల రూపాయలతో 2 లక్షల రుణ మాఫీ చేశామని అన్నారు. గత ప్రభుత్వం రైతుకు పెట్టుబడి సహాయం ఎకరానికి 10 వేల రూపాయలు అందిస్తే, ప్రజా ప్రభుత్వం రైతులకు అందించే సహాయం 12 వేలకు పెంచి, 9 రోజుల వ్యవధిలో దాదాపు 9 వేల కోట్ల రూపాయ లను రైతు భరోసా నిధులు జమ చేసామని అన్నారు. ప్రతి గ్రామంలో అర్హులకు ఇందిరమ్మ ఇళ్లు ప్రస్తుత ప్రభుత్వం పూర్తి స్థాయిలో అందిస్తుందని అన్నారు. రాబోయే మూడున్నర సంవత్సరాలలో మరో 3 విడతల్లో అర్హులైన పేదలను ఎంపిక చేసి ఇందిరమ్మ ఇండ్లను పంపిణీ చేస్తామని అన్నారు. ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి మాట్లాడుతూ పాలేరు నియోజకవర్గంలో అభివృద్ధి, సంక్షేమ పనులు చేపట్టడం సంతోషకరమని అన్నారు. ప్రభుత్వం మహిళలకు ఉచిత బస్సు, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, 500 లకు గ్యాస్ సిలండర్, రైతు రుణమాఫీ, రైతు భరోసా అందిస్తున్నదని అన్నారు. అర్హులైన పేదలకు ఎన్నో సంక్షేమ పథకాలు అమలుచేస్తుందన్నారు. జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ శంఖుస్థాపన చేసిన పనులు త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. పనులు నాణ్యతతో పూర్తి చేసి, ప్రజలకు అందుబాటులోకి తేవాలన్నారు.

ఈ కార్యక్రమంలో ఖమ్మం ఆర్డీవో జి. నర్సింహారావు, పాలేరు నియోజకవర్గ ప్రత్యేక అధికారి రమేష్, ఇర్రిగేషన్ ఎస్ఇ ఎం. వెంకటేశ్వర్లు, ఇఇ మిషన్ భగీరథ వాణిశ్రీ, హౌజింగ్ పిడి భూక్యా శ్రీనివాస్, వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు సరిత, విద్యుత్ శాఖ ఏడిఇ. కోక్య నాయక్, కూసుమంచి మండల తహసీల్దార్ రవికుమార్, ఎంపిడివో వేణుగోపాల్ రెడ్డి, ప్రజాప్రతినిధులు, అధికారులు, జిల్లా నాయకులు మండల నాయకులు, గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## భయ్యా ప్రసాద్ మృతికి కూసంపూడి నివాళి.

సత్తుపల్లి జూలై3(ప్రజా జ్యోతి).



పట్టణంలోని తుమ్మూరి రామారావు రోడ్ లో గల భయ్యా ప్రసాద్ అనారోగ్యంతో గురువారం మృతి చెందినారు. విషయం తెలుసుకున్న మాజీ మున్సిపల్ చైర్మన్ కూసం పూడి మహేష్ వారి స్వగృహానికి వెళ్లి ఆయన పార్థివ దేహానికి పూలమాలలు వేసి, నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులకు ధైర్యంగా ఉండాలని సంతాపం వ్యక్తం చేశారు. ఆయన వెంట అమరవరపు కృష్ణారావు,మాధురి మధు, షేక్ చాంద్ పాషా,అద్దంకి అనిల్,సోషల్ మీడియా వినుకొండ వెంకటేశ్వరరావు లు ఉన్నారు

## అక్కా నీ బిడ్డ ఆరోగ్య బాధ్యత నాది..

పాలేరు జులై03 ప్రజా జ్యోతి

మంచం మీద అచేతన స్థితిలో ఉన్న పరశురాం కూతురు సింధు ఆరోగ్య పరిస్థితి గురించి సింధు తల్లి లలితను అడిగి మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి తెలుసుకున్నారు.



కూసుమంచి మండల పర్యటనలో భాగంగా ధర్మతండాలో ఇటీవల మృతి చెందిన పరుశరామ్ కుటుంబాన్ని పరామర్శించారు. అనారోగ్యంతో బాధపడుతున్న పరశురాం కుమార్తె ఆరోగ్య పరిస్థితిని అతని భార్య లలితను అడిగి తెలుసుకున్నారు. మంత్రి ముందు లలిత కన్నీటి పర్యాంతమై తన బాధను చెప్పుకున్నారు. వెంటనే మంత్రి పొంగులేటి స్పందించి ఎంపీ రఘురాం రెడ్డి, తాను కలిసి స్వయంగా హైదరాబాద్ హాస్పిటల్ కి వచ్చి డాక్టర్ల తో మాట్లాడి వైద్యం చేపిస్తామని హామీ ఇచ్చారు. అంతేగాక ఇప్పటి వరకు పెండింగ్ లో ఉన్న సీఎం రిలీఫ్ ఫండ్ బిల్లులన్ని మంజూరు చేపిస్తానని హామీ ఇచ్చారు. అధైర్య పడకు అక్కా నేను అండగా ఉంటానని చూసుకుంటనని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు మండల నాయకులు, గ్రామ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే ను కలిసిన నూతన సీఐ శ్రీహరి.



సత్తుపల్లి జూలై3(ప్రజా జ్యోతి).

పట్టణ సీఐగా బాధ్యతలు చేపట్టిన తుమ్మలపల్లి శ్రీహరి గురువారం ఖమ్మం మహిళా స్టేషన్ నుంచి బదిలీపై సత్తుపల్లి పట్టణ సీఐగా బాధ్యతలు స్వీకరించినారు. అనంతరం సత్తుపల్లి శాసన సభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ ను మర్యాదపూర్వకంగా కలిసినారు. ఈ సందర్భంగా ఆమె ఆయనను అభినందించి,ప్రజలకు మంచి సేవలు చేయాలని, మంచి పేరు తెచ్చుకోవాలని సలహా ఇచ్చారు.

## విశ్రాంత ఉద్యోగులకు నగదు రహిత వైద్యం తక్షణమే అందించాలి.

సత్తుపల్లి జూలై3(ప్రజా జ్యోతి).

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విశ్రాంత ఉద్యోగులకు నగదు రహిత వైద్యాన్ని తక్షణమే అందించే విధంగా చర్యలు తీసుకోవాలని టీఎస్ జిఆర్ఈఏ (తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం)సత్తుపల్లి యూనిట్ విజ్ఞప్తి చేసింది. బుధవారం హైదరాబాదులో జరిగిన రాష్ట్ర కార్యవర్గ తీర్మాన వివరాలను ఆ సంఘం జిల్లా అసోసియేట్ అధ్యక్షులు వి.చెంచిరెడ్డి, సత్తుపల్లి యూనిట్ అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు కేశవరెడ్డి,బద్రుద్దీన్ గురువారం సత్తుపల్లిలో జరిగి సమావేశంలో తెలియచేసారు. దశాబ్ద కాలంగా విశ్రాంత ఉద్యోగుల సమస్యలు పెండింగ్‌లో ఉన్నాయని గత ప్రభుత్వం, నేటి ప్రభుత్వం



సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యంగా ఉన్నాయని,ఈ ధోరణి సరికాదన్నారు. అందరికీ ఆమోదయోగ్యమైన నగదు రహిత వైద్య చికిత్సా విధానాన్ని అమలు చేస్తూ పెండింగ్‌లో ఉన్న రిటైర్మెంట్ బిల్లులు వెంటనే విడుదల చేయాలని,రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతూ కార్యవర్గ సమావేశంలో తీర్మానించినట్లు వారు వివరించారు.

## ఈవీఎం గోడౌన్ ను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్

కొత్తగూడెం కలెక్టరేట్, జులై 3, ప్రజా జ్యోతి

స్థానిక ఆర్డీవో కార్యాలయం ప్రాంగణంలో ఈవీఎం గోడౌన్ ను జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ వి పాటిల్ గురువారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రధాన ఎన్నికల అధికారి ఆదేశాల మేరకు ఈవీఎం భద్రతకు సంబంధించి ప్రతినెల తనిఖీ చేయడం జరుగుతుందని, ఇందులో భాగంగా ఈవీఎం గోడౌన్ ను సందర్శించడం జరిగిందని తెలిపారు. ఈ పరిశీలనలో భాగంగా ఈవీఎం, వీవీ ప్యాట్లు ఉన్న గదిని, సీసీ కెమెరా గదిలో కెమెరాల పనితీరును పరిశీలించారు. అనంతరం ఆయన గోడౌన్ పరిసర ప్రాంతంలో పరిశుభ్రంగా ఉంచాలని, అనుమతి లేనిదే ఎవరిని లోపలికి అనుమతించరాదని అధికారులకు, సెక్యూరిటీ గార్డ్ కు తెలిపారు. అనంతరం తనిఖీ రిజిస్టర్లు సంతకం చేశారు. ఈ తనిఖీలో కలెక్టర్ వెంట ఎన్నికల సూపర్డెంట్ రంగ ప్రసాద్, ఎలక్షన్ సెల్ సిబ్బంది నవీన్ , పాల్గొన్నారు.



## భారతీయ నావిక దళంలో పోస్టుల భర్తీ కోసం ప్రవేశ కోర్సులు ప్రారంభం

కొత్తగూడెం కలెక్టరేట్, జులై 3, ప్రజా జ్యోతి

భారతీయ నావిక దళంలో 44 ఖాళీల కోసం పదవ తరగతి, ఇంటర్ బీటెక్ చదివిన విద్యార్థులకు 44 పోస్టులు భర్తీ కోసం ప్రవేశ కోర్సులు ప్రారంభించినట్ల జిల్లా కలెక్టర్ కార్యాలయం నుండి గురువారం ప్రకటన విడుదల చేశారు, నావికాదళంలో శాశ్వత కమిషన్ ఉద్యోగాల కోసం 44 ఖాళీల కోసం ప్రవేశ కోర్సు జనవరి 2026 నుంచి ప్రారంభమవుతుందని తెలిపారు, ఈ కోర్సులో ప్రవేశం కోసం ఇంటర్మీడియట్ విద్య లో ఎంపీసీ విభాగంలో కనీసం 70% తో ఉత్తీర్ణత, అదేవిధంగా పదవ తరగతి లేదా ఇంటర్ ఇంగ్లీష్ సబ్జెక్టులో 50% మార్కులు వచ్చి ఉండాలని, జేఈఈ మెయిన్స్ ర్యాంకును కూడా పరిగణ లోకి తీసుకొని భారతీయ నావిక శిక్షణ సంస్థలో ప్రవేశాలు కల్పిస్తారని తెలిపారు, పూర్తి వివరాల కోసం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో సంబంధిత అధికారులు సంప్రదించాలని కోరారు

## మార్కెట్ కమిటీ కార్యదర్శిపై దాడికి నిరసన

ఇల్లందు, జులై 3, ప్రజాజ్యోతి:
మహబూబ్ నగర్ మార్కెట్ కమిటీ కార్యదర్శి భాస్కర్ పై మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ దాడి చేయడాన్ని నిరసిస్తూ గురువారం ఇల్లందు మార్కెట్ కమిటీ కార్యాలయంలో



అధికారులు, సిబ్బంది నల్ల బ్యాడ్జిలతో నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా ప్రత్యేక శ్రేణి కార్యదర్శి వి. సుచిత్ర మాట్లాడుతూ మార్కెట్ కమిటీ టిఎన్జిఓఎస్ ఎంప్లాయిస్ కేంద్ర సంఘం అధ్యక్షుడు హెచ్.నరసింహ రెడ్డి, కార్యదర్శి ముకురమ్, ఉమ్మడి ఖమ్మం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు టి. కిరణ్ కుమార్, యండి. హిమాయత్ హుస్సేన్ ల ఆదేశాల మేరకు మహబూబా నగర్ మార్కెట్ కమిటీ కార్యదర్శిపై దాడికి నిరసనగా నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలియజేసినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రేడ్ 3 కార్యదర్శి ఈ. నరేశ్ కుమార్, సూపరిండెంట్ వి. శ్రీనివాసరావు, ఔట్ సోర్సింగ్ సిబ్బంది
రంజిత్, మునీర్, మధు, లక్ష్మీ, విజయ, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## భవిత కేంద్రాల ద్వారా దివ్యాంగులకు మనోవికాసం

### జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్

కొత్తగూడెం కలెక్టరేట్, జులై 3, ప్రజా జ్యోతి

భవిత కేంద్రాల ద్వారా దివ్యాంగులకు మనోవికాసం కలుగుతుందని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అన్నారు. కొత్తగూడెం రైటర్ బస్తీలోని భవిత కేంద్రాన్ని గురువారం జిల్లా కలెక్టర్ సందర్శించారు. ఈ సందర్భంగా కలెక్టర్ భవిత కేంద్రంలో అందుబాటులో ఉన్న సౌకర్యాలు, నిర్వహణ విధానాలు, విద్యార్థుల హాజరును పరిశీలించారు. అనంతరం కేంద్రంలో శిక్షణ పొందుతున్న విద్యార్థులతో ముచ్చటించి వారికి అందుతున్న శిక్షణ, కల్పిస్తున్న సౌకర్యాలు ఏమైనా సమస్యలు ఉన్నాయా అని తెలుసుకున్నాను. దివ్యాంగ విద్యార్థుల కోసం ఏర్పాటు చేసిన భవిత సెంటర్లలో అన్ని సౌకర్యాలు, వసతులు కల్పించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. అనంతరం ఆయన



మాట్లాడుతూ దివ్యాంగ విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తుగా భవిత కేంద్రాలు ఉపయోగపడుతు న్నాయని,ప్రత్యేక అవసరాలు గల పిల్లల బోధన కోసం అవసరమైన అన్ని పరికరాలు, స్టడీ మెటీరియల్ తెప్పించాలని ఆదేశించారు. రెయిలింగ్, ర్యాంపు వంటివి పటిష్టంగా ఏర్పాటు చేయాలన్నారు. ఫిజియోథెరపిస్టు కచ్చితంగా కేంద్రానికి వచ్చేలా చూడాలని అన్నారు. భవిత కేంద్రంలో విద్యార్థుల నైపుణ్యాలను తీర్చిదిద్ది ప్రత్యేక పాఠశాల నుండి సాధారణ పాఠశాల కు పంపడానికి చేస్తున్న కృషికి సిబ్బందిని అభినందించారు. ప్రత్యేక అవసరాల పిల్లల భవిష్యత్తును తీర్చిదిద్దడానికి కావాల్సిన సహాయ సహకారాలు అందించేందుకు కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం ఎంఈఓ డాక్టర్ ప్రభుదయాల్ , సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఈ నెల 4న హైదరాబాద్ లో జరిగే ఏఐసీసీ ఖర్గే సభ కు కాంగ్రెస్ కార్యకర్తలు తరలి రావాలి

### రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వాల

కొత్తగూడెం కలెక్టరేట్, జులై 3, ప్రజా జ్యోతి

ఈ నెల4న అఖిల భారత కాంగ్రెస్ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే హైద్రాబాద్ వస్తున్న సందర్భంగా జరిగే కాంగ్రెస్



కార్యకర్తల ఆత్మీయ సమ్మేళనానికి కార్యకర్తలు అధిక సంఖ్యలో తరలిరావాలని రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్,డీసీఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు పిలుపునిచ్చారు. పాల్వంచ పట్టణంలోని స్థానిక అయ్యప్ప నగర్ లో గల రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి క్యాంపు కార్యాలయంలో గురువారం జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశం లో కొత్వాల మాట్లాడుతూ జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ కార్యక్రమంలో భాగంగా రాష్ట్రంలోని అన్ని గ్రామాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సుమారు 15 వేల మందితో హైదరాబాదులోని లాల్ బహదూర్ స్టేడియం లో ఆత్మీయ సమ్మేళనం ఏర్పాటు చేయనున్నారన్నారు. రాబోయే స్థానిక సంఘ ఎన్నికల్లో కార్యకర్తలు చేపట్టే ప్రచార కార్యక్రమాలకు దిశా నిర్దేశం చేయనున్నారని కొత్వాల తెలిపారు ,ఈ ఆత్మీయ సమ్మేళనంలో ఖర్గే తో పాటు పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉపముఖ్యమంత్రి మల్లు బట్టి విక్రమార్క,రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుతో పాటు రాష్ట్ర మంత్రులు పిసిసి కమిటీ సభ్యులు పాల్గొంటారని కావున కాంగ్రెస్ కార్యకర్తలు ఆత్మీయ సమ్మేళనానికి హాజరై విజయవంతం చేయాలని కొత్వాల కోరారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు కొండం వెంకన్న, పెద్దమ్మ గుడి చైర్మన్ బాలినేని నాగేశ్వరరావు, మాజీ డైరెక్టర్ ఎస్విఆర్కె ఆచార్యులు, ఆర్టిఏ మెంబర్ బాదర్ల జోషి కుమార్, కాంగ్రెస్ నాయకులు కాల్వ భాస్కరరావు, బద్దికిషోర్, కాపర్తి వెంకటాచారి, కందుకూరి రాము, ఉండేటి శాంతి వర్ధన్, షేక్ చాంద్ పాషా, పులి సత్యనారాయణ, డిష్ నాగేశ్వరరావు, చింత నాగరాజు, గంగిరెడ్డి భువన సుందర్ రెడ్డి మాలోత్ కోటి నాయక్, వాసుమల్ల సుందర్రావు, అలెక్స్, ఓ శెట్టి సాంబయ్య, ఎస్ కే భాష, కటుకూరి శేఖర్, బోధ శ్రీలత రెడ్డి, అరుణ రెడ్డి, భవాని, బండి నాగరాజు, కొత్తపల్లి రవి, లింగయ్య నాయక్, దాసరి యాకయ్య, దేవీలాల్ ,కామాచారి, కె ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## పాల్వంచ మార్కెట్ లో 15 కిలోల కిన్నెరసాని చేప

పాల్వంచ(టౌన్ ).జులై. 3. (ప్రజాజ్యోతి).
పాల్వంచ మార్కెట్ లో గురువారం ఉదయం నుంచే స%శీ%దడిగా మారింది. ఎప్పటిలా కాకుండ. ఈరోజు ఓ అరుదైన దృశ్యం ప్రజల దృష్టిని ఆకర్శించింది కిన్నెరసాని నది నుంచి పట్టుకున్న ఏకంగా 25. కిలోల భారీ చేప ఒకటి మార్కెట్ కు అమ్మకానికి వచ్చింది సాధారణ%శీ%గా ఇ%శీ%త పెద్ద చేపలు మార్కెట్ లో కనిపించడం చాలా అరుదు. ఈ భారీ చేపను చూసే%శీ%దుకు చుట్టు పక్కల ప్రాంతల నుంచే కాకుండ, కాస్త దూరం నుంచి ప్రజలు తరలివాచ్చారు. కొందరు ఆశ్చర్య%శీ%గా చూస్తు%శీ%టే మరికొందరు తమ సెలఫోన్ లో ఫోటోలు, వీడియోలు తీశారు..7



## ఘనంగా ఇండియన్ క్రిస్టియన్ డే

కోదాడ టౌన్,జూలై 3 (ప్రజా జ్యోతి ): స్థానిక నయా నగర్ బాప్టిస్ట్ చర్చిలో ఇండియన్ క్రిస్టియన్ డే సందర్భంగా యునైటెడ్ పాస్టర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పాస్టర్ కోదాడ నియోజకవర్గ ప్రెసిడెంట్, క్రిస్టియన్ మైనార్టీ నాయకులు పాస్టర్ యేసయ్య అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమం ఘనంగా జరిగింది. పాస్టర్ యేసయ్య మాట్లాడుతూ క్రైస్తవ సువార్త నిమిత్తం యేసు ప్రభువు శిష్యులలో ఒకడైన తోమా మన దక్షిణ భారతదేశానికి క్రీస్తుశకం 52వ సంవత్సరంలో విచ్చేసి కేరళ తమిళనాడు ఇతర రాష్ట్రాల్లో అనేకమంది సత్య సువార్తను బోధించి రోగులను బాగు చేసి దేశమంతా సువార్తను ప్రకటించాడు.



మొదటి శతబ్దం 72లో హత సాక్షి అయిన ఇండియన్ క్రిస్టియన్ డే గా జరుపుకుంటున్నారు. యునైటెడ్ పాస్టర్స్ అసోసియేషన్ వైస్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, అసోసియేషన్ కోఆర్డినేటర్ రెవ సుందర్ రావు, కోదాడ నియోజకవర్గ సెక్రెటరీ రెవ. రాజేష్, కోదాడ పట్టణ ప్రెసిడెంట్ రేవ ప్రభుదాస్, అనంతగిరి మండల ప్రెసిడెంట్ రేవ. డానియల్, అసోసియేషన్ మెంబర్స్ రేవ. సామ్యేల్, రేవ నెహెమ్యా, యువరాజ్, బాబు మోజస్ ఇస్మాయిల్, కిరణ్, సరిత, పాల్గొన్నారు.

## బీసీ రిజర్వేషన్ల కోసం ఢిల్లీకి అఖిలపక్షం

మొదటిపేజీ తరువాయి..

మద్దతు కోరుతూ బిఆర్ఎస్ సహా అన్ని పార్టీలకు లేఖ రాస్తామని చెప్పారు. గోదావరి- బనకచర్ల విషయంలో ప్రభుత్వం మెతక వైఖరి అవలంబిస్తోందని, ఎపి సిఎం చంద్రబాబు నాయుడు ను ఒక్క మాట కూడా అనలేడంలేదని పేర్కొన్నారు. కాంగ్రెస్‌లోని బీసీ నేతలు రాష్ట్ర ప్రభుత్వం ఒత్తిడి తీసుకురావాలన్నారు. బీసీ బిల్లు విషయంమై బీజేపీపై ఒత్తిడి తీసుకురావాలని ఏఐసీసీ అధ్యక్షుడు ఖర్గేకి లేఖ రాస్తున్నామని చెప్పారు. ఈ నెల 17న బీసీ రిజర్వేషన్ బిల్లు అమలు కోసం జాగృతి ఆధ్వర్యంలో చేపట్టనున్న రైల్ రోను విజయంతం చేయాలన్నారు. రైల్ రోకోకు సంబంధించిన పోస్టర్‌ను హైదరాబాద్‌లోని తన నివాసంలో ఎమ్మెల్సీ కవిత విడుదల చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. రైల్ రోకో కార్యక్రమానికి వివిధ పార్టీల మద్దతు కూడగట్టామన్నారు. బీసీ బిల్లుపై బీజేపీ చొరవ తీసుకోవాలని, ఈ విషయమై ఆ పార్టీ నూతన అధ్యక్షుడు రామచందర్ రావుకు లేఖ రాశామని చెప్పారు. ఆయన చొరవ తీసుకోని బీజేపీ అధ్యక్ష హోదాలో తొలి విజయం నమోదు చేసుకోవాలని సూచించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో లబ్ది పొందేందుకే కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే హైదరాబాద్ వస్తున్నారని విమర్శించారు. బీసీలకు ఇచ్చిన హామీలు అమలు చేయకుండా స్థానిక సంస్థల ఎన్నికలకు ఎలా వెళ్తారని ప్రశ్నించారు. ఖర్గే, రాహుల్ గాంధీ, సోనియా గాంధీ, ప్రియాంక గాంధీ బీసీల కోసం పార్లమెంట్‌లో ఎన్నడూ మాట్లాడలేదని మండిపడ్డారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలయ్యేలా బీజేపీపై ఖర్గే ఒత్తిడి తేవాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కులగణన వివరాలు బయట పెట్టాలని డిమాండ్ చేశారు. ఇప్పటికీ పాత లెక్కలే చెబుతున్నారని విమర్శించారు. గ్రామ పంచాయతీల వారీగా కులగణన వివరాలు బయట పెట్టాలన్నారు. జూలై 17న రైల్ రోకో నిర్వహించి తెలంగాణ నుంచి ఢిల్లీ వెళ్లే ప్రతి రైలును ఆపుతామన్నారు. బీసీ రిజర్వేషన్ బిల్లు సాధించేందుకు బీజేపీపై ఒత్తిడి తెస్తామని వెల్లడించారు. గోదావరి-బనకచర్ల ప్రాజెక్టు విషయంలో కాంగ్రెస్ పార్టీ మెతక వైఖరి కనబరుస్తున్నదని విమర్శించారు. ఏపీ సీఎం చంద్రబాబును ఒక్క మాట కూడా అనలేదని ధ్వజమెత్తారు. కొందరి కాంట్రాక్టుల కోసమే బనకచర్ల ప్రాజెక్టు అంటూ కాంగ్రెస్ ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి అన్నారని చెప్పారు. రాష్ట్రంలో చంద్రబాబు కోవర్టులు ఉన్నారని చెప్పారని, ఇప్పటికైనా రేవంత్ రెడ్డి బనకచర్లను ఆపాలని గట్టిగా కొట్లాడాలని చెప్పారు.

## ప్రధాని మోడీకి ఘనా అత్యున్నత పురస్కారం

మొదటిపేజీ తరువాయి..

బిలియన్ డాలర్లు పెట్టుబడిగా పెట్టాయని మోదీ చెప్పుకొచ్చారు. ఐదు రోజుల పర్యటనలో భాగంగా పశ్చిమ ఆఫ్రికాలోని ఘనా దేశంలో ప్రధాని నరేంద్ర మోదీ పర్యటిస్తున్నారు. ఈ సందర్భంగా ఘనాలో ప్రధాని మోదీకి ఆ దేశ ప్రతినిధులు, ప్రజల నుంచి సాదర స్వాగతం లభిస్తోంది. ప్రధాని మోదీ, ఘనా అధ్యక్షుడు జాన్ డ్రామానీ మహామాతో పలు భాగస్వామ్య అంశాలపై చర్చించారు. ఇండియా.. ఘనాతో యూపీఐ డిజిటల్ చెల్లింపుల విధానాన్ని పంచుకునేందుకు సిద్ధంగా ఉందని ఈ సందర్భంగా మోదీ చెప్పారు. ఉగ్రవాదం మానవాళికి శత్రువని.. ఇరు దేశాలు స్పష్టం చేశాయని, ఉగ్ర ముప్పును ఎదుర్కోవడంలో పరస్పర సహకారాన్ని మరింత బలోపేతం చేయాలని నిర్ణయించినట్లు మోదీ వెల్లడించారు. రక్షణ, భద్రతా రంగంలో ఇరుదేశాలు కలిసి ముందుకు సాగుతాయని మోదీ చెప్పారు. సాయుధ దళాల శిక్షణ, సముద్ర భద్రత, రక్షణ సామాగ్రి సరఫరా, సైబర్ భద్రత తదితర రంగాల్లో భారత్-ఘనా దేశాల మధ్య పరస్పర సహకారం పెరుగనున్నదని ప్రధాని మోదీ తెలిపారు. అటు, సంస్కృతి, సాంప్రదాయ వైద్యం తోపాటు పలు రంగాల్లో సహకారాన్ని అందించే నాలుగు ఒప్పందాలపై ఇరు దేశాలు సంతకం చేశాయి. అనంతరం ఘనా పార్లమెంటును సందర్శించి సభ్యులను ఉద్దేశించి ప్రధాని మోదీ ప్రసంగించారు. ఈ గౌరవనీయమైన సభలో ప్రసంగించడం తనకు చాలా గౌరవంగా ఉందన్న మోదీ.. ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య ప్రతినిధిగా, 1.4 బిలియన్ల భారతీయుల సద్భావన, శుభాకాంక్షలను తీసుకువచ్చానని అన్నారు. బుధవారం సాయంత్రం తన ప్రియ స్నేహితుడు, అధ్యక్షుడు జాన్ మహామా నుంచి ఘనా జాతీయ అవార్డును స్వీకరించడం హృదయపూర్వక అనుభవమని మోదీ సభకు చెప్పారు. భారతదేశం ప్రజాస్వామ్యానికి తల్లని చెప్పిన మోదీ.. మనకు, ప్రజాస్వామ్యం కేవలం ఒక వ్యవస్థ మాత్రమే కాదన్నారు. ఇది మన ప్రాథమిక విలువలలో ఒక భాగమని చెప్పుకొచ్చారు.

## ఎస్సీ ఎస్టీ కేసుల్లో బాధితులకు నష్టపరిహారం అందించాలి:నారాయణపేట జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్

నారాయణపేట జిల్లా ప్రతినిది ప్రజాజ్యోతి జులై03: ఎస్సీ ఎస్టీ కేసుల్లో బాధితులకు నష్టపరిహారం త్వరగా అందించేందుకు



అధికారులు తక్షణ చర్యలు తీసుకోవాలని నారాయణపేట జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ ఆదేశించారు. గురువారం కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ లో షెడ్యూల్ కులాలు తెగల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జిల్లాస్థాయి విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సమావేశంలో ఎస్పీ యోగేష్ గౌతమ్ తో కలిసి ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. ఎస్సీ ఎస్టీ కేసులను పోలీసు అధికారులు సీరియస్ గా తీసుకుని బాధితులకు న్యాయం జరిగేలా చూడాలని కోరారు. ఎస్సీ ఎస్టీ కేసులకు సంబంధించి బాధితులకు నష్టపరిహారం బడ్జెట్ వచ్చిన వెంటనే చెల్లించాలని సూచించారు. ప్రతీ మూడు నెలలకోసారి జిల్లా స్థాయి విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సమావేశాలు తప్పనిసరిగా నిర్వహించాలని సంబంధిత అధికారులకు కలెక్టర్ ఆదేశించారు. గత నెల 11 న ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కీ వెంకటయ్య అధ్యక్షతన స్థానికంగా జరిగిన సమావేశంలో సూచించిన అంశాలను అందరూ పాటించాలన్నారు. ప్రతి నెలా చివరి సోమవారం గ్రామాల్లో పౌర హక్కుల దినోత్సవాన్ని నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. సమస్య ఉన్నప్పుడు వెంటనే అధికారులు స్పందించాలని ఆమె తెలిపారు. కాగా అంతకుముందు సమావేశంలో డిఎస్పీ నల్లపు లింగయ్య 2023 నుంచి 2025 వరకు జిల్లాలోని వివిధ పోలీసు స్టేషన్లలో నమోదైన ఎస్సీ ఎస్టీ కేసుల వివరాలను వెల్లడించారు. సీ సెక్షన్ అధికారిని మాట్లాడుతూ.. 2023 లో నమోదైన 32 కేసులకు గాను 16 కేసుల్లో బాధితులకు నష్టపరిహారం అందించడం జరిగిందని, 2024 లో నమోదైన 34 కేసుల్లో ఒక కేసుకు మాత్రమే నష్టపరిహారం చెల్లించడం జరిగిందని, 2025 లో ఇప్పటి వరకు నమోదైన 10 కేసులలో బాధితులకు



బడ్జెట్ లేని కారణంగా నష్టపరిహారం ఇంకా చెల్లింపు జరగలేదని తెలిపారు. చివరగా షెడ్యూల్ కులాలు, తెగల అభివృద్ధి శాఖ అధికారి ఉమాపతి మాట్లాడుతూ జిల్లాలో మాన్యువల్ స్కావెంజర్ లు ఎక్కడా లేరని వివిధ శాఖల అధికారుల సర్వే ఆధారంగా కేంద్రానికి నివేదిక పంపించడం జరిగిందని తెలిపారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల జిల్లా అదనపు కలెక్టర్ సంచిత్ గాంగ్వర్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ జయ చంద్రమోహన్,జిల్లా వ్యవసాయ శాఖ అధికారి జాన్ సుధాకర్, ఎస్సీ కార్పొరేషన్ ఈ డీ ఖలీల్,డిపిఒ బిక్షపతి, ట్రైబల్ వెల్ఫేర్ అధికారి జనార్దన్, మున్సిపల్ కమిషనర్ భోగేశ్వర్లు, స్థానిక తహసిల్దార్ అమరేంద్ర కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## స్టేడియాన్ని వెంటనే ప్రారంభించాలి

రామాయంపేట, జులై 3(ప్రజా జ్యోతి): గత దశాబ్దాలుగా రామాయంపేట పట్టణం ఉన్నత పాఠశాల మైదానం ఆరు ఎకరాల్లో విస్తరించి ఉండగా క్రీడలకు ఎటువంటి సహకారం అందించని కోహనా రాజకీయవేత్తలు ఫుట్బాల్ హాకీ గ్రౌండ్లో నూతన పోలీస్ స్టేషన్ క్వాటర్స్ నిర్మించడం జరిగింది సోషల్ వెల్ఫేర్ హాస్టల్ లను రెండు ఎకరాల పరిధిలో హస్తగతం చేశారు అనంతరం మిగిలిన మూడు ఎకరాల క్రీడా మైదానంలో ఎలాంటి క్రీడా కోట్లు గాని ఏర్పాటు చేయకుండా నిర్లక్ష్యం వహించారు గతంలో హై స్కూల్ మైదానం బాస్కెట్బాల్ వాలీబాల్ గ్రౌండ్లలో కాలేజీ నిర్మాణాన్ని చేపట్టి గ్రౌండ్ను దిగమింగడానికి పూనుకున్నారు ఉన్న గ్రౌండ్ను కూడా కాలేజీ అదనపు గదుల నిర్మించడానికి ఇంటిగ్రేటెడ్ మార్కెట్ చేయడానికి ప్రజా ప్రతినిధులు అధికారులు ప్రయత్నం చేస్తే క్రీడా సంఘాలు క్రీడాకారులు అడ్డుకోవడంతో వెనుక తగ్గడం జరిగింది ఈ మూడు ఎకరాల మైదానంలోని క్రికెట్ ఫుట్బాల్ వాలీబాల్



ఇతర క్రీడలను ఆడించడం జరుగుతుంది కానీ ఎవరికి కూడా సంపూర్ణ అవకాశం లేకపోవడంతో క్రీడాకారులు క్రీడా ప్రతినిధులు వ్యాయామ ఉపాధ్యాయులు ముందుకు రావడం లేదు ఇందులోని వాకింగ్ వాకర్స్ కొనసాగడం ఆడుకోవడానికి ఇబ్బందిగా ఏర్పడింది గత ఐదు సంవత్సరాల క్రితం క్రీడల అభివృద్ధిలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం మినీ స్టేడియాల నిర్మాణానికి మెదక్ తో పాటు నరసాపూర్ రామాయంపేట లో కూడా ఎంపిక చేసి రెండు కోట్ల 62 లక్షల రూపాయలను మంజూరు చేయడం జరిగింది. దీనికి అప్పటి ప్రజాప్రతినిధుల అధికారుల చిత్తశుద్ధి లోపించడంతో ఎట్టకేలకు ప్రస్తుత కెసిఆర్ కాలనీ ఆనుకుని ఉన్న గుట్ట ప్రాంతాన్ని ఆరు ఎకరాల్లో ఎంపిక చేయడం జరిగింది ఇందుకోసం సదువు చేయడానికి కాంట్రాక్టర్ ని కూడా ఏర్పాటు చేశారు ఆ కాంట్రాక్టర్ 50 లక్షల రూపాయల చదును పనులను నిర్వహించి మధ్యలో వెళ్లిపోవడం జరిగింది అప్పటినుంచి ఇప్పటివరకు కూడా మంజూరైన రెండు కోట్ల 62 లక్షల రూపాయలు ఏ ప్రజా ప్రతినిధి కానీ అధికారి కానీ స్టేడియం ఊసెతకపోవడం శోచనీయం ఈ విషయమై అనేకసార్లు క్రీడా సంఘాల ప్రతినిధులు కథనాల ద్వారా అధికారుల దృష్టికి ప్రజాప్రతిని దృష్టికి అప్పటి ఎమ్మెల్యే దృష్టికి తీసుకుపోయిన పట్టించుకోకపోగా దాన్ని అలాగా వదిలిపెట్టడంతో మంజూరై సిద్ధంగా ఉన్న స్టేడియం నిర్మించి వలసి ఉన్న గతంలో ఉన్న ప్రజాప్రతినిధులు నేటి ప్రజా నాయకులు అధికార నాయకులు ఆ భూమిని ఇంటిగ్రేటెడ్ పాఠశాలకు ఇస్తామనడం దారుణమైన విషయమని క్రీడా సంఘాలు ఆరోపిస్తున్నాయి మొదటికే మైదానాలు లేక విద్యార్థులు క్రీడాకారులు వ్యాయామ ఉపాధ్యాయులు ఇబ్బందులకు గురవుతుంటే వచ్చిన స్టేడియాన్ని సిద్ధంగా ఉన్న భూమిని ఇంటిగ్రేటెడ్ పాఠశాలకు ఇస్తామనడం పట్ల గందరగోళ కు గురవుతున్నారు మెదక్ జిల్లా ఫుట్బాల్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు బొంతల సత్యనారాయణ మాట్లాడుతూ ఎట్టి పరిస్థితిలో కూడా స్టేడియం కొచ్చిన మంజూరును అదే స్థలంలో పని జరిగింది మొదలైన నిర్మాణం నిర్మించి తీరాలని దానికోసం కలెక్టర్కు క్రీడల మంత్రికి వినతి పత్రాలు పంపిస్తామని అధికారులు ప్రజా నాయకులు ఇప్పటికైనా స్టేడియం స్థలాన్ని స్టేడియం కేటాయించి పనులు మొదలు పెట్టాలని ఆయన కోరారు

## ఉన్నత లక్ష్యాలతో చదివితే ఉజ్వల భవిష్యత్తు

- అదిలాబాద్ జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్
- మాదక ద్రవ్యాలకు వ్యతిరేకంగా అవగాహన కార్యక్రమం
- కౌట బి అంటేనే ఉద్యోగుల గ్రామం
- అటెండర్ నుండి ఐపిఎస్ వరకు
- యువత మీ గ్రామంలోనే ఎందరో రోల్ మోడల్
- సమ వస్కుల బృందం సమస్యలకు కారణం కాకూడదు
- విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను ఏర్పరచుకొని వాటిని సాధించే దిశగా ప్రయత్నం చేయాలి
- ఉన్నత స్థానాలకు ఎదిగి తమ గ్రామాల పేరును కీర్తిని పతాకాన నిలబెట్టాలి.
- చెడు మార్గం వద్దు సన్మార్గం ముద్దు
- బెట్టింగ్ భూతానికి దూరంగా ఉండాలి
- జిల్లా పోలీస్ వివేకానంద యూత్ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం
- పాల్గొన్న గ్రామ యువత, ప్రజలు, విద్యార్థులు.
- యువత మత్తు పై యుద్ధానికి సిద్ధంగా సాగాలి
- పలువురు విద్యార్థులకు జిల్లా ఎస్పీ బహుమతులు అందజేత

బోథ్, జూలై 3 (ప్రజా జ్యోతి) యువత సన్మార్గం వైపు పయనిస్తూ చెడు వ్యసనాల బారిన పడకుండా ఉండాలని ఆదిలాబాద్ జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ తెలిపారు. గురువారం బోథ్ మండలం లోని కౌట బి గ్రామంలో వివేకానంద యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన యాంటీ డ్రగ్ అవేర్నెస్ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ ముఖ్యఅతిథిగా పాల్గొని యువతకు విద్యార్థిని విద్యార్థులకు అవగాహన కల్పించారు. మొదటగా జిల్లా ఎస్పీకి ఘన




స్వాగతం పలికిన విద్యార్థులు, ఆదిలాబాద్ జిల్లా నందు ప్రస్తుతం జరుగుతున్న స్థితిగతులపై మరియు బోథ్ మండలంలో ఉన్న యువత ప్రజలు మొబైల్ ఫోన్ వాడకం వినియోగం ఎక్కువగా జరుగుతున్న వాటిపై జిల్లా ఎస్పీకి వివరించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ యువత ఉన్నత లక్ష్యాలను ఏర్పరచుకొని వాటిని సాధించే దిశగా కృషి చేయాలని తెలిపారు. గ్రామంలోని ఎందరో మంది ఉన్నత స్థానాలకు ఎదిగారని వారిని స్ఫూర్తిగా తీసుకొని తాము ఉన్నత లక్ష్యాలను సాధించాలని తెలిపారు. యువతకు మాదకద్రవేయులపై అవగాహన కల్పించి వాటి బారిన పడితే కలిగే అనర్థాలపై వివరించారు.

ముఖ్యంగా విద్యార్థినిలకు అండగా ఆదిలాబాద్ జిల్లా షీ టీం బృందం ఎల్లవేళలా అందుబాటులో ఉంటుందని ఎలాంటి సహాయ సహకారమైన 871265953 నెంబర్ కి సంప్రదించాలని సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని తెలిపారు. అదేవిధంగా జిల్లాలో అసాంఘిక కార్యకలాపాలపై గంజాయి మరియు మాదకద్రవ్యాలపై ప్రత్యేక కార్యచరణ రూపొందించి అవలంబించడం జరుగుతుందని. అసాంఘిక కార్యకలాపాలపై ప్రజలు మెసేజ్ యువర్ ఎస్పీ అనే కార్యక్రమంలో ద్వారా ప్రారంభించబడిన 8712659973 నెంబర్ కి సమాచారం అందించవచ్చని తెలిపారు. యాంటి డ్రగ్ అవేర్నెస్ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు వ్యాసరచన పోటీలు చిత్రలేఖనం పోటీలు నిర్వహించడం జరిగిందని గెలుపొందిన విద్యార్థులకు ప్రశంసా పత్రాలను అందజేసి అభినందించడం జరిగింది అని తెలిపారు. అదేవిధంగా విద్యార్థులచే మాదకద్రవ్యాలకు వ్యతిరేకంగా పోరాడుతామని ప్రతిజ్ఞ చేయించి వారిని యాంటీ డ్రగ్ సోల్జర్ గా పని చేయాలని తెలిపారు. గంజాయి పండించిన వ్యాపారం చేసిన సేవించినా చట్ట ప్రకారం నేరంగా పరిగణించబడుతుందని వారిపై కఠిన చర్యలు తీసుకోబడతాయని ప్రభుత్వం ద్వారా వచ్చే ఎలాంటి లబ్ది వారికి చేయకూడదని తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఆదిలాబాద్ డిఎస్పీ ఎల్ జీవన్ రెడ్డి, ఎస్సై ప్రవీణ్ కుమార్, పోటీ పరీక్షల నిపుణులు గొడిసెల రమణ గౌడ్, పెద్దలు, యువత, చిన్నారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీ హెల్పర్లకు శుభవార్త

మొదటిపేజీ తరువాయి..

హెల్పర్లకు ప్రయోజనం చేకూరనుంది. సుమారు 45 నుంచి 50 ఏళ్ల మధ్యలో 4,322 మంది అంగన్వాడీ హెల్పర్లు ఉన్నారు. వీరందరికీ అంగన్వాడీ టీచర్లుగా ప్రమోషన్ దక్కే అవకాశం ఉంది. టీచర్లుగా ప్రమోషన్ పొందాలి అనుకునే అంగన్వాడి హెల్పర్ల గరిష్ట వయసును 50 ఏళ్లకు పెంచే ఫైలుపై మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క సంతకం చేసింది. త్వరలో అధికారిక ఉత్తర్వులు వెలువడే అవకాశం ఉంది. ప్రభుత్వ నిర్ణయంపై మంత్రి సీతక్కకు అంగన్వాడి యూనియన్ లు ధన్యవాదాలు తెలిపారు.

## అనారోగ్యంతో బాధపడుతున్న కెసిఆర్

మొదటిపేజీ తరువాయి..

సీజనల్ జ్వరంతో బాధపడుతున్నట్లు సమాచారం. అయితే గురువారం ఎర్రవల్లిలోని తన ఫామ్ హౌస్ నుంచి నగరంలో నందినగర్‌లోని తన నివాసానికి కేసీఆర్‌తోపాటు ఆయన కుటుంబ సభ్యులు చేరుకున్నారు. గత వారం రోజులుగా జలుబు, దగ్గు, తలనొప్పితోపాటు జర్వం ఆయన్ని ఇబ్బంది పడుతున్నట్లు తెలుస్తుంది. జూన్ 11వ తేదీన కాళేశ్వరం ప్రాజెక్ట్ కమిషన్ ఎదుట కేసీఆర్ విచారణకు హాజరైన సంగతి తెలిసిందే. ఆ సమయంలో సైతం ఆయన కొంత అస్వస్థతతో ఉన్నారు. ఆ సమయంలో కమిషన్ ఎదుట విచారణ నేపథ్యంలో ఒపెన్ కోర్టుకు తాను రాలేనని.. ఇన్‌సైడ్ విచారణకు హాజరవుతానంటూ కమిషన్‌కు ఆయన స్పష్టం చేశారు. అందుకు కమిషన్ సానుకూలంగా స్పందించింది. దీంతో ఇన్ సైడ్ విచారణకు కేసీఆర్ హాజరైన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో ఆయనకు జ్వరం తీవ్రం కావడంతో ఆస్పత్రికి తీసుకుని వచ్చారు. కెసిఆర్ వెంట భార్య శోభారాణి, కెటిఆర్,హరీష్ రావు, మాజీ ఎంపి సంతోష్ కుమార్ ఉన్నారు.

## గ్రూప్-1లో అవకతవకలపై పిటిషన్లు

మొదటిపేజీ తరువాయి..

వేలిముద్రల ఆధారంగా పూర్తి వివరాలు వెల్లడించినట్లు చెప్పారు. కోఠిలోని ఓ కేంద్రంలో పరీక్ష రాసిన వారే ఎక్కువ మంది ఎంపికయ్యారనేది అవాస్తవం. అక్కడ ఉన్న రెండు కేంద్రాలలో 1500 మంది అభ్యర్థులు మెయిన్స్ రాశారు. మిగతా పరీక్షా కేంద్రాల్లో రాసిన వాళ్లలో అంతకంటే ఎక్కువ మందే ఎంపికయ్యారు. కోఠిలోని రెండు కేంద్రాలను కేవలం మహిళలకు కేటాయించడంతో సౌకర్యాలను మాత్రమే పరిగణనలోకి తీసుకున్నాం. ఉద్యోగానికి ఎంపిక కాని అభ్యర్థులు ఏవేవో అనుమానాలతో పిటిషన్లు దాఖలు చేశారు. వారు చేస్తోన్న ఆరోపణల్లో ఎలాంటి వాస్తవాలు లేవు. కేవలం అపోహలు మాత్రమేనని వాదించారు. గ్రూప్ 1కు ఎంపికైన తెలుగు మీడియం అభ్యర్థులు 9.95 శాతం, ఆంగ్ల మాధ్యమం అభ్యర్థులు 89.88 శాతం, ఉర్దూ మాధ్యమంలో 0.1 శాతంగా ఉన్నారు. ఏపీలో రెండేళ్ల క్రితం నిర్వహించిన ఏపీపీఎస్సీ పరీక్షల్లోనూ ఆంగ్ల మాధ్యమ అభ్యర్థులే




ఎక్కువగా ఉన్నారు. టీజీపీఎస్సీకి తెలుగు, ఇంగ్లిష్, ఉర్దూ మాధ్యమ అభ్యర్థుల పట్ల ఎలాంటి వివక్ష లేదు. అందరికీ నిపుణులు ఎంపిక చేసిన అంశాల ఆధారంగా మార్కులు వేశారని కోర్టుకు తెలిపారు. వాదనలు విన్న ధర్మాసనం.. ఎవాల్యుయేటర్‌కు ఏమైనా మార్గదర్శకాలున్నాయా అని ప్రశ్నించింది. టీజీపీఎస్సీ నుంచి వివరాలు తీసుకొని సీల్డ్ కవర్‌లో సమర్పిస్తామని నిరంజన్‌రెడ్డి కోర్టుకు తెలిపారు. దీంతో విచారణను ఉన్నత న్యాయస్థానం నేటికి వాయిదా వేసింది.

Printed and Published by V. SRINIVAS REDDY on behalf of M/S SAI KRISHNA PUBLICATIONS Owned by M/S SAI KRISHNA PUBLICATIONS Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industria
Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at H.No. 1-2-79/4/A, Shanthi Nagar, Adilabad, Adilabad Dist, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2008/24799, Ph No: 9440231967